


'మహిళల ముఖాలు కళకళలాడుతూ
ఉంటేనే కుటుంబమూ,
సమాజమూ బాగుంటాయి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం వెల: ₹ 7.00

సంపుటి: 16
సంచిక: 225

ఆదివారం 5-11-2023

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

వైరల్


సన్యా మల్హోత్రా


నుస్రత్ జహాన్


దీపికా పదుకోన్

ఇంతింతై ట్రెండింతై...

అనగనగా ఒక జాస్మిన్ కౌర్. ఢిల్లీలో వస్త్ర దుకాణం నడుపుతోంది. క్లాత్‌స్టోర్‌లోకి కొత్తగా వచ్చిన పీస్‌లను ప్రమోట్ చేయడానికి వాటి ముందు కెమెరా పెట్టి 'జస్ట్ లుకింగ్ లైక్ ఏ వావ్' అన్నది. ఈ మాట కాస్తా సోషల్ మీడియా ట్రెండై పోయింది. 'ఇంతింతై ట్రెండింతై' అన్నట్లు బాలీవుడ్ వరకు వెళ్లింది.

బెంగాలీ నటి, పార్లమెంట్ సభ్యురాలు నుస్రత్ జహాన్ ఈ ట్రెండ్‌కు హాయ్ చెప్పింది. ఇంతకుముందు బాలీవుడ్ నటీమణులు దీపికా పదుకోన్, సన్యా మల్హోత్రాలు ఈ ట్రెండ్‌ను ఫాలో అవుతూ వీడియోలు చేసి 'వావ్' అనిపించారు.

ఫేమస్ డైలాగ్ 'సో బ్యూటీఫుల్, సో ఎలిగెంట్, జస్ట్ లుకింగ్ లైక్ ఏ వావ్'ను లిప్-సింకింగ్ చేస్తున్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది దీపిక. దీపిక భర్త రణ్‌వీర్‌సింగ్, డైరెక్టర్-ప్రొడ్యూసర్ కరణ్ జోహర్ ఈ వీడియోపై తమదైన శైలిలో కామెంట్ పెట్టారు.

ఇడ్లీ హై జపానీ... టేస్ట్ హై హిందుస్థానీ

'దేశం కాని దేశంలో మన దేశ వంటకాలను చూస్తే ప్రాణం లేచి రావడమే కాదు బ్రహ్మాండంగా భరతనాట్యం కూడా చేస్తుంది' అంటున్నాడు ప్రసన్న కార్తిక్. ఈ ట్విట్టర్ ఖాతాదారుడు ఏదో పని మీద జపాన్‌లోని క్యోటో నగరానికి వెళ్లాడు. అక్కడ కనిపించిన 'తడ్క' అనే రెస్టారెంట్‌ను చూసి 'కలయా? నిజమా? అనుకున్నాడు. ఈ రెస్టారెంట్ దక్షిణ భారతీయ వంటకాలకు ప్రసిద్ధి. దోశ, ఇడ్లీలకు ఇక్కడ మంచి డిమాండ్ ఉంది. అయితే ఈ రెస్టారెంట్ నిర్వాహకులు భారతీయులు మాత్రం కాదు... జపానీయులే. వీరు ప్రతి ఆరునెలలకు ఒకసారి చెన్నైకి వచ్చి కొత్త వంటకాలు





నేర్చుకొని వెళుతుంటారు.

'దోశ అండ్ ఇడ్లీ అన్‌బిలీవబుల్ అథెంటిక్. రెస్టారెంట్‌లో భారతీయుల కంటే జపాన్ వాళ్లే ఎక్కువమంది కనిపించారు. జపాన్‌లో తినడానికి చాప్-స్టిక్స్ ఉపయోగిస్తారు. అయితే ఈ రెస్టారెంట్ వాళ్లు మాత్రం చేతితో తినడంలోని మజాను బాగానే ప్రమోట్ చేసినట్లు ఉన్నారు. ఎవరూ చాప్-స్టిక్స్‌ను ఉపయోగించడం లేదు' అని ట్విట్టర్‌లో పోస్ట్ పెట్టాడు కార్తిక్.

250 కిలోల అభిమానం



అభిమానులు తమ అభిమాన హీరో, హీరోయిన్‌లకు గుడి కట్టడం కొత్త కాదు. అయితే ఆ గుడి బయట ఎక్కడో ఉంటుంది. తమిళనాడులోని మదురైకి చెందిన కార్తీక్... రజనీకాంత్‌కు వీరాభిమాని. తన ఇంటిలోని ఒక పోర్షన్‌ను రజనీ గుడిగా మలిచాడు. ఇందులో 250 కిలోల బరువు ఉన్న రజనీ విగ్రహం ఉంది. రోజూ ధూపదీప నైవేద్యాలు ఉంటాయి. 'రజనీకాంత్‌ను దేవుడి స్థాయిలో ఆరాధిస్తున్నాను' అంటున్నాడు కార్తీక్.

అందమైన విజయం



పాండిచ్చేరికి చెందిన సాన్ రేచల్ గాంధీ తన శరీరం రంగు కారణంగా వివక్షత, అవహేళనలను ఎదుర్కొంది. బయటి వాళ్ల నుంచి మాత్రమే కాదు బంధువులు, కుటుంబ సభ్యులకు నుంచి కూడా వెక్కిరింపులు ఎదుర్కొంది. ఈ వెక్కిరింపులు తట్టుకోలేక తన స్కిన్ కలర్ మార్చుకోవడానికి రకరకాల కాస్మెటిక్స్‌ను వాడేది. అయితే ఆ ప్రయత్నాలేవీ ప్రయత్నించలేదు. ఒకానొక దశలో రేచల్‌కు విసుగొచ్చి 'ఇదంతా ఏమిటి!' అనుకుంది. 'నేను నల్లగా ఉండడం వల్ల ఎవరికీ నష్టం లేదు' అనుకుంటూ తన రంగును ప్రేమించడం మొదలు పెట్టింది.

ఇలా ఉంటే మాత్రమే, ఈ రంగులో ఉంటేనే అందాల పోటీల్లో విజేతలు అవుతారనే స్టీరియోటైప్ ఆలోచనలను బ్రేక్ చేయాలి, సెల్ఫ్-యాక్సెప్టెన్స్‌ను ప్రమోట్ చేయాలని అందాల పోటీల్లో పాల్గొనాలని నిర్ణయించుకుంది. అయితే కొన్ని పోటీల్లో స్కిన్ కలర్ కారణంగా రిజెక్ట్ చేశారు. అయినా పట్టువదలకుండా అందాల పోటీల్లో పాల్గొనేది. ఎన్నో బ్యూటీ టైటిల్స్ కూడా గెలుచుకుంది. గత సంవత్సరం 'మిస్ పాండిచ్చేరి' కిరీటాన్ని గెలుచుకుంది.

'ఒక డార్క్-స్కిన్ మోడల్‌ను టీవీలో చూసిన తరువాత నాకు కూడా మోడలింగ్ చేయాలనిపించింది' అంటున్న రేచల్ ఒక జువెలరీ బ్రాండ్‌కు మోడలింగ్ చేసింది. మోడల్‌గా కూడా మంచి పేరు తెచ్చుకుంది.

ఇక తాజా విజయానికి వస్తే సౌత్ ఆఫ్రికాలో జరగనున్న 'మిస్ ఆఫ్రికా గోల్డెన్'లో మన దేశం నుంచి ప్రాతినిధ్యం వహిస్తోంది.

భళారే బార్బీ బుల్లెట్

దిల్లీ వీధుల్లో పరుగులు తీస్తున్న మినియేచర్ మోటర్ సైకిల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. 4.6 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది. 'మినీ బుల్లెట్ వోస్లీ ఫస్ట్ ఇన్ ఇండియా' అనే కాప్షన్‌తో ఈ వీడియో క్లిప్‌ను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశారు. సింగిల్ సీట్ ఉన్న ఈ బైక్‌కు టియర్ షేప్డ్ ఫ్యూయెల్ ట్యాంక్ ఆకర్షణ. తన కూతురు కోసం ఈ మోటర్‌సైకిల్‌ను రైడరే తయారు చేసి 'పింకీ' అని పేరు పెట్టాడు. నెటిజనులు మాత్రం దీనికి 'బార్బీ బుల్లెట్' అని పేరు పెట్టారు. ఇక రెండో వీడియోలో బార్బీ బుల్లెట్ రోడ్ల మీద పరుగులు తీస్తున్నప్పుడు జనాల రియాక్షన్ కళ్లకు కడుతుంది.



ఎన్ని గంటలు పనిచేశామన్నది కాదు అసలు పని చేశామా లేదా అన్నది పాయింట్





వర్క్ కల్చర్‌పై 'ఇన్ఫోసిస్' కో-ఫౌండర్ నారాయణమూర్తి చేసిన కామెంట్ '70 హవర్స్ ఏ వీక్' సోషల్ మీడియాలో వైరల్ అయింది. రకరకాల కోణాలలో ఈ కామెంట్ గురించి చర్చోపచర్చల మాట ఎలా ఉన్నా స్టాండప్ కమెడియన్‌లు, మీమ్స్ సృష్టించే వాళ్లకు మాత్రం చేతినిండా పని దొరికింది. స్టాండప్ కమెడియన్ వివేక్ మురళీధరన్ వీడియోలో...

'ఇప్పుడు మనం 70 హవర్స్ ఏ వీక్ టాపిక్ గురించి మాట్లాడుకుందాం' అంటూ సెల్‌ఫోన్‌లో క్యాలిక్యులేటర్ ఓపెన్ చేసి 'వారానికి 70 గంటలు పని చేయాలంటే' అంటూ లెక్కలు వేయడం మొదలు పెడతాడు. రోజుకు, వారానికి, నెలకు ఎన్ని గంటలు పనిచేయాల్సి ఉంటుందో చెబుతాడు. టోటల్‌గా చెప్పాలంటే సంవత్సరంలో మనకంటూ మిగిలేది రెండు నెలలే. అందుకే తరచుగా ఈ సంవత్సరం తొందరగా గడిచినట్లు అనిపిస్తుంది అంటుంటాం' అని వివేక్ అన్నప్పుడు ప్రేక్షకులు గట్టిగా నవ్వారు. ఒకరు 'పోకిరి' సినిమా 'ఎప్పుడు వచ్చావన్నది కాదన్నయ్యా' డైలాగుతో మీమ్ చేశారు... 'ఎన్ని గంటలు పనిచేశామన్నది కాదన్నయ్యా,,,, అసలు పనిచేశామా లేదా అన్నది పాయింట్'.

నా మనశ్శాంతి పోయింది పోలీసులే వెతకాలి



'నా మనశ్శాంతి పోయింది. పోలీసులే వెతికి తేవాలి. స్టేషన్‌కు వెళ్లి కంప్లయింట్ చేస్తా' అని ఒక ముంబై మహిళ సరదాగా పెట్టిన 'ఎక్స్' పోస్టుకు పోలీసులు సినిమా భాషలో సరదాగా సమాధానం చెప్పారు. అది కాస్తా వైరల్ అయ్యి పోలీసులను మెచ్చుకున్నవారూ... మీ పంచ్‌లు తర్వాత... ముందు మా కేసులు చూడండి అని మొత్తుకున్నవారూ ఉన్నారు. ఈ సరదా ఉదంతం ఎట్టిదనిన...

'పోలీస్ స్టేషన్ జా రహీ హూ... సుకున్ ఖోగయాహై మేరా' (నా మనశ్శాంతి పోయింది... వెతికి పెట్టమని కోరేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళుతున్నా) అంటూ అక్టోబర్ 31న వేదిక ఆర్య అనే మహిళ ముంబై పోలీసులను ట్యాగ్ చేస్తూ 'ఎక్స్' (ట్విటర్)లో ఒక పోస్ట్ పెట్టింది. మనశ్శాంతిగా లేను అని చెప్పడానికి ఆమె చేసిన సరదా ప్రయోగం అది. ముంబై పోలీసులు ఆమెకు సరదాగా సినిమా భాషలో సమాధానం చెప్పారు. వారు హిందీ సినిమాల పేర్లతో చెప్పినా... తెలుగు సినిమాలకు అన్వయిస్తే ఆ సమాధానం ఇలా ఉండొచ్చు...

'మన మనసు 'శాంతి నివాసం'లా ఉండాలని ప్రతి ఒక్కరూ 'ఆశ ఆశ ఆశ' పడతారు. 'అన్వేషణ' సాగిస్తారు. 'ఇది (మీ ఒక్కరి) కథ కాదు'. మీ 'గుప్పెడు మనసే' ఏదో ఒకనాటికి దీనిని కనుగొనగలదు. అయినా సరే మా సాయం కావాలంటే అది మా 'కర్తవ్యం'. మీరు ఎప్పుడొచ్చినా 'అవిడే శ్యామలా' అని గుర్తించగలం'...

ఇలాంటి జవాబు చూసి పోలీసు వారిలో ఇంత పంచ్ ఉందా అని చాలా మంది మెచ్చుకున్నారు. అలాగే రకరకాల జవాబులూ వచ్చాయి. 'మనశ్శాంతి దొరికితే మాక్కూడా చెప్పండి' అని ఒకరు, 'షాపింగ్ చెయ్ దొరుకుతుంది' అని ఒకరు, 'మనశ్శాంతి స్నేహితుల దగ్గర ఉంటుంది' అని ఒకరు 'రాధాకృష్ణ మందిరానికి పో' అని ఒకరు వేదిక ఆర్యకు సలహాలు ఇస్తే మరి కొందరు పోలీసులకు చివాట్లేశారు. 'మా కేసు సంగతి చూడండి ముందు' అని ఒకరు, 'ఫేస్‌బుక్‌లో వీడు వేధిస్తున్నాడు.. వీడి సంగతి చూడండి ముందు' అని మరొకరు రిప్లైలు పెట్టారు. 'ఉన్న మనశ్శాంతి లాక్కోకపోతే అదే పదివేలు' అని ముక్తాయించారొకరు.

హెల్త్

'లేజర్'తో యాంజియోప్లాస్టీ..!




కొన్నిసార్లు గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే కీలకమైన రక్త నాళాల్లో అడ్డంకులు (బ్లాక్స్) ఏర్పడ్డప్పుడు బైపాస్ సర్జరీ లేదా యాంజియోప్లాస్టీ వంటి అనేక ప్రక్రియలు చేస్తారన్న విషయం తెలిసిందే. ఈ యాంజియోప్లాస్టీ ద్వారా ఇటీవల అనేకమంది గుండెజబ్బుల బాధితులను రక్షిస్తున్న సంగతులూ తెలిసినవే. కొన్ని ప్రత్యేకమైన పరిస్థితుల్లో ఈ యాంజియోప్లాస్టీ ప్రక్రియను లేజర్ సహాయంతో మరింత సురక్షితంగా చేయడం ద్వారా, మంచి ఫలితాలను సాధించవచ్చని తేలింది. గుండెజబ్బుల చికిత్సలో నూతన సాంకేతికతకూ, పురోగతికీ ప్రతీక అయిన ఈ సరికొత్త 'లేజర్ యాంజియోప్లాస్టీ' గురించి అవగాహన కల్పించేందుకే ఈ కథనం.

'లేజర్ యాంజియోప్లాస్టీ' గురించి తెలుసుకునే ముందు కరోనరీ యాంజియోప్లాస్టి అంటే ఏమిటో చూద్దాం. గుండెకు రక్తాన్ని తీసుకెళ్లే నాళాల్లో అడ్డంకులున్నప్పుడు, శస్త్రచికిత్స చేయకుండానే... చేతి లేదా కాలి దగ్గరున్న రక్తనాళం నుంచి చిన్న పైపుల్ని పంపి గుండె రక్తనాళాల వరకు చేరతారు. ఇక్కడ అడ్డంకులను తొలగించడం, నాళం సన్నబడ్డ లేదా అడ్డంకి ఉన్న చోట బెలూన్‌ను ఉబ్బించి, నాళాన్ని వెడల్పు చేసి, స్టెంట్ వేసి, రక్తం సాఫీగా ప్రవహింపజేసే ప్రక్రియనే 'కరోనరీ యాంజియోప్లాస్టీ' అంటారు.

ఈ ప్రక్రియను ఎలా నిర్వహిస్తారంటే...

రక్తనాళాల్లో అడ్డంకులు/బ్లాకులనేవి అక్కడ కొవ్వు పేరుకుపోవడంవల్ల ఏర్పడతాయి. యాంజియోప్లాస్టీలో... ముందుగా బ్లాక్ ఉన్న రక్తనాళంలోకి ఓ పైప్‌ను ప్రవేశపెడతారు. దీన్ని 'గైడింగ్ క్యాథెటర్' అంటారు. ఆ పైపులోంచి వెంట్రుక అంత సన్నటి తీగను... అడ్డంకిని సైతం దాటేలా... రక్తనాళం చివరివరకు పంపిస్తారు. ఈ సన్నటి తీగనే 'గైడ్ వైర్' అంటారు. ఒకసారి గైడ్ వైర్ అడ్డంకిని దాటి చివరి వరకు వెళ్లాక, గైడ్ వైర్ మీది నుంచి ఒక బెలూన్‌ని బ్లాక్ వరకు పంపిస్తారు. బ్లాక్‌ను దాటి వెళ్లగానే, ఆ బెలూన్‌ని పెద్దగా ఉబ్బేలా చేస్తారు. ఒకసారి బెలూన్ సహాయంతో, రక్తనాళాన్ని తగినంతగా వెడల్పు చేశాక... ఆ బెలూన్ని వెనక్కి తీసుకువచ్చి, దాని స్థానంలో ఒక స్టెంట్‌ని ప్రవేశపెడతారు. స్టెంట్ అనేది లోహంతో తయారైన స్థూపాకారపు వల (జాలీ) వంటి పరికరం. ఇలా ఈ స్టెంట్‌ను... వేరొక బెలూన్ సహాయంతో బ్లాక్ ఉన్నచోట అమరుస్తారు. అలా అమర్చిన స్టెంట్ ని వేరొక బెలూన్‌తో బాగా ఎక్కువ ఒత్తిడితో రక్తనాళం గోడకు పూర్తిగా అనుకునేలా చూస్తారు. దీంతో యాంజియోప్లాస్టీ పూర్తవుతుంది.



యాంజియోప్లాస్టీలో వచ్చే ఇబ్బందులు

కొన్నిసార్లు యాంజియోప్లాస్టీని నిర్వహించే సమయంలో గైడ్ వైర్ బ్లాక్‌ను దాటి ముందుకు వెళ్లలేకపోవచ్చు. ఒక్కోసారి... దాటి వెళ్లినప్పటికీ, దానిమీది నుంచి బెలూన్ వెళ్లలేకపోవచ్చు. కొన్నిసార్లు రక్తనాళం అడ్డంకులలో క్యాల్షియం ఎక్కువగా ఉండటం వల్ల... బెలూన్‌తో ఉబ్బించే ప్రక్రియ చేసినప్పటికీ... ఆ బ్లాక్ తొలగకపోవచ్చు. ఇంకొన్నిసార్లు రక్తనాళం అడ్డంకులలో రక్తం గడ్డకట్టడం వల్ల బెలూనింగ్ చేసినప్పుడు... ఆ రక్తం గడ్డలు నాళంలోనే మరో చోటికి వెళ్లి, రక్త ప్రవాహానికి అవరోధంగా మారవచ్చు. ఈ ఇబ్బందుల్ని అధిగమించటానికి ఇప్పుడు లేజర్ ప్రక్రియని వాడుతున్నారు.

అసలు లేజర్ అంటే ఏమిటి?

'లైట్ యాంప్లిఫికేషన్ బై స్టిమ్యులేటెడ్ ఎమిషన్ ఆఫ్ రేడియేషన్' అన్న పదాల సంక్షిప్త రూపమే 'లేజర్'. దీని సాంకేతిక అంశాలు ఎలా ఉన్నా, అందరికీ తేలిగ్గా అర్థమయ్యే రీతిలో ఇలా చెప్పవచ్చు. మామూలుగా కాంతి కిరణాలు నిర్దిష్టమైన వేవ్‌లెంగ్త్‌తో ప్రసరిస్తూ ఉంటాయి. వాటన్నింటినీ ఒక క్రమబద్ధమైన ఏకరీతితో మరింత శక్తిమంతంగా ప్రసరింపజేసినప్పుడు వెలువడే కిరణాన్ని 'లేజర్' అనవచ్చు.

శక్తిమంతమైన ఈ కాంతికిరణాల్ని (లేజర్‌లను) అనేక విధాలుగా ఉపయోగించుకోవచ్చు. వైద్య చికిత్సల్లోనూ అనేక రకాలైన లేజర్లు వినియోగిస్తుంటారు. ఇలాంటి అనేక లేజర్లలో గుండె కోసం వాడే వాటిని 'ఎగ్జిమర్ లేజర్' అంటారు.

లేజర్‌తో అడ్డంకుల తొలగింపు ఎలాగంటే...?

లేజర్ కిరణాలు మన కణజాలాలని తాకినప్పుడు మూడు రకాల ఫలితాలు కనిపిస్తుంటాయి. అవి... ఫొటో కెమికల్, ఫొటో థర్మల్, ఫొటో కైనెటిక్ ఎఫెక్ట్స్. ఈ ప్రభావాల సహాయంతో అక్కడ పేరుకున్న వ్యర్థ కణజాలాన్ని (దాదాపుగా) ఆవిరైపోయేలా చేయవచ్చు. రక్తనాళంలోని అడ్డంకులనూ అదేవిధంగా ఆవిరైపోయేలా చేయడానికి లేజర్ సహాయం తీసుకుంటారు.

ఏయే దశల్లో లేజర్‌ను ఎలా ఉపయోగిస్తారంటే...



- గైడ్ వైర్ మీదనుంచి బెలూన్ వెళ్లలేకపోయిన సందర్భాల్లో లేదా బెలూన్ ద్వారా బ్లాక్‌ను మార్చలేకపోయినప్పుడు.
- రక్తనాళాల్లో రక్తం గడ్డకట్టడం వల్ల ఏర్పడిన బ్లాక్స్ ఉన్నప్పుడు, అవి మరోచోటికి చేరి మళ్లీ రక్తప్రవాహానికి అవరోధంగా మారకుండా చూడటానికి.
- గుండె రక్తనాళాల్లో సంపూర్ణంగా, చాలాకాలం నుంచి ఉండిపోయిన మొండి బ్లాక్‌లను తొలగించడానికి.
- కాల్షియం అధికంగా ఉన్న గుండె రక్తనాళాల్లో బ్లాక్‌ని తొలగించడానికి.
- ఒకసారి వేసిన స్టెంట్లో మరోసారి అడ్డంకి బ్లాక్ ఏర్పడినప్పుడు రక్తనాళం మొదట్లో ఉన్న అడ్డంకులు, లేదా మరీ పొడవుగా ఉన్న అడ్డంకుల్ని అధిగమించేందుకు.

ఇది యాంజియోప్లాస్టీకి ప్రత్యామ్నాయమా?

సామాజిక మాధ్యమాల్లో వస్తున్న కథనాలతో లేజర్ యాంజియోప్లాస్టీ అన్నది... సంప్రదాయ యాంజియోప్లాస్టీ కన్నా తక్కువ ఖర్చుతో రక్తనాళంలోని అడ్డంకుల్ని తొలగించడానికి ఉపయోగపడుతుందన్న అర్థం స్ఫురిస్తోంది. అయితే ఇది పూర్తిగా నిజం కాదు. లేజర్‌ని యాంజియోప్లాస్టిలో ఒక అనుబంధ విధానంగా వాడుకోవచ్చుగానీ లేజర్ అనేదే ఆంజియోప్లాస్టీకి ప్రత్యామ్నాయం కాదు.

బాధితులందరికీ ఈ లేజర్ ఉపయోగించాల్సిన అవసరం ఉండదు. లేజర్‌కు అయ్యే ఖర్చు ఎక్కువే కాబట్టి... కేసు తీవ్రతను బట్టి ఎవరికి అవసరం అన్నది కేవలం డాక్టర్లు మాత్రమే నిర్ణయించే అంశమిది. కేవలం చాలా తక్కువ మందిలో మాత్రమే ఇది అవసరం పడవచ్చు.


డాక్టర్
ఎం.ఎస్.ఎస్. ముఖర్జీ
సీనియర్ కార్డియాలజిస్ట్

ఫ్రోజెన్ షోల్డర్

బిగుసుకుపోయే భుజం

ఫ్రోజెన్ షోల్డర్ సమస్య మెల్లగా మొదలవుతుంది. తొలుత భుజం బిగుసుకుపోయి, భుజం కీలు దగ్గర విపరీతమైన నొప్పి కలుగుతుంటుంది. కాలం గడుస్తున్నకొద్దీ నొప్పి తీవ్రతరమవుతుంటుంది. తర్వాత మళ్లీ నొప్పి కాస్త నెమ్మదిస్తుంది. ఇలా 8 నుంచి 10 నెలల పాటు ఉంటుంది. ఒక్కోసారి మూడేళ్ల పాటు కూడా ఉండవచ్చు. ఈ లక్షణాలు కనిపించగానే డాక్టర్లు డయాబెటిస్ కోసం కూడా పరీక్షలు చేస్తారు. ఎందుకంటే కొన్ని సందర్భాల్లో ఇది డయాబెటిస్‌కు ముందస్తు సూచనగానూ వ్యక్తమవుతుంది. ఈ సమస్యనే 'అడ్హెసివ్ క్యాప్సులైటిస్' అని, సాధారణ పరిభాషలో 'ఫ్రోజెన్ షోల్డర్' అని చెప్పే ఈ సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.



ఫ్రోజెన్ షోల్డర్‌లో వచ్చే ఈ నొప్పి. తీవ్రతరమైన తర్వాత కొద్దికాలానికి కొంత తగ్గినా... ఆ తర్వాత మళ్లీ అదే భుజంలో తిరగబెడుతూ ఉండవచ్చు.

లక్షణాలు

ఫ్రోజెన్ షోల్డర్‌లోని లక్షణాలు మూడు దశల్లో వ్యక్తమవుతాయి. అవి...

- మొదటిది ఫ్రీజింగ్ దశ : చేతి విషయంలో చిన్నపాటి కదలిక కూడ భుజంలో నొప్పిని కలిగిస్తుందీ... కదలికలూ తగ్గుతాయి.
- రెండోది ఫ్రోజెన్ దశ : ఈ దశలో నొప్పి కొద్దిగా తగ్గినట్లు అనిపించవచ్చు. అయితే, భుజం బిగుతు మాత్రం అలాగే కొనసాగుతుంది. కొన్నిసార్లు ఈ బిగుసుకుపోవడం మరింతగా పెరగవచ్చు.
- మూడోది థాయింగ్ దశ : గట్టిగా బిగుసుకున్నది కాస్త వదులు కావడాన్ని 'థా'గా చెబుతారు. కొందరిలో రాత్రిళ్లు ఈ నొప్పి మరింత పెరిగి నిద్రపోనివ్వదు.

కారణాలు

- భుజం కీలు కనెక్టివ్ కణజాలంతో రూపొందిన ఓ క్యాప్సూల్‌లో ఇమిడి ఉంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ ఈ క్యాప్సూల్ కణజాలం మందంగా మారవచ్చు. దాంతో భుజం కీలుకు తగినంత స్థలం లేక ఇరుకైపోవచ్చు. ఫలితంగా భుజం కదలికల్లో తీవ్రమైన నొప్పి రావచ్చు.
- క్యాప్సూల్ మందంగా మారడమన్నది డయాబెటిస్, గుండెజబ్బుల బాధితుల్లో జరిగే అవకాశమెక్కువ. అందుకే క్యాప్సులైటిస్ కనిపించగానే డాక్టర్లు డయాబెటిస్ పరీక్షలూ జరిపించి, అవసరమైతే మందులు ఇస్తారు.
- భుజానికి గాయం లేదా ఏదైనా శస్త్రచికిత్స జరగడమూ ఫ్రోజెన్‌షోల్డర్‌కు కారణం కావచ్చు.

ఫ్రోజెన్ షోల్డర్ ముప్పును తెచ్చిపెట్టే అంశాలు

- వయసు / జెండర్ : సాధారణంగా 40 ఏళ్లు దాటిన వారిలో, అందునా మహిళల్లో భుజం కదలికలు తగ్గడం: భుజం గాయం వల్ల గానీ లేదా భుజం ఎముక విరగడం, పక్షవాతం, గుండెజబ్బులకు చికిత్సగా చేసే స్టెంటింగ్ లేదా బైపాస్ సర్జరీ వంటి వాటితో భుజం కదలికలు తగ్గినవారిలో.

చికిత్స

ఫిజియోథెరపీతో ఫ్రోజెన్ షోల్డర్‌కు తొలి చికిత్స (ఫస్ట్ లైన్ ట్రీట్‌మెంట్) అందించడం ద్వారా భుజం కదలికలు మెరుగవుతాయి. తర్వాత 'కాప్సులార్ స్ట్రెచింగ్' అనే ప్రత్యేక వ్యాయామాలు చేయిస్తారు. నొప్పి తీవ్రంగా ఉన్నప్పుడు ఫిజియోథెరపీకి ముందుగా నొప్పి తగ్గేందుకు పెయిన్ కిల్లర్స్ ఇవ్వాల్సి రావచ్చు. ● నొప్పిని తగ్గించడానికి వేడికాపడం పెట్టడం వంటి ఉపశమన పద్ధతుల్ని అనుసరించవచ్చు. ● నొప్పి తీవ్రంగా ఉన్న కేసుల్లో భుజం కీలులో ఆర్థోస్కోపీ చేయాల్సి రావచ్చు. ఇది భుజం కీలును వదులు (క్యాప్సులార్ రిలీజ్) చేసేందుకు నిర్వహించే ఓ ప్రక్రియ. ఇందులో ఇన్‌ఫ్లమేషన్ వచ్చిన మేర, దాన్ని జాగ్రత్తగా తొలగిస్తారు. ఇవి గాక మరికొన్ని పద్ధతులు ఉన్నప్పటికీ, వాటితో దీర్ఘకాలిక దుష్ప్రభావాలు ఉన్నందున, డాక్టర్లు వాటిని అంతగా సిఫార్సు చేయరు.


డా॥ సునీల్ అప్పింగీ,
సీనియర్ జాయింట్ నీ-రీప్లేస్‌మెంట్ సర్జన్ అండ్ ఆర్థోస్కోపీ ఎక్స్‌పర్ట్

మెడి టిప్

ఇంటి పనులతో వచ్చే మోకాలి నొప్పి నివారణ ఇలా!



ఇంటిపనులతో వచ్చే మోకాలి నొప్పిని వైద్య పరిభాషలో ''ప్రెపటెల్లార్ బర్సయిటిస్'' అంటారు. ఇంగ్లిష్‌లో దాన్నే 'హౌజ్ మెయిడ్స్ నీ' అంటారు. గచ్చు శుభ్రం చేసేప్పుడు మోకాళ్లను కింద ఆనించడం వల్ల ఈ నొప్పి వస్తుందనే కారణంతో ఈ సమస్యకు ఈ పేరు పెట్టారు. మోకాళ్లను నేలకు ఆనించి పనిచేసే అనేక వృత్తుల్లోని వారికి... అంటే ప్లంబర్లు, గార్డెనర్లు, మోకాళ్లు దోక్కుపోయే అవకాశం ఉన్న క్రీడాకారులు... మొదలైనవారందరికీ ఈ సమస్య రావచ్చు. దీని నివారణకు పాటించాల్సిన కొన్ని సూచనలు...

- నొప్పి తగ్గేవరకు మోకాలికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి.
- మోకాలి నొప్పి, వాపు ఉన్నచోట ఐస్‌తో మసాజ్ చేయడం వల్ల ఉపశమనం దొరుకుతుంది.
- పడుకునే (నిద్రపోయే)ప్పుడు మోకాలి భాగం, మన దేహం కంటే కాస్త ఎత్తుగా ఉండేలా చూసుకోవాలి. ఇందుకోసం మోకాలి కింద తలగడ / దిండు పెట్టాలి.
- క్రీడాకారుల్లో ఈ సమస్య నివారణకు 'నీ-ప్యాడ్స్' వాడటం, స్ట్రెచ్చింగ్ వ్యాయామాలతో పాటు... మోకాళ్లకు దెబ్బతగిలినప్పుడు క్రీడలకూ, ప్రాక్టీస్‌కూ విశ్రాంతి ఇవ్వడం వంటి పెయిన్ మేనేజ్‌మెంట్ ప్రక్రియలతో ఉపశమనముంటుంది.
- అప్పటికీ నొప్పి తగ్గకపోతే డాక్టర్లను సంప్రదించాలి. వాళ్లు పెయిన్ కిల్లర్స్ / యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మందులతో చికిత్స చేస్తారు. ఈ మందుల్ని కేవలం డాక్టర్ సలహా మేరకు, వారు సూచించిన కాలానికి మాత్రమే వాడాలి.


సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

'జల ప్రాజెక్టులపై జనం ఎన్నెన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్ల నమ్మకం వమ్ము కాకుండా పనిచేయాలి'

పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 16 | సంచిక: 225

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



మహదేవున్నీ వదల్లేదు!

మహదేవ్ బెట్టింగ్ యాప్ నుంచి ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్‌కు ముడుపుల అంశంలో కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ మండిపడ్డారు.

- వివరాలు 6లో



పాక్ ఎయిర్‌బేస్‌పై ఉగ్రదాడి

పాకిస్తాన్‌లోని మియాన్‌వలి వైమానిక శిక్షణ కేంద్రంపై దాడి చేయబోయిన 9 మంది ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది.

- వివరాలు 6లో



కోనాయిపల్లిలో కేసీఆర్ ప్రత్యేక పూజలు

వేంకటేశ్వరస్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు

- తర్వాత వాటిపై సంతకం చేసిన బీఆర్ఎస్ అధినేత
- నామినేషన్ పత్రాలు పెట్టి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి హరీశ్‌రావు

2లో

కోనాయిపల్లిలోని వేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు

నేపాల్‌ను కుదిపేసిన భూకంపం

157 మంది మృతి

- మరో 160 మందికి గాయాలు
- వందలాది నివాసాలు ధ్వంసం

6లో

గత మేనిఫెస్టోలపై చర్చకొస్తారా?

సీఎం కేసీఆర్‌కు కేంద్ర మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ సవాల్

3లో

తెలంగాణను గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

కేసీఆర్‌ను బద్నాం చేయడానికే కాళేశ్వరంపై అడ్డగోలు నివేదిక

'సాక్షి' ప్రత్యేక ఇంటర్వ్యూలో మంత్రి కేటీఆర్



- ఆ నివేదికను అర్జెంట్‌గా బీజేపీ ఆఫీసులోనే వండివార్చారు... గుజరాత్‌లో మోర్బీ వంతెన కూలి 130 మంది చనిపోయినా చర్యల్లేవు
- హైదరాబాద్‌లో ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే కుదరదు
- కాంగ్రెస్, టీడీపీ కలయికతో ఇక కలికాలం వచ్చినట్లే!
- బీజేపీ బీసీ సీఎం నినాదం గాలికిపోయే పేల పిండి వంటిదే... కేసీఆర్ తెలంగాణ ఇంటి మనిషి.. జనం ఆయనపై గులిగినా ఓట్లు వేస్తారు
- భారత్‌కు వరల్డ్ కప్.. భారత్ రాష్ట్ర సమితికి గెలుపు ఖాయమని వ్యాఖ్య

- వివరాలు 7లో



కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరుతున్న రాకేశ్‌రెడ్డి. చిత్రంలో పల్లా, కడియం

బీఆర్‌ఎస్‌లోకి రాకేశ్‌రెడ్డి, గట్టు శ్రీకాంత్‌రెడ్డి

కేటీఆర్ సమక్షంలో బీజేపీ నేతల చేరిక

సాక్షి, హైదరాబాద్: కష్టపడి సాధించుకున్న తెలంగాణను మనమే పాలించుకుందామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకం అందని ఇల్లు లేదని, ముఖ్యమంత్రిని తమ ఇంటి పెద్దగా యువత భావిస్తోందని వ్యాఖ్యానించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన బీజేపీ నాయకులు ఏనుగు రాకేశ్‌రెడ్డి, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు శనివారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని, ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని కేటీఆర్ అన్నారు. తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని, ప్రపంచ స్థాయి కంపెనీలు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కరెంటు, నీళ్లు వంటి కనీస అవసరాలు కూడా తీర్చలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తే వరంగల్‌లో మెట్రోను పరుగులు పెట్టిస్తామని కేటీఆర్ హామీఇచ్చారు. రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ బంగారు తెలంగాణ నిర్మాత కేసీఆర్ అయితే, భవిష్యత్ తెలంగాణ నిర్మాత కేటీఆర్ అని కొనియాడారు. రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించేందుకు తమ వంతు కృషి చేస్తామని పార్టీలో చేరిన నేతలు ప్రకటించారు.

కాంగ్రెస్ నేత ఇబ్రహీం బీఆర్‌ఎస్‌లో చేరిక

సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మైనారిటీ నేత సయ్యద్ ఇబ్రహీం గులాబీ గూటికి చేరారు. ప్రగతిభవన్‌లో శనివారం బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు సమక్షంలో ఆ పార్టీలో చేరారు.ఇబ్రహీంకు కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఎంతో అభివృద్ధి చెందిందని, ఇదే ఒరవడి కొనసాగేందుకు శ్రీనివాస్‌గౌడ్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. సీఎం కేసీఆర్ మైనారిటీల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇబ్రహీం సేవలను ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉపయోగించుకోవాలని శ్రీనివాస్‌గౌడ్‌కు కేటీఆర్ సూచించారు. కాగా, ఉద్యమకాలంలో 2009 సాధారణ ఎన్నికలు, 2012 ఉపఎన్నికలో టీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఇబ్రహీం పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2014లో మహబూబ్‌నగర్ టికెట్ వి.శ్రీనివాస్‌గౌడ్‌కు లభించింది. దీంతో ఇబ్రహీం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

'కల్లు దుకాణాలపై ఆకస్మిక దాడులు ఆపాలి'

సాక్షి, హైదరాబాద్: కల్లు దుకాణాలపై పోలీసుల ఆకస్మిక దాడులను వెంటనే ఆపాలని తెలంగాణ గౌడ్ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్, డీజీపీ అంజనీకుమార్, సిటీ పోలీసు కమిషనర్ సందీప్ శాండిల్యాను వేర్వేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. లక్ష్మణ్‌రావుగౌడ్ మాట్లాడుతూ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో నగర పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బృందాలతో వెళ్లి కల్లు దుకాణాలపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. గౌడ్స్ ఏమైనా ఉగ్రవాదులా అని ఆయన ప్రశ్నించారు. ఆయుధాలతో పోలీసులు వెళ్తే అక్కడ ఉన్నవారంతా భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేళ్లు ప్రశాంతంగా దుకాణాలు నడుపుతున్న గౌడ్స్ ఈ దాడులతో ఆందోళన చెందుతున్నారని, 70 ఏళ్ల వయసున్న గౌడ్ సొసైటీ యజమానులను కూడా రిమాండ్‌కు పంపారని విచారం వ్యక్తం చేశారు. వాళ్లకు ఏమైనా జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. ఈ దాడుల వెనక రాజకీయ కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. గౌడ్స్‌కు ఏదైనా జరిగితే లక్షమందితో హైదరాబాద్‌లో ధర్నా చేపడతామని లక్ష్మణ్‌రావు గౌడ్ హెచ్చరించారు.

ఇదంజగత్



..గెలవడం కాదూ! టికెట్ ఖరారైందంటా!!

మేడిగడ్డపై 'నివేదిక' అర్ధరహితం!

బ్యారేజీ వైఫల్యానికి కారణాలపై ఎన్డీఎస్‌ఏ తొందరపాటు నిర్ణయాలు

- పునాదులను ఇంకా పరిశీలించనే లేదు
- అప్పుడే ప్లానింగ్, డిజైన్లు, క్వాలిటీ లోపాలనడం సరికాదు
- కాఫర్ డ్యామ్ నిర్మించాక తనిఖీ చేస్తే అసలు కారణాలు తెలుస్తాయి
- సీడబ్ల్యూసీ ఆమోదించిన డిజైన్ల మేరకే బ్యారేజీ నిర్మాణం
- నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ స్పష్టీకరణ



సాక్షి, హైదరాబాద్: మేడిగడ్డ బ్యారేజీ కుంగిన ఘటనపై 'నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్‌ఏ)' రూపొందించిన నివేదికలో వాస్తవ విరుద్ధమైన అంశాలు ఉన్నాయని రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ పేర్కొన్నారు. కాఫర్ డ్యామ్ నిర్మాణం పూర్తయ్యాక కుంగిన ర్యాఫ్ట్ వద్ద తవ్వకాలు జరిపి పరిశీలన జరిపితేనే అసలు కారణాలు తెలుస్తాయని.. ఎన్డీఎస్‌ఏ వంటి చట్టబద్ధసంస్థ తొందరపాటుతో ఆరోపణలు చేయడం సమంజసం కాదని తప్పుపట్టారు. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ లోపాలతోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందంటూ ఎన్డీఎస్‌ఏ సమర్పించిన నివేదికపై శనివారం ఆయన జలసౌధలో నీటిపారుదల శాఖ ఈఎన్సీ సి.మురళీధర్, ఇతర సీనియర్ ఇంజనీర్లు, నిపుణులతో సమీక్షించారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. ఎన్డీఎస్‌ఏ నివేదికలోని చాలా అంశాలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయని తమ సమావేశంలో నిపుణులందరూ ఏకాభిప్రాయానికి వచ్చారని రజత్‌కుమార్ చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యానికి కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరుపుతోందని, ఇప్పుడే ఒక అభిప్రాయానికి రావడం తొందరపాటు అవుతుందని పేర్కొన్నారు.

డిజైన్ల ప్రకారమే నిర్మాణం

మేడిగడ్డ బ్యారేజీని ఫ్లోటింగ్ స్ట్రక్చర్‌గా డిజైన్ చేసి, దానికి విరుద్ధంగా రిజిడ్ స్ట్రక్చర్‌గా నిర్మించారని ఎన్డీఎస్‌ఏ నివేదికలో పేర్కొనడం వాస్తవ విరుద్ధమని రజత్‌కుమార్ తెలిపారు. ర్యాఫ్ట్, సీకెంట్ పైల్స్ మధ్య జాయింట్ ఉందని.. సీడబ్ల్యూసీ ఆమోదించిన డిజైన్ల ప్రకారమే బ్యారేజీని నిర్మించామని చెప్పారు. ప్రాజెక్టు డిజైన్లు, వ్యయ అంచనాలు, ఆపరేషనల్ వివరాలను గతంలోనే సీడబ్ల్యూసీకి, డైరెక్టరేట్ ఆఫ్ కాస్టింగ్‌కి సమర్పించామన్నారు. వారు ఎన్నో వివరాలు అడిగాకే ఆమోదించారని.. తర్వాత సీడబ్ల్యూసీలోని టెక్నికల్ అడ్వైజరీ కమిటీ వీటిని ఆమోదించిందని తెలిపారు. కమిటీ చైర్మన్, సభ్యులు కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి ఇంజనీరింగ్ అద్భుతంగా కితాబునిచ్చారని గుర్తుచేశారు. ఇక మేడిగడ్డ బ్యారేజీ 2023 జూన్‌లో డ్యామ్ సేఫ్టీ చట్టం–2021 పరిధిలోకి వచ్చిందని, కానీ అంతకు ముందు సమయానికి సంబంధించి బ్యారేజీ నిర్వహణ నిబంధనలను పాటించలేదని నివేదికలో పేర్కొనడం అర్ధ రహితమని విమర్శించారు. వానాకాలం ముగిసిన నేపథ్యంలో నవంబర్ నుంచి తనిఖీలు ప్రారంభిస్తామన్నారు.

తనిఖీ చేయకుండానే ఆరోపణలు ఎలా?

ఎన్డీఎస్‌ఏ నిపుణుల బృందం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తనిఖీ చేయకుండానే వాటికి సైతం ప్రమాదం పొంచి ఉందని నివేదికలో పేర్కొనడాన్ని రజత్‌కుమార్ తప్పుబట్టారు. ఏ ఆధారంతో ఈ ఆరోపణలు చేశారని ప్రశ్నించారు. అన్నారం బ్యారేజీ పునాదుల కింద నుంచి ఇసుక కదలడంతో పైపింగ్, బాయిలింగ్ (బ్యారేజీ గేట్లకు దిగువన సీపేజీ) జరిగాయని చెప్పారు.

ఆప్రాన్ డిజైన్లను సరిదిద్దుతున్నాం

మేడిగడ్డ బ్యారేజీ ఆప్రాన్ డిజైన్లలో ఎన్డీఎస్‌ఏ బృందం కొన్ని లోపాలున్నట్లు తెలిపిందని, తాము దీన్ని గతంలోనే గుర్తించి నిపుణుల కమిటీతో అధ్యయనం జరిపించామని రజత్‌కుమార్ తెలిపారు. 2021 వరదల్లోనే ఆప్రాన్ దెబ్బతిందని, డిజైన్లను సరిదిద్దాక మరమ్మతులు చేపట్టాలని నిర్ణయించామని వివరించారు. ఐఐటీ హైదరాబాద్ నేతృత్వంలోని నిపుణులు 10 డిజైన్లను సిఫారసు చేశారన్నారు. ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతాపరంగా లోపాల్లేవని పేర్కొన్నారు. సీటు బెల్టు పెట్టుకొని నిదానంగా కారు నడిపినా కొన్నిసార్లు ప్రమాదాలు జరుగుతాయని, ఇది కూడా అలానే జరిగిందని వ్యాఖ్యానించారు.

'నివేదిక'పై సమగ్రంగా సమాధానం

ఎన్డీఎస్‌ఏ బృందం 20రకాల డాక్యుమెంట్లను కోరగా.. గత నెల 29న 17 రకాల డాక్యుమెంట్లు, ఈ నెల 1న మిగతా 3 డాక్యుమెంట్లను అందజేశామని రజత్‌కుమార్ తెలిపారు. కానీ 11 డాక్యుమెంట్లే ఇచ్చినట్టు నివేదికలో పేర్కొనడం దారుణమన్నారు. మళ్లీ 20రకాల డాక్యుమెంట్లను రిప్లైతో కలిపి పంపిస్తామని చెప్పారు. ఈ మేరకు రజత్‌కుమార్ ఎన్డీఎస్‌ఏ నివేదికలోని అంశాలకు వివరణలతో శనివారం రాత్రి ఎన్డీఎస్‌ఏ చైర్మన్‌కు లేఖ రాశారు.

అధికారులిచ్చిన డిజైన్ల ప్రకారమే మేడిగడ్డ నిర్మాణం

స్పష్టం చేసిన ఎల్‌అండ్‌టీ సంస్థ

సాక్షి, హైదరాబాద్: మేడిగడ్డ బ్యారేజీ 7వ బ్లాకు పునరుద్ధరణకు కట్టుబడి ఉన్నామని నిర్మాణ సంస్థ ఎల్‌అండ్‌టీ శనివారం ఓ ప్రకటనలో తెలిపింది. గత నెల 23న 7వ బ్లాకు కుంగిపోవడంతో కొంతభాగానికి పగుళ్లు వచ్చాయని పేర్కొంది. నీటిపారుదల శాఖ అధికారులు అందజేసిన డిజైన్ అనుసరించి నాణ్యతను అనుసరిస్తూ బ్యారేజీని నిర్మించి 2019లో రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని స్పష్టం చేసింది. నాటి నుంచి వరుసగా ఐదేళ్లపాటు బ్యారేజీ వరదలను తట్టుకుని నిలబడిందని పేర్కొంది. బ్యారేజీ కుంగిన ఘటనపై విచారణ పూర్తైన తర్వాత సత్వరంగా పునరుద్ధరణ పనులను చేపట్టి పూర్తి చేస్తామని తెలిపింది. ప్లానింగ్, డిజైన్, నాణ్యతాలోపాలతోనే మేడిగడ్డ బ్యారేజీ కుంగిందని ఎన్డీఎస్‌ఏ నిపుణుల బృందం నివేదిక సమర్పించిన నేపథ్యంలో ఎల్‌అండ్‌టీ సంస్థ ఈ మేరకు వివరణ ఇచ్చింది.

'మేడిగడ్డ'పై కేసీఆర్ స్పందించరేం?

- రూ.వేల కోట్ల నష్టం జరిగినా కేంద్రం సీబీఐ విచారణకు ఆదేశించలేదేం?
- కాళేశ్వరం ప్రాజెక్టుపై సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటు చేయాలి
- టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి డిమాండ్



సాక్షి, హైదరాబాద్: '2014 నుంచి 2018 వరకు హరీశ్‌రావు దగ్గర నీటిపారుదల శాఖ ఉంది. 2019 నుంచి ఇప్పటివరకు కేసీఆర్ దగ్గరే ఆ శాఖ ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు భద్రతపై ఇంత చర్చ జరుగుతున్నా కేసీఆర్ ఎందుకు నోరు మెదపట్లేదు? బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి ఆయన ఎందుకు ఆలోచిస్తున్నారు? మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిన విషయంలో మాట్లాడేందుకు సీఎం కేసీఆర్ ప్రజల ముందుకు రావాలి'అని టీపీసీసీ అధ్యక్షుడు, మల్కాజ్‌గిరి ఎంపీ ఎ. రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గాంధీ భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ మేడిగడ్డ బ్యారేజీ డిజైన్ ప్రకారం నిర్మాణం, నిర్వహణ జరగలేదని... కేసీఆర్ ధనదాహానికి కాళేశ్వరం బలైందని, మేడిగడ్డ కుంగిందని ఆరోపించారు. తన మేధస్సుతో కాళేశ్వరం నిర్మాణం జరిగిందని చెప్పుకున్న కేసీఆర్... ఇప్పుడు జరిగిన ఘటనను చిన్నదిగా చూపి తప్పించుకొనే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. నిర్మాణంలో నాణ్యత పాటించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని వ్యాఖ్యానించారు. కేసీఆర్ దోపిడీకి కాళేశ్వరం ప్రాజెక్టు బలి అయిపోయిందన్న రేవంత్... కేసీఆర్‌ను ఓ ఆర్థిక ఉగ్రవాదిగా అభివర్ణించారు. కేసీఆర్ కుటుంబమే ఆర్థిక ఉగ్రవాద కుటుంబమని, ఈ ఉగ్రవాదులను కేంద్రం శిక్షించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరంలో జరిగిన వేల రూ. కోట్ల అవినీతిపై కేంద్రం ఎందుకు విచారణ చేపట్టడం లేదని ప్రశ్నించారు. కేంద్రం వెంటనే సీబీఐతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రధాని మోదీ మౌనమేల?

కేంద్ర జలశక్తి పరిధిలో ఉండే కమిటీ మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణంలో తప్పు జరిగిందని చెప్పిందని, అవినీతిపరులను వదలనని చెప్పే ప్రధాని మోదీ ఈ కమిటీ నివేదిక వచ్చాక కూడా మౌనంగా ఎందుకు ఉంటున్నారని రేవంత్ ప్రశ్నించారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని అడిగితే తాము అధికారంలోకి వచ్చాక తీసుకుంటామని అంటున్నారని, అంటే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాదని... కేసీఆర్‌పై చర్యలు తీసుకోబోమని చెప్పదలుచుకున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణకు సంబంధం లేని ఇతర రాష్ట్రాల అధికారులతో సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో కమిటీ వేసి కాళేశ్వరం ప్రాజెక్టుపై నివేదిక తెప్పించుకోవాలని, ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవాలని రేవంత్ డిమాండ్ చేశారు. 2014–2023 వరకు కాళేశ్వరం నిర్మాణం వెనుక హరీశ్, కేసీఆర్ ఉన్నందున వారిని పదవుల నుంచి తొలగించాలన్నారు. కాళేశ్వరం అంచనాలు, పెంచిన వ్యయంపై ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని, బాధ్యులపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. లేదంటే డిసెంబర్ 9 తర్వాత ఏర్పడే కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకుంటుందని రేవంత్ స్పష్టం చేశారు.

కామారెడ్డిలో కేసీఆర్‌పై పోటీ చేస్తాం

రేపు 67 మంది తిప్పాపూర్ రైతుల నామినేషన్లు



తిప్పాపూర్‌లో మాట్లాడుతున్న రైతులు

భిక్కనూరు: 'తాత ముత్తాతల తరం నుంచి మాకు అనువంశికంగా వచ్చిన భూములకు పాసు పుస్తకాలు రాలేదు. వాటి కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా పటించుకోవడంలేదు. పాసుపుస్తకాలు లేని 67 మంది కామారెడ్డిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి, సీఎం కేసీఆర్‌పై పోటీ చేస్తాం'అని కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం తిప్పాపూర్ గ్రామరైతులు స్పష్టం చేశారు. శనివారం గ్రామంలో రైతులు సమావేశమై ఈ విషయమై చర్చించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ 'ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత గ్రామంలో 159 ఎకరాలకు సంబంధించిన 67 మంది రైతులకు పాసుపుస్తకాలు రాలేదు. ఈ విషయమై ఆరేళ్లుగా అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదు' అని చెప్పారు. ఇటీవల గ్రామంలో తహసీల్దార్ శివప్రతాప్ విచారణ చేపట్టి పాత పుస్తకాల జిరాక్స్ కాపీలను తీసుకెళ్లారని, తర్వాత తాము ఆయన వద్దకు వెళితే సరైన సమాధానం చెప్పడంలేదన్నారు. పాసుపుస్తకాలు లేకపోవడంతో ఇతర రైతుల పేరిట కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మొక్కజొన్న పంటలను విక్రయించాల్సి వస్తోందని, దీనివల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని పేర్కొన్నారు. 'అందుకే పాసుపుస్తకాలులేని 67 మంది రైతులం కేసీఆర్‌పై పోటీ చేయాలని నిర్ణయించుకున్నాం'అని చెప్పారు. సోమవారం మండలంలోని అన్ని గ్రామాల రైతులతో ర్యాలీగా కామారెడ్డికి వెళ్లి నామినేషన్లు వేస్తామని తెలిపారు.

7న కరీంనగర్‌లో సంజయ్ ప్రచారం షురూ



సాక్షి, హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ ప్రధానకార్యదర్శి బండి సంజయ్ రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో ప్రచారానికి సిద్ధమవుతున్నారు. ఈ నెల 6న ఉదయం 11 గంటలకు కరీంనగర్‌లోని కోర్టు చౌరస్తా వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహం నుంచి ర్యాలీగా బయలుదేరి ఆయన నామినేషన్ వేయనున్నారు. అలాగే 7న కరీంనగర్‌లోని 24వ డివిజన్‌లో పాదయాత్ర ద్వారా ప్రచారం ప్రారంభించనున్నారు. ఆయన పోటీ చేస్తున్న కరీంనగర్ నియోజకవర్గంలో ప్రతీరోజు ఉదయం 7 నుంచి 11 గంటల వరకు, ఆ తరువాత సాయంత్రం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రచారంలో పాల్గొంటారు. ఇక ప్రతీరోజు ఉదయం 11 గంటల తర్వాత ఇతర నియోజకవర్గాలకు హెలికాప్టర్‌లో వెళ్లి సాయంత్రం 5 గంటల వరకు పార్టీ తరపున ప్రచారం చేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా పోటీలో ఉన్న బీజేపీ అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో సంజయ్ ప్రచారానికి రావాలంటూ నాయకత్వంపై ఒత్తిడి తేవడంతో ఆయనకు పార్టీ ప్రత్యేకంగా హెలికాప్టర్ కేటాయించింది. రోజూ రెండేసి నియోజకవర్గాల్లో ఆయన ప్రచారానికి షెడ్యూల్‌ను సిద్ధం చేసుకున్నారు. తొలుత 8వ తేదీన సిరిసిల్ల, నారాయణపేట, 9న ఖానాపూర్, మహేశ్వరం నియోజకవర్గాల్లో ప్రచారం చేయాలని నిర్ణయించారు. ఇదిలా ఉండగా ఎన్నికల ప్రచారం సందర్భంగా సంజయ్ భద్రతను దృష్టిలో ఉంచుకుని బుల్లెట్ ప్రూఫ్ కారు వినియోగానికి ప్రభుత్వం అనుమతిచ్చింది.

ఓట్ల కోసమే తెరపైకి ఎస్సీ వర్గీకరణ: రాంచందర్

సాక్షి, హైదరాబాద్: దళితుల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు రాబట్టేందుకే కేంద్రం ఎస్సీ వర్గీకరణను తెరపైకి తెస్తోందని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ ఆరోపించారు. వర్గీకరణ సాధ్యం కాదని సుప్రీంకోర్టు చెప్పిందని, వర్గీకరణ ముగిసిన ముచ్చట అని పేర్కొన్నారు.

బీజేపీ బీసీ సీఎం అభ్యర్థిని ప్రకటిస్తారా?

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు ప్రధాని ఓకే చెప్తారా?

- పార్టీ నేతల్లో విస్తృత చర్చ
- 7న బీసీ గర్జన, 11న మాదిగల ఆత్మగౌరవ సభల్లో పాల్గొననున్న మోదీ



సాక్షి, హైదరాబాద్: ప్రధాని మోదీ రాష్ట్రంలో పర్యటించి, రెండు సభల్లో పాల్గొననున్న నేపథ్యంలో బీజేపీ శ్రేణుల్లో ఆసక్తి నెలకొంది. ఏయే అంశాలపై మాట్లాడుతారు, ఏ హామీలిస్తారన్న దానిపై విస్తృత చర్చ జరుగుతోంది. ముఖ్యంగా బీజేపీ తరఫున బీసీ సీఎం అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని, ఎస్సీ వర్గీకరణ అంశానికీ మద్దతు ప్రకటించవచ్చని నేతలు అంటున్నారు. ఈ నెల 7న సాయంత్రం 5.30గంటలకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే బీజేపీ బీసీ గర్జనసభలో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. ఈ క్రమంలో రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తెస్తే పార్టీ తరపున సీఎం అయ్యే బీసీ నేత పేరును ప్రకటించే అవకాశాలు ఉన్నాయనే చర్చ సాగుతోంది. ఎన్నికల ప్రచారం ఊపందుకుంటున్న దశలో బీసీ సీఎం అభ్యర్థిని ప్రకటిస్తే పార్టీకి అనుకూలంగా బీసీల మద్దతు కూడగట్టవచ్చని పార్టీ నేతలు అంచనా వేస్తున్నారు. ఇక ఈ నెల 11న సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాదిగల ఆత్మగౌరవసభలో మోదీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు బీజేపీ జాతీయ, రాష్ట్ర పార్టీలు ఇప్పటికే మద్దతును ప్రకటించిన నేపథ్యంలో.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణతోపాటు రాష్ట్రంలో ఎస్సీ జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను పెంచే అంశాన్ని పరిశీలిస్తామని మోదీ హామీ ఇచ్చే అవకాశం ఉందని పార్టీ నేతలు చెప్తున్నారు.

7న మోదీ షెడ్యూల్ ఇదీ..

ప్రధాని మోదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు యూపీ నుంచి వైమానికదళ ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో సాయంత్రం 5.30 గంటలకు ఎల్బీ స్టేడియానికి వస్తారు. 5.30 గంటల నుంచి 6.10 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. 6.30 గంటల సమయంలో బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు.

కోనాయిపల్లిలో కేసీఆర్ ప్రత్యేక పూజలు

- వేంకటేశ్వరస్వామి పాదాల వద్ద నామినేషన్ పత్రాలు
- తర్వాత వాటిపై సంతకం చేసిన బీఆర్‌ఎస్ అధినేత
- నామినేషన్ పత్రాలు పెట్టి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి హరీశ్‌రావు



నామినేషన్ పత్రాలపై సంతకాలు చేస్తున్న సీఎం కేసీఆర్

సాక్షి, సిద్దిపేట: బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు తనకు సెంటిమెంట్ అయిన సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కోనాయిపల్లి వేంకటేశ్వరస్వామిని శనివారం దర్శించుకున్నారు. సుమారు 12.30 గంటల సమయంలో ఆలయానికి చేరుకున్న కేసీఆర్‌కు అర్చకులు మంగళ వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తర్వాత కేసీఆర్ గర్భగుడి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. వేంకటేశ్వస్వామిని దర్శించుకుని, నామినేషన్ పత్రాలను స్వామి వారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత అర్చకులు సీఎంకు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. స్వామి వారి సన్నిధిలోనే గజ్వేల్, కామారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ పత్రాలపై సీఎం కేసీఆర్ సంతకాలు చేశారు. మంత్రి హరీశ్‌రావు సైతం నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలుచేసి, వాటిపై సంతకం చేశారు. తర్వాత కేసీఆర్, హరీశ్‌రావు ఆలయం నుంచి బయటికి రాగా.. గ్రామ మహిళలు వారికి తిలకం దిద్ది, హారతి ఇచ్చారు. సుమారు 1.15 గంటల సమయంలో వారు తిరిగి ఎర్రవల్లి ఫాంహౌస్‌కు బయలుదేరారు.

13 నుంచి కేసీఆర్ మలివిడత ప్రజా ఆశీర్వాద సభలు

54 నియోజకవర్గాల్లో 28 వరకు సీఎం పర్యటన

సాక్షి, హైదరాబాద్: బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు మలివిడత ప్రజా ఆశీర్వాద సభల షెడ్యూల్ ఖరారైంది. తొలి విడతలో అక్టోబర్ 15 నుంచి ఈనెల 3 వరకు 30 నియోజకవర్గాల్లో ఇప్పటికే సభలను నిర్వహించారు. 5వ తేదీ నుంచి 8 వరకు మరో 11 నియోజకవర్గాల్లో జరిగే ప్రజా ఆశీర్వాద సభల్లో కేసీఆర్ పాల్గొననున్నారు. ఇవి పూర్తికాగానే 5 రోజుల విశ్రాంతి అనంతరం 13 నుంచి 28వ తేదీ వరకు 16 రోజుల పాటు నిర్విరామంగా సీఎం పర్యటన కొనసాగేలా మలి విడత షెడ్యూల్ ఖరారు చేశారు. ఇందులో భాగంగా 54 నియోజకవర్గాల్లో జరిగే సభల్లో సీఎం పాల్గొంటారు. ఈనెల 25న హైదరాబాద్‌లో భారీ సభను నిర్వహించనున్నారు. రెండో విడత పర్యటనలో ఒక్కో రోజు 3–4 నియోజకవర్గాల్లో సభలను నిర్వహించనున్నారు. ప్రచారానికి చివరి రోజైన 28న గజ్వేల్ నియోజకవర్గంలో జరిగే ప్రజా ఆశీర్వాద సభతో కేసీఆర్ పర్యటన ముగియనుంది. దీంతో మొత్తం 95 నియోజకవర్గాల పర్యటన పూర్తయ్యేలా షెడ్యూల్‌ను పార్టీ రూపొందించింది.

సీఎం ప్రజా ఆశీర్వాద సభల రెండో విడత షెడ్యూల్ ఇలా..

తేదీ	నియోజకవర్గాలు
నవంబర్ 13	దమ్మపేట (అశ్వారావుపేట), బూర్గంపాడు (భద్రాచలం+పినపాక), నర్సంపేట
నవంబర్ 14	పాలకుర్తి, హాలియా (నాగార్జున సాగర్), ఇబ్రహీంపట్నం
నవంబర్ 15	బోధన్, నిజామాబాద్ అర్బన్, ఎల్లారెడ్డి, మెదక్
నవంబర్ 16	ఆదిలాబాద్, బోథ్, నిజామాబాద్ రూరల్, నర్సాపూర్
నవంబర్ 17	కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, పరకాల
నవంబర్ 18	చేర్యాల (పరకాల) రోడ్డు మార్గంలో
నవంబర్ 19	అలంపూర్, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి
నవంబర్ 20	మానకొండూరు, స్టేషన్ ఘన్‌పూర్, నకిరేకల్, నల్లగొండ
నవంబర్ 21	మధిర, వైరా, డోర్నకల్, సూర్యాపేట
నవంబర్ 22	తాండూరు, కొడంగల్, మహబూబ్‌నగర్, పరిగి
నవంబర్ 23	మహేశ్వరం, వికారాబాద్, జహీరాబాద్, పటాన్‌చెరు
నవంబర్ 24	మంచిర్యాల, రామగుండం, ములుగు, భూపాలపల్లి
నవంబర్ 25	హైదరాబాద్‌లో భారీ బహిరంగసభ
నవంబర్ 26	ఖానాపూర్, జగిత్యాల, వేములవాడ, దుబ్బాక
నవంబర్ 27	షాద్‌నగర్, చేవెళ్ల, ఆందోల్, సంగారెడ్డి
నవంబర్ 28	వరంగల్ (ఈస్ట్+వెస్ట్), గజ్వేల్

కాంగ్రెస్‌లోకి ప్రముఖ న్యాయవాది దామోదర్‌రెడ్డి

పార్టీలో తగిన ప్రాధాన్యమిస్తామన్న ఠాక్రే



ఠాక్రే సమక్షంలో పార్టీలో చేరిన దామోదర్‌రెడ్డి

సాక్షి, హైదరాబాద్: హైకోర్టు సీనియర్ న్యాయవాది దామోదర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, ఏఐసీసీ పరిశీలకురాలు దీపాదాస్ మున్షీల సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఠాక్రే మాట్లాడుతూ దామోదర్‌రెడ్డి సేవలను వినియోగించుకుంటామని, పార్టీలో తగిన ప్రాధాన్యం కల్పిస్తామని చెప్పారు. కాగా, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కొడంగల్, చేవెళ్ల, పాలకుర్తి, భూపాలపల్లి నియోజకవర్గాలకు చెందిన పలువురు నేతలు, ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో రేవంత్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఏఐసీసీ 'అసెంబ్లీ' పరిశీలకుల నియామకం

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కోసం 10 మంది క్లస్టర్ ఇన్‌చార్జ్‌లను, 48 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఏఐసీసీ పరిశీలకులను అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నియమించారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి (సంస్థాగత వ్యవహారాలు) కేసీ వేణుగోపాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఏఐసీసీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు

1. దినేష్ గుండూరావ్	6. కృష్ణ బైరే గౌడ
2. ప్రియాంక్ ఖర్గే	7. శివరాజ్ ఎస్.తంగడగి
3.ఎం.సి. సుధాకర్	8. బి.జెడ్.జమీర్ అహ్మద్ ఖాన్
4. శరణ్ ప్రకాశ్ పాటిల్	9. ఈశ్వర ఖండ్రే
5. కె.హెచ్.మునియప్ప	10. బి.నాగేంద్ర

ఏఐసీసీ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు

1. మహంతేష్ కౌజాలగి - పాలకుర్తి	25. ఆనంద్ కె.ఎస్ - మల్కాజ్‌గిరి
2. ఉమశ్రీ- ఘన్‌పూర్ (స్టేషన్)	26. విశ్వాస్ వసంత్ వైద్య - పటాన్‌చెరు
3. కె.సి.వీరేంద్ర- వరంగల్ తూర్పు	27. విజయానంద కశప్పనవార్- నర్సాపూర్
4. అబ్దుల్ జబ్బార్ - వరంగల్ పశ్చిమ	28. కొత్తూరు జి.మంజునాథ్ - సంగారెడ్డి
5. కె.వై.నంజేగౌడ - భూపాలపల్లి	29.జి.హెచ్.శ్రీనివాస్ - మెదక్
6. అనిల్ చిక్కమధు - జుక్కల్	30. అశోక్ మనగుళి - నాంపల్లి
7. యు.బి.వెంకటేశ్ - కామారెడ్డి	31. ప్రకాశ్ హుక్కేరి - భువనగిరి
8. బి.శివన్న - జహీరాబాద్	32. సుధామ్ దాస్ - తుంగతుర్తి
9. కె.రాఘవేంద్ర హిట్నాల్ - నారాయణఖేడ్	33. బసవరాజ్ రాయరెడ్డి - జనగాం
10.ఎమ్.ఆర్.సీతారాం - ఆందోల్	34. శరణగౌడ పాటిల్ - ఆలేర్
11.టి.రఘుమూర్తి - అలంపూర్	35. ఈ.తుకారాం - డోర్నకల్
12.నసీర్ అహ్మద్ - కల్వకుర్తి	36.ఎన్.వై.గోపాలకృష్ణ - మహబూబాబాద్
13. చన్నరాజ్ హట్టిహోళి - వనపర్తి	37. జి.ఎస్.గణేశ్ - ఆసిఫాబాద్
14. ఎస్.హెచ్.కోనారెడ్డి - కొల్లాపూర్	38. ఆర్.రాజేంద్ర - ఆదిలాబాద్
15. హెచ్.వి.వెంకటేశ్- అచ్చంపేట	39. ఆసిఫ్ సైత్ - బోధన్
16. ఎస్.ఎన్.నారాయణస్వామి- సత్తుపల్లి	40. ప్రదీప్ ఈశ్వర్ - బాల్కొండ
17. రాజా వెంకటప్ప నాయక్ - దేవరకొండ	41. ఎస్.ఎన్.సుబ్బారెడ్డి - ఆర్మూర్
18. భీమ్‌సేన్ చిమ్మనకట్టి - నాగార్జున సాగర్	42. వినయ్ కులకర్ణి - జడ్చర్ల
19. నారా భరత్‌రెడ్డి - సూర్యాపేట	43. తిప్పన్న కమకనూరు - నారాయణపేట్
20. యు.బి.బణాకర్ - మిర్యాలగూడ	44. నాగరాజు యాదవ్ - షాద్‌నగర్
21. సలీమ్ అహ్మద్ - పెద్దపల్లి	45. అరవింద్ అరళి - పరిగి
22. బి. దేవేంద్రప్ప - చెన్నూర్	46.ఎం.రూపకళ - చొప్పదండి
23. శ్రీనివాస్ ఎస్.టి - బెల్లంపల్లి	47. బసనగౌడ దద్దల్ - మానకొండూర్
24. బసనగౌడ తుర్విహాల్ - ధర్మపురి	48. సునీల్‌గౌడ పాటిల్ - హుస్నాబాద్

గత మేనిఫెస్టోలపై చర్చకొస్తారా?

సీఎం కేసీఆర్‌కు కేంద్ర మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ సవాల్

- ఎన్నికల హామీల్లో ఎన్ని నెరవేర్చారో సీఎం చెప్పాలని డిమాండ్
- డబ్బుపై అంత మోజు ఎందుకు కేసీఆర్?
- నేషనల్ డ్యామ్ సేఫ్టీ సంస్థ నివేదిక ప్రకారం కాళేశ్వరం సురక్షితం కాదు
- విదేశీ శక్తులు, విదేశీ డబ్బుతో కాంగ్రెస్ గెలవాలని చూస్తోంది



సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దమ్ముంటే 2014, 2018 ఎన్నికల మేనిఫెస్టోలపై బహిరంగ చర్చకు రావాలని కేంద్ర సమాచార, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్ సవాల్ విసిరారు. బీజేపీ రాష్ట్ర నేతలు ఎన్.రామచంద్రరావు, గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, ఎన్వీ సుభాష్‌లతో కలసి ఠాకూర్ శనివారం మీడియాతో మాట్లాడారు. గతంలో ఇచ్చిన ఎన్నికల హామీల్లో ఎన్ని నెరవేర్చారో కేసీఆర్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో ప్రపంచంలోనే అతిపెద్ద ఇంజనీరింగ్ తప్పిదం జరిగిందన్నారు. దీనికోసం రూ. లక్ష కోట్లు ఖర్చు చేస్తే రైతులకు నీరు రాకపోగా పియర్లు కుంగాయని, ఇందులో రూ. వేల కోట్లు లూటీ అయ్యాయని ఆరోపించారు. సీఎంకు డబ్బుపై అంత మోజెందుకని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు అవినీతి, అక్రమాల వెనుక ఉన్న సూత్రధారి, ఫామ్‌హౌస్‌లో ఉండే వ్యక్తి పేరు తాను చెప్పాల్సిన అవసరం లేదని... తెలంగాణ ప్రజలకు తెలుసునన్నారు. మేడిగడ్డ బ్యారేజీకి నష్టంపై విచారణ జరిగి అందుకుగల కారకులకు జైలుశిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ప్రకారం కాళేశ్వరం డ్యామ్ సురక్షితం కాదని తేలిందని చెప్పారు.

బీఆర్ఎస్ పాలన అవినీతిమయం...

బీఆర్ఎస్ సర్కార్ పూర్తిగా అవినీతికూపంలో మునిగిపోయిందని, సీఎం కేసీఆర్ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా, నిరుద్యోగ భృతి చెల్లించకుండా, టీఎస్‌పీఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీతో యువతను మోసం చేశారని అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. కొడుకు, కూతురు అవినీతికి కేసీఆర్ రక్షణగా నిలిచారని దుయ్యబట్టారు. తెలంగాణలో అక్రమ సంపాదనతో కడుపు నిండక ఢిల్లీ లిక్కర్ స్కాంలో భాగస్వాములయ్యారని, ఈ కేసు విచారణలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నంబర్ కూడా త్వరలోనే వస్తుందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఈ స్కాం సూత్రధారి అయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు అందాయని... డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా జైలుపాలయ్యారని... ఈ కేసుతో సంబంధమున్న ఎమ్మెల్యేలపైనా దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. తెలంగాణ హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పోరాడాయని, రాష్ట్రానికి 9 ఏళ్లలో రూ. 9 లక్షల కోట్లు కేంద్రం కేటాయించిందని ఠాకూర్ తెలిపారు. కేసీఆర్ సర్కార్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, దళితబంధు, తదితర హామీలను విస్మరించిందన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

'సట్టా'మార్గంలో కాంగ్రెస్ 'సత్తా'చాటాలనుకుంటోంది...

ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో విదేశీ శక్తులు, విదేశీ డబ్బుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని చూస్తోందని అనురాగ్ ఠాకూర్ ఆరోపించారు. 'సట్టా'(జూదం) మార్గంలో సత్తా (అధికారానికి) చాటాలని కోరుకుంటోందని ఎద్దేవా చేశారు. దీనిపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌కు ఓ బెట్టింగ్ యాప్ ద్వారా రూ. 508 కోట్లు ముట్టినట్లు ఈడీ పేర్కొందని చెప్పారు. రాజస్తాన్‌లో ఏకంగా సీఎంవో అధికారి వద్ద రూ. 2 కోట్లు, కేజీ బంగారం దొరికిందన్నారు. కర్ణాటక నుంచి రూ. కోట్లను తెలంగాణకు తరలించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

ప్రశ్నార్థకంగా మేడిగడ్డ ప్రాజెక్టు

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆందోళన

- పార్టీ నేతలతో కలిసి మేడిగడ్డ ప్రాజెక్టు సందర్శన
- న్యాయ విచారణకు కేసీఆర్ లేఖ రాయాలని డిమాండ్
- కోరిన వెంటనే 15 నిమిషాల్లో సీబీఐతో విచారణ జరిపిస్తామని వెల్లడి



ప్రాజెక్టును పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. చిత్రంలో రఘునందన్‌రావు

మహదేవపూర్: ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల ప్రాజెక్టు కాళేశ్వరం అంటూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ఎక్కడా లేని ప్రచారం చేసిందనీ, కానీ ఆ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం చూస్తుంటే దాని భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం బీజేపీ ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, ఎంపీ డా.కె.లక్ష్మణ్ తదితరులతో ప్రత్యేక హెలికాప్టర్‌లో మేడిగడ్డ ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కుంగిన 20వ పిల్లర్‌ను సందర్శించారు. కిషన్‌రెడ్డి బృందానికి ఈఈ తిరుపతిరావు ప్రాజెక్టు పరిస్థితులను వివరించారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. కుంగిపోయిన విషయం తెలిసిన వెంటనే తాను కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ఆయన వెంటనే స్పందించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నిపుణుల బృందాన్ని పరిశీలనకు పంపించారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని 20 అంశాలకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని బృందం సభ్యులు కోరగా, ప్రభుత్వం 11 అంశాల వివరాలిచ్చి మిగతావి ఇవ్వలేదన్నారు.

డ్యాం నిర్మాణంలోనే లోపాలు

నిపుణుల కమిటీ.. డ్యాం నిర్మాణంలో లోపాలను ఎత్తిచూపిందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. పియర్స్ కింద సింగిల్ స్టోన్ పెట్టడం వల్ల ఆ స్టోన్ దెబ్బతినడంతో పియర్స్ కుంగిపోయాయని నిపుణులు పేర్కొన్నట్టు తెలిపారు. సాయిల్, ఇసుక నాణ్యత, మెటీరియల్, ఇంజనీరింగ్ నాసిరకంగా ఉన్నాయని ఆరోపించారు. మేడిగడ్డ తరువాత అన్నారం బ్యారేజీ కూడా ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జీవనాధారమైన మేడిగడ్డ ప్రాజెక్టులో ఒక్క టీఎంసీ నీరు కూడా నిలువ ఉంచే పరిస్థితి లేదన్నారు.

కేసీఆర్ వాస్తవాలు చెప్పాలి: కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి వాస్తవాలు తెలుసుకునే హక్కు చెమటోడ్చి పన్నులు కట్టిన ప్రజలకు ఉందని, సీఎం కేసీఆర్ వాస్తవాలు చెప్పాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు రైతులపై గౌరవం ఉంటే మేడిగడ్డ ప్రాజెక్టుపై న్యాయవిచారణకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని, కోరిన వెంటనే 15 నిమిషాలలో సీబీఐతో విచారణ జరిపిస్తామని తెలిపారు. గ్రావిటీద్వారా నీరందించే రూ.30 వేల కోట్లతో చేపట్టిన ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును కాదని, రూ.40వేల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టును మొదలుపెట్టి చివరికి రూ.లక్షకోట్లతో నిర్మించి రాష్ట్రానికి గుదిబండగా మార్చారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

'శేరిలింగంపల్లి సీటును యోగానంద్‌కే ఇవ్వాలి'

సాక్షి, హైదరాబాద్: శేరిలింగంపల్లి అసెంబ్లీ సీటును గజ్జెల యోగానంద్‌కే ఇవ్వాలంటూ శనివారం బీజేపీ కార్యాలయం వద్ద ఆయన అనుచరులు ప్లకార్డులు పట్టుకుని ధర్నా చేశారు. శేరిలింగంపల్లి సీటును రవి కుమార్ యాదవ్‌కు కేటాయించే అవకాశాలున్నాయంటూ ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వారు నిరసన చేపట్టారు. జనసేనతో పొత్తు, ఉమ్మడి పోటీలో భాగంగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి సీట్లను ఆ పార్టీకి కేటాయిస్తారని కొంతకాలంగా బీజేపీలో చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి సీటును ఎట్టిపరిస్థితుల్లోనూ జనసేనకు కేటాయించొద్దంటూ నాయకత్వం వద్ద చేవెళ్ల లోక్‌సభ ఇన్‌చార్జి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గట్టిగా వాదించినట్టు తెలుస్తోంది. తాను పోటీచేసే ఎంపీ సీటు పరిధిలో బలమైన ఎమ్మెల్యే అభ్యర్థులు కావాల్సి ఉన్నందున ఈ టికెట్‌ను రవికుమార్‌కు ఇవ్వాలంటూ కొండా పట్టుబడుతున్నట్టు సమాచారం.

రెండు సీట్లపై పీటముడి

- తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ–జనసేన పొత్తు చర్చలు
- పవన్‌కల్యాణ్‌తో భేటీ అయిన కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్
- 11 సీట్ల కేటాయింపు దిశగా ప్రతిపాదనలు
- శేరిలింగంపల్లి, తాండూరు సీట్లపై కుదరని ఏకాభిప్రాయం



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ–జనసేన సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలిసింది. అయితే శేరిలింగంపల్లి, తాండూరు అసెంబ్లీ సీట్లను జనసేనకు కేటాయించే విషయంలో మాత్రం పీటముడి పడిందని, మిగతా సీట్లకు బీజేపీ ఓకే చెప్పిందని ఆ పార్టీ వర్గాలు చెప్తున్నాయి. శనివారం రాత్రి జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌తో కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్ చర్చించారు. ఈ సందర్భంగా జనసేనకు 11 సీట్లు కేటాయించేందుకు తాము సిద్ధమని బీజేపీ నేతలు సానుకూలత వ్యక్తం చేసినట్టు తెలిసింది. అయితే జనసేన కోరుతున్న సీట్లలో శేరిలింగంపల్లి, తాండూరులను మాత్రం బీజేపీకే వదిలేయాలని కోరినట్టు సమాచారం. అయితే ఆ సీట్లు తమకు ఇవ్వాలని పవన్ కల్యాణ్ పట్టుబట్టినట్టు తెలిసింది. ఈ భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. మోదీ మూడోసారి ప్రధాని కావాలని ఆకాంక్షించారు. ఈ నెల 7న ఎల్బీ స్టేడియంలో జరిగే మోదీ సభకు రావాలని కిషన్‌రెడ్డి, లక్ష్మణ్ తనను ఆహ్వానించారని, తాను సభలో పాల్గొంటానని తెలిపారు. ''తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 32 స్థానాల్లో పోటీ చేయాలని భావించాం. ఎన్డీయే భాగస్వామ్య పక్షంగా బీజేపీతో చర్చించాం. రెండు సీట్ల విషయం తేలాల్సి ఉంది. పార్టీ నేత నాదెండ్ల మనోహర్ ఈ అంశంపై సమన్వయం చేస్తున్నారు..'' అని పేర్కొన్నారు.

చర్చలు కొలిక్కి వచ్చాయి: కిషన్‌రెడ్డి

జనసేన తమకు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎంతో సహకరించిందని కిషన్‌రెడ్డి చెప్పారు. సీట్ల సర్దుబాటు చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని తెలిపారు. కాగా పవన్‌కల్యాణ్ శనివారం టీడీపీ అధినేత చంద్రబాబు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మధ్య పొత్తుల విషయం చర్చకు వచ్చినట్టు సమాచారం.

బీసీ సీఎంను ప్రకటించే దమ్ముందా?: లక్ష్మణ్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణలో బీసీ నేతను సీఎంగా చేస్తామని ప్రకటించే దమ్ము బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌కు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఉందా అని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ సవాల్ విసిరారు. 'బీజేపీ అధికారంలోకి వచ్చేది లేదు, బీసీ నేత సీఎం అయ్యేది లేదు'అంటూ రాహుల్‌గాంధీ బీసీల గురించి అవహేళనగా మాట్లాడారని మండిపడ్డారు. దీనిని బీసీ ప్రజలు సవాలుగా తీసుకున్నారని చెప్పారు. శనివారం ఇక్కడ లక్ష్మణ్ మీడియాతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో అన్నివిధాలుగా బీసీలను అణచివేసి, వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా దెబ్బతీశారని విమర్శించారు. 'కేటీఆర్ నీ గుణం ఎంత? నీ కులం ఎంత? తండ్రి పేరు చెప్పుకునే నువ్వా బీసీల గురించి మాట్లాడేది? మీ నాన్న పేరు లేకుంటే నీవు వార్డ్ మెంబర్‌గా అయినా గెలవగలవా?'అని ఎద్దేవా చేశారు.



> నాలుకతో ఇచ్చకములాడు వానికంటె,
> నరులను గద్దించువాడు తుదకు ఎక్కువ దయ పొందును.
> – క్రైస్తవ ధర్మం

భావజాలం గీసిన భూమధ్య రేఖ!

నిఖార్సయిన వర్గ విభజన చోటు చేసుకుంటున్నది. కులమూ, వర్గమూ కలగాపులగమైన సమాజం మనది. పెత్తందారీ తోడేళ్లు కులాల మేకతోళ్లు కప్పుకొని మందల్లో దూరిన ప్రమాదకర వ్యవస్థ మనది. ఇప్పుడు ఒక రేడియం స్టిక్కర్ అద్దుగీత రెండు వర్గాల మధ్య విభజన రేఖలా చీకట్లో కూడా మెరుస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో సామాజిక శక్తుల పునరేకీకరణ రాజకీయ శిబిరాల్లో వేగంగా జరుగుతున్నది.

'సామాజిక సాధికార బస్సు యాత్ర' పేరుతో వైసీపీ పతాకాల నీడలో పీడిత వర్గాల ప్రజలు రాష్ట్రమంతటా కదం తొక్కుతున్నారు. అగ్రకుల పేదల సౌహార్దం ఈ యాత్రలకు వన్నె తెస్తున్నది. గడిచిన ఏడు రోజుల్లో 19 నియోజకవర్గాల్లో సాధికార యాత్రలు జరిగాయి. 19 బహిరంగ సభలు జరిగాయి. ఈ సభల్లో ఐదు లక్షలమందికి పైగా జనం పాల్గొన్నట్టు అంచనా. ఇంకా బస్సు యాత్ర పొడుగునా మద్దతు ప్రకటించినవారూ, బస్సులో ఉన్న నాయకుల సందేశాన్ని గ్రామగ్రామాన విన్న వారినీ కలుపుకుంటే ఈ సంఖ్య బహుశా రెట్టింపు ఉంటుంది.

ఇంకో యాభై రోజులపాటు ఈ యాత్రలు కొనసాగనున్నాయి. రోజు రోజుకూ పెరుగుతున్న ప్రజాదరణను గమనంలోకి తీసుకుంటే దాదాపు కోటిమంది సాధికార యాత్రల్లో ప్రభావితమయ్యే అవకాశం ఉన్నది. పేద వర్గాల అభ్యున్నతి కోసం తమ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వైసీపీ నేతలు బలహీన వర్గాల ప్రజలకు వివరిస్తున్నారు. ఈ ఆలంబనతో సాధికారత పథంలోకి దూసుకొనిపోవలసిన ఆవశ్యకతను వారికి బోధిస్తున్నారు. పాల్గొంటున్న జనం కూడా నాటి ప్రభుత్వ విధానాలు, నేటి ప్రభుత్వ విధానాల మధ్య గల తేడాలను బేరీజు వేసుకుంటున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పదేపదే బహిరంగ సభల్లో ప్రస్తావించిన ఒక పోలిక ఇప్పుడు జనం చర్చల్లో నిత్యం నానుతున్నది. పేదల సంక్షేమం కోసం తాము 'డీబీటీ' (ప్రత్యక్ష నగదు బదిలీ) విధానాన్ని అనుసరిస్తుంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 'డీపీటీ' (దోచుకో... పంచుకో... తినుకో) అమలు చేశారని ముఖ్యమంత్రి చెప్పిన మాటలకు జనం సాక్షిగా రుజువులు కనిపిస్తున్నాయి. అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, సున్నా వడ్డీ పంట రుణాలు, పెన్షన్ కానుక వగైరా 29 స్కీముల పేరుతో అక్టోబరు చివరి నాటికి 2 లక్షల 40 వేల కోట్ల రూపాయలను జనం ఖాతాల్లో జగన్ ప్రభుత్వం వేసింది. జగనన్న తోడు, గోరుముద్ద, సంపూర్ణ పోషణ, విద్యాకానుక తదితర తొమ్మిది నాన్ డీబీటీ స్కీముల కింద మరో లక్షా 67 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసింది.

చంద్రబాబు కాలం నాటి రాష్ట్ర బడ్జెట్‌తో జగన్ ప్రభుత్వం బడ్జెట్ దాదాపుగా సమానం. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా చేసిన ప్రకటన ప్రకారం బాబు సర్కార్ చేసిన అప్పుల కంటే జగన్ సర్కార్ చేసిన అప్పులు తక్కువ. మరి ఈ ప్రభుత్వం జనం ఖాతాల్లోకి పంపించిన డబ్బును బాబు హయాంలో దేనికి ఉపయోగించారు? జగన్ ప్రభుత్వ డీబీటీ, నాన్ డీబీటీ స్కీముల ద్వారా 1 కోటి 30 లక్షల కుటుంబాలు లబ్ధి పొందాయి. ప్రతి కుటుంబానికీ ఒకటి కంటే ఎక్కువ పథకాలు లభించాయి. ఈ కుటుంబాల వారికి సగటున 3 లక్షల రూపాయల లబ్ధి జరిగింది. మరి బాబు హయాంలో ఈ డబ్బులు పొందిన లబ్ధిదారులెవరు?

చంద్రబాబు హయాంలో అమలైన సంక్షేమ పథకాలు అరకొర మాత్రమే! సంక్షేమ పెన్షన్ల మీద 53 మాసాల్లో జగన్ ప్రభుత్వం 81 వేల కోట్లు ఖర్చుపెడితే 60 మాసాల్లో బాబు ప్రభుత్వం పెట్టిన ఖర్చు 20 వేల కోట్లు మాత్రమే! ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను పూర్తిగా నీరుకార్చారు. ఇంతకు మినహా ఆయన అమలుచేసిన డీబీటీ స్కీములు ఏమీ లేవు. అప్పుడు పేద లబ్ధిదారులు ప్రయోజనం పొందిన స్కీములు తక్కువే అయినా పెత్తందారీ లబ్ధిదారులు మాత్రం కళ్లు చెదిరే మొత్తాలను స్కాముల ద్వారా కొల్లగొట్టారు. ఇందులో ఆరు స్కాములపై ఇప్పటికే సీఐడీ కేసులు నమోదు చేసింది.

371 కోట్ల స్కిల్ స్కామ్‌లో లబ్ధిదారుగా చంద్రబాబు వైపే వేళ్లన్నీ చూపెడుతున్నాయి. 144 కోట్ల ఫైబర్‌నెట్ స్కామ్‌లో కూడా ఆయనే తుది లబ్ధిదారుగా సీఐడీ నిర్ధారణకొచ్చింది. ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కామ్‌లో అధమ పక్షం రెండు వేల కోట్ల భూ దోపిడీ జరిగింది. ఇందులో చంద్రబాబు కుటుంబంతో పాటు మాజీ మంత్రి నారాయణ, లింగమనేని, పవన్ కల్యాణ్, ధూళిపాళ్ల నరేంద్ర, దేవినేని ఉమలను లబ్ధిదారులుగా గుర్తించారు. 4,500 కోట్ల విలువైన అసైన్డ్ భూముల కుంభకోణంలో చంద్రబాబుతో పాటు నారాయణ, లింగమనేని కుటుంబాలు ముఖ్య లబ్ధిదార్లు. మద్యం కుంభకోణం విలువ 5,200 కోట్లు. చంద్రబాబుతోపాటు అయ్యన్నపాత్రుడు, సుధాకర్ యాదవ్ (యనమల వియ్యంకుడు), ఎస్వీవై రెడ్డి లబ్ధిదారులు. ఇసుక కుంభకోణం విలువ 10 వేల కోట్లు. చంద్రబాబుతోపాటు పీతల సుజాత, దేవినేని ఉమ, చింతమనేని ప్రభాకర్‌లపై సీఐడీ కేసు నమోదు చేసింది.

> చంద్రబాబు హయాంలో అమలైన సంక్షేమ పథకాలు అరకొర మాత్రమే! సంక్షేమ పెన్షన్ల మీద 53 మాసాల్లో జగన్ ప్రభుత్వం 81 వేల కోట్లు ఖర్చుపెడితే 60 మాసాల్లో బాబు ప్రభుత్వం పెట్టిన ఖర్చు 20 వేల కోట్లు మాత్రమే! ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను పూర్తిగా నీరుకార్చారు. ఇంతకు మినహా ఆయన అమలుచేసిన డీబీటీ స్కీములు ఏమీ లేవు. అప్పుడు పేద లబ్ధిదారులు ప్రయోజనం పొందిన స్కీములు తక్కువే అయినా పెత్తందారీ లబ్ధిదారులు మాత్రం కళ్లు చెదిరే మొత్తాలను స్కాముల ద్వారా కొల్లగొట్టారు. ఇందులో ఆరు స్కాములపై ఇప్పటికే సీఐడీ కేసులు నమోదు చేసింది.
>
> 371 కోట్ల స్కిల్ స్కామ్‌లో లబ్ధిదారుగా చంద్రబాబు వైపే వేళ్లన్నీ చూపెడుతున్నాయి. 144 కోట్ల ఫైబర్‌నెట్ స్కామ్‌లో కూడా ఆయనే తుది లబ్ధిదారుగా సీఐడీ నిర్ధారణకొచ్చింది. ఇన్నర్ రింగ్‌రోడ్డు స్కామ్‌లో అధమ పక్షం రెండు వేల కోట్ల భూ దోపిడీ జరిగింది.

ఈ ఆరు స్కామ్‌ల మీద సీఐడీ తగిన ఆధారాలతో కేసులను నమోదు చేసింది. ఇవే కాకుండా బలమైన ఆరోపణలతో డజన్ల కొద్దీ స్కాములున్నాయి. ఒక్క విశాఖపట్నం నగరంలోనే రూ. లక్ష కోట్ల విలువైన 20 వేల ఎకరాల భూమిని కొల్లగొట్టారు. 'హుద్‌హుద్' తుపాను సమయంలో వాటికి సంబంధించిన భూరికార్డులు గల్లంతయినట్టు అధికారికంగా ప్రకటించారు. ఆ సమయంలోనే చంద్రబాబు విశాఖలో మకాం వేసి తుపానుపై తాను యుద్ధం చేసినట్టు ప్రకటించిన విషయం పాఠకులకు గుర్తుండే ఉంటుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 60 వేల కోట్ల విలువైన గ్రానైట్, ఇనాం, ప్రైవేట్ భూములను చెరపట్టినట్టు ఆధారాలు లభిస్తున్నాయి. పవన విద్యుత్ ఒప్పందాల్లో 11,625 కోట్లు కొల్లగొట్టారు. అమరావతి బాండ్ల జారీ ముసుగులో చినబాబు, పెద బాబులు రెండు వేల కోట్ల పెట్టుబడులు బినామీ కంపెనీల ద్వారా పెట్టినట్టు ఆరోపణలొచ్చాయి.



నీరూ–చెట్టూ పథకంలో 24 వేల కోట్లను కైంకర్యం చేశారు. ప్రైవేట్ కంపెనీల నుంచి విద్యుత్ కొనుగోళ్ల కాంట్రాక్టుల్లో 4 వేల కోట్లు స్వాహా చేశారు. తాత్కాలిక సచివాలయ భవనం కాంట్రాక్టులో 800 కోట్ల కమిషన్ బాబుకు చేరినట్టు గుర్తించిన ఐటీ శాఖ ఆయనకు నోటీసుల మీద నోటీసులు జారీ చేసింది. అమరావతి హైటెన్షన్ విద్యుత్ లైన్ల మార్పిడిలో 380 కోట్లు, రాష్ట్రవ్యాప్తంగా ట్రాన్స్‌కో కాంట్రాక్టుల్లో 675 కోట్ల మూలవిరాట్టుకు ముడుపు కట్టినట్టు సమాచారం. జెన్‌కో థర్మల్ ప్రాజెక్టు టెండర్లలో 670 కోట్లు, మెడికల్ కిట్ల కొనుగోళ్లలో 1800 కోట్లు అవినీతి ఖాతాలో పడినట్టు రుజువులున్నాయి. ఇవి కొన్ని మాత్రమే! ఇక రాజధాని పేరు మీద తెరలేపిన అవినీతి ఒక అంతులేని అగాధం. దిగితే తప్ప దాని లోతు తెలియదు. బాబు జమానాలో దాదాపు ఆరు లక్షల కోట్ల మేరకు స్వాహాకార్యం జరిగినట్టు బలమైన ఆరోపణలున్నాయి. ఈ మొత్తంలో వాటాలు పొందిన వారిలో పెత్తందార్లు, ఉప పెత్తందార్లు చాలామందే ఉన్నారు.



జనతంత్రం

వర్ధెల్లి మురళి

జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదార్లు సాధికారత పేరుతో జైత్రయాత్రలు చేస్తుంటే మన పెత్తందారీ, పిల్ల పెత్తందారీ లబ్ధిదారులు చూస్తూ ఊరుకుంటారా? ఎంతమాత్రం ఊరుకోరు. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు అరెస్ట్ సందర్భాన్ని ఉపయోగించుకొని సాధికారత యాత్రలను మరుగుపరచడానికి శతవిధాలా ప్రయత్నించారు. నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. పార్టీ పేరుతోనూ, ఇతర సంఘాల పేరుతోనూ ఈ పిలుపులు ఇచ్చినప్పటికీ ఇందులో పాల్గొన్న వారిలో అత్యధికులు ఒకే ఒక్క సామాజిక వర్గం వారు. ఈ కార్యక్రమాల కోసం సోషల్ మీడియా వేదికగా జరిగిన సన్నాహాల్లో క్రియాశీలక పాత్ర పోషించిన వారి వివరాలను పరిశీలించినప్పుడు వెల్లడైన వాస్తవం ఇది. బాబు మెడికల్ బెయిల్‌పై విడుదలై విజయవాడ చేరుకున్న సందర్భంగా పబ్లిక్ షోను ఆర్గనైజ్ చేసిన వారిని పరిశీలించినప్పుడు కూడా ఇదే సంగతి తేటతెల్లమైంది. నలభయ్యేళ్ల చరిత్ర, అందులో ఇరవయ్యేళ్లు అధికారంలో ఉన్న పార్టీ చివరికి ఒక సామాజికవర్గంపైనా, పిడికెడు మంది ఇతరులపైనా ఆధారపడాల్సి రావడం ఒక విషాదం.

ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ బలాబలాల పొందిక ఒక స్పష్టమైన రూపాన్ని తీసుకున్నది. ఇప్పుడు మేకతోళ్లు కప్పుకున్న తోడేళ్లను మంద గుర్తించగలుగుతున్నది. ఐదేళ్ల పాలనలో ఆరు లక్షల కోట్ల ప్రజాధనాన్ని భోంచేసిన పెత్తందారీ శక్తులు ఒక పక్కన, నాలుగున్నర లక్షల కోట్లను పైసా వృథా కాకుండా ప్రజా సంక్షేమానికి తరలించిన ప్రజాశక్తులు పక్కన మోహరించాయి. అధికారానికి దూరమైనప్పటికీ ధనబలం కలిగిన పెత్తందారీ శక్తిని తక్కువ అంచనా వేయడానికి వీలు లేదు. ఇతర చిన్నాచితక రాజకీయ పార్టీలను అదుపులోకి తీసుకొని తనకు అనుకూలంగా తోలుబొమ్మలాటలాడించగల సామర్థ్యం పెత్తందారీ పార్టీకి ఉన్నది. మీడియా మీద ఉన్న గుత్తాధిపత్యంతో ప్రజాభిప్రాయాన్ని తనకు అనుకూలంగా 'ఉత్పత్తి' చేసుకోగల ప్రావీణ్యం దానికున్నది. వ్యవస్థలను నియంత్రించి చట్టానికీ, ధర్మానికీ తాను కోరుకున్న భాష్యం చెప్పగల నేర్పరితనం దాని సొంతం. రాబోయే యుద్ధంలో పేదవర్గాలు గెలుపొందాలంటే నిరంతర జాగరూకత ఒక్కటే మార్గం. రచ్చబండలపై రాజకీయ పార్టీల జమాఖర్చులను దండోరా వేయడమే శరణ్యం. ✧

కాంగ్రెస్ వెనుక అదృశ్య హస్తం!

కొన్ని సారూప్యతలు కాకతాళీయం కావచ్చు. కొన్ని కాకతాళీయంగా భ్రమింపజేసే ప్రణాళికలు కావచ్చు. 83 సంవత్సరాల వృద్ధుడైన విప్లవ కవి వరవరరావుకు కూడా హైదరాబాద్‌లో క్యాటరాక్ట్ ఆపరేషన్ చేసుకోవడానికి ముంబై ఎన్ఐఏ కోర్టు అనుమతి లభించింది. అయితే ఈ అనుమతి కోసం ఆయన గత ఏడాదిన్నర కాలంగా ప్రయత్నిస్తున్నారట! చంద్రబాబు కూడా క్యాటరాక్ట్ ఆపరేషన్ కోసం హైకోర్టు నుంచి మెడికల్ బెయిల్ సంపాదించిన సంగతి తెలిసిందే.

వరవరరావుకు చంద్రబాబు కంటే ఓ వారం రోజుల ముందే కోర్టు అనుమతి ఇచ్చింది. అయితే ఆయనకు ఆపరేషన్ కోసం ఒక వారం రోజులు మాత్రమే సమయమిచ్చారు. చంద్రబాబుకు ఆ హడావిడి లేదు. న్యాయస్థానం ఉదారంగానే సమయాన్నిచ్చింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ జారీ కావడానికి ఒక రోజు ముందే ఆయన హైదరాబాద్ చేరుకున్నారు. సరిగ్గా ఎన్నికల ప్రచారం ముగిసేరోజు దాకా ఆయనకు బెయిల్ గడువు వర్తిస్తుంది. భలే టైమింగ్! రాష్ట్ర విభజన తర్వాత కూడా తెలంగాణ వ్యవహారాల్లో బాబు ఆసక్తి చావలేదు. ఆయనకూ, ఆయనకు కావలసిన వారికీ అక్కడ విస్తారంగా ఆస్తులుండటం అందుకు కారణం కావచ్చు.

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల ఓట్లు కొనుగోలు చేయడానికి ప్రయత్నించి ఆయన దొరికిపోయిన సంగతి మనకు తెలిసిందే. అలా దొరక్కపోయి ఉన్నట్లయితే డబ్బులు వెదజల్లి ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి ప్రభుత్వాన్ని కూల్చేయాలని కుట్ర పన్నారట! ప్రభుత్వానికి ఉప్పందడంతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకోగలిగింది. హైదరాబాద్ మీద ఏపీకి పదేళ్లపాటు ఉన్న రాజధాని హక్కుల్ని వదులుకునేందుకు సిద్ధపడటంతో కేసీఆర్ ఈ కేసులో చంద్రబాబును వదిలేశారు. రెండోసారి అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్‌తో జట్టుకట్టి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించి భంగపడ్డారు. ఆయన ఆసక్తికి తగినట్టుగానే ఆయన ప్రస్తుత మెడికల్ బెయిల్ టైమింగ్ కూడా బాగా కుదిరింది.

బెయిల్ రావడానికి రెండు రోజుల ముందు తెలంగాణా టీడీపీ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్‌ను చంద్రబాబు ములాఖత్‌కు పిలిపించుకున్నారు. ఆ భేటీ తర్వాత జ్ఞానేశ్వర్ హైదరాబాద్‌కు వెళ్లి ప్రెస్‌మీట్ పెట్టి పార్టీకి రాజీనామా చేశారు. ఎన్నికల్లో పార్టీ పోటీ చేయకుండా టీడీపీ అభిమానుల ఓట్లు కాంగ్రెస్‌కు వేయించాలని చంద్రబాబు ఆయనకు చెప్పారట! ఈ వైఖరి నచ్చని జ్ఞానేశ్వర్ తీవ్ర విమర్శలు చేస్తూ పార్టీ నుంచి తప్పుకున్నారు. ఇదే సమయానికి తెలంగాణ కాంగ్రెస్ వైఖరిలో కూడా మార్పులు రావడం మొదలైంది.

రాయ్‌పూర్ తీర్మానం మేరకు బీసీలకు, మహిళలకు, యువతరానికి టిక్కెట్ల పంపిణీలో పెద్ద పీట వేయబోతున్నట్లు ఊదరగొట్టారు. బీసీలకు 34 సీట్లను కేటాయించబోతున్నట్టు రాష్ట్ర నాయకత్వం పలుమార్లు ప్రకటించింది. కానీ కేటాయింపు దగ్గరికొచ్చేసరికి మొండి చేయి చూపెట్టారు. ఏపీ రాజకీయాల్లో బీసీల తోకలు కత్తిరిస్తానని చంద్రబాబు హెచ్చరిస్తుంటారు. తెలంగాణా కాంగ్రెస్ వాళ్లు మాత్రం నిజంగానే బీసీల తోకలు కత్తిరించేశారు. ఇప్పటివరకు ప్రకటించిన 100 సీట్లలో 20 సీట్లు మాత్రమే బీసీలకు ప్రకటించారు. అందులో నాలుగు సీట్లు హైదరాబాద్ పాతబస్తీ లోనివి! డిపాజిట్లు కూడా వచ్చే అవకాశం లేని స్థానాలు. అంటే నికరంగా బీసీలకు 16 సీట్లను మాత్రమే కాంగ్రెస్ ఇచ్చినట్టు! ప్రకటించవలసిన సీట్లు 19. అవన్నీ బీసీలకు ఇస్తేనే కాంగ్రెస్ మాట నిలబెట్టుకున్నట్టు! కానీ విశ్వసనీయ సమాచారం ప్రకారం మరో నాలుగు కంటే ఎక్కువ సీట్లు బీసీలకు ఇచ్చే అవకాశం కనిపించడం లేదు.

బీఆర్ఎస్ పార్టీ దూరం పెట్టడంతో అలిగి ఆఫీసుల్లో కూర్చున్న కమ్యూనిస్టు ముత్తయిదువలను కాంగ్రెస్ వాళ్లు బొట్టు పెట్టి మరీ పిలుచుకొచ్చారు. కనీసం చెరో రెండు సీట్లను వాయనంగా ఇస్తామని చివరిదాకా నమ్మబలికారు. ఆఖరు నిమిషంలో చెరొకటే ఇస్తామని చెట్టెక్కడంతో అవమానంగా భావించిన సీపీఎం కాంగ్రెస్‌తో తెగదెంపులు ప్రకటించింది. సీపీఐ మాత్రం ఆ ఒక్కటి చాలనే నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. పార్టీలో దీర్ఘకాలంగా పని చేస్తున్న వారికీ, యువనేతలకూ టిక్కెట్ల పంపిణీలో చేయిచ్చినట్టు వార్తలు వచ్చాయి. వారికి బదులుగా దాదాపు 35 మంది పారాచూటర్లకు (అప్పుడే పార్టీలోకి వచ్చినవారు) టిక్కెట్లు కేటాయించారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుపు గుర్రాలనే రంగంలోకి దించాలనే నిర్ణయంతో రాయ్‌పూర్ డిక్లరేషన్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని కొందరు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే నిజమైతే పదేళ్లుగా అధికారంలో వుండి బాగా నునుపుదేలి ఉన్న బీఆర్ఎస్ గుర్రాలను ఈ కొత్త గుర్రాలు ఢీ కొట్టగలుగుతాయా? కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నట్టు వారికి అనుకూలమైన గాలి వీస్తున్నట్టయితే బలిసిన అభ్యర్థులు దేనికి? రాయ్‌పూర్ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండవచ్చు కదా! అభ్యర్థుల ఎంపికకు సంబంధించినంత వరకు కాంగ్రెస్ పార్టీ వివరణలు సంతృప్తికరంగా లేవు. వారి నిర్ణయాలను వారే తిరగదోడటం వెనుక ఇంకేదో బలమైన కారణం ఉన్నట్టు తోస్తున్నది. పోస్ట్ ఎలక్షన్ 'అవసరాలను' కూడా దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేస్తున్నట్టు అనుమానిస్తున్నారు. 1994 ఎన్నికలకు ముందు తెలుగుదేశం అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు–రామోజీ ద్వయం ఈ రకమైన వ్యూహాన్ని అమలుచేసింది. వెన్నుపోటు ఘట్టంలో ఈ వ్యూహం వారికి ఉపకరించింది.

> ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుపు గుర్రాలనే రంగంలోకి దించాలనే నిర్ణయంతో రాయ్‌పూర్ డిక్లరేషన్‌ను పక్కన పెట్టాల్సి వచ్చిందని కొందరు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అదే నిజమైతే పదేళ్లుగా అధికారంలో వుండి బాగా నునుపుదేలి ఉన్న బీఆర్ఎస్ గుర్రాలను ఈ కొత్త గుర్రాలు ఢీ కొట్టగలుగుతాయా? కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నట్టు వారికి అనుకూలమైన గాలి వీస్తున్నట్టయితే బలిసిన అభ్యర్థులు దేనికి? రాయ్‌పూర్ డిక్లరేషన్‌కు కట్టుబడి ఉండవచ్చు కదా! అభ్యర్థుల ఎంపికకు సంబంధించినంత వరకు కాంగ్రెస్ పార్టీ వివరణలు సంతృప్తికరంగా లేవు. వారి నిర్ణయాలను వారే తిరగదోడటం వెనుక ఇంకేదో బలమైన కారణం ఉన్నట్టు తోస్తున్నది. పోస్ట్ ఎలక్షన్ 'అవసరాలను' కూడా దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేస్తున్నట్టు అనుమానిస్తున్నారు. 1994 ఎన్నికలకు ముందు టీడీపీ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు – రామోజీ ద్వయం ఈ రకమైన వ్యూహాన్ని అమలు చేసింది. వెన్నుపోటు ఘట్టంలో ఈ వ్యూహం వారికి ఉపకరించింది.
>
> 'గెలుపు గుర్రాల' ఎంపికలో పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు సర్వేలను ప్రామాణికంగా తీసుకుంటున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పుకొంటున్నారు. రాయ్‌పూర్ డిక్లరేషన్ తయారు చేయడంలో కూడా సునీల్ పాత్ర ఉందనే ప్రచారం ఉన్నది. తన డిక్లరేషన్‌కు విరుద్ధంగా తానే అభ్యర్థులను ప్రతిపాదిస్తాడా? ఇంకేదైనా కారణం ఉన్నదా?



'గెలుపు గుర్రాల' ఎంపికలో పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కనుగోలు సర్వేలను ప్రామాణికంగా తీసుకుంటున్నామని కాంగ్రెస్ నేతలు చెప్పుకొంటున్నారు. రాయ్‌పూర్ డిక్లరేషన్ తయారు చేయడంలో కూడా సునీల్ పాత్ర ఉందనే ప్రచారం ఉన్నది. తన డిక్లరేషన్‌కు విరుద్ధంగా తానే అభ్యర్థులను ప్రతిపాదిస్తాడా? ఇంకేదైనా కారణం ఉన్నదా? సునీల్ కనుగోలు మనవాడే! బళ్లారిలో పుట్టి పెరిగిన తెలుగువాడు. ఆంధ్రరాష్ట్రంతో సామాజిక బంధాలు – బాంధవ్యాలు ఉన్నవాడేనని చెబుతారు. రాహుల్ 'భారత్ జోడో' యాత్ర రూపకల్పనలో కూడా ఆయన పాత్ర ఉన్నదట! తెలంగాణ ఎన్నికల తర్వాత ఏపీలో తెలుగుదేశం కూటమి తరఫున పనిచేయాలనే ఆలోచన కూడా ఉన్నదంటారు. ఇందులో నిజానిజాలు ఎట్లా ఉన్నా కాంగ్రెస్ పార్టీ తన మార్గదర్శకాలను తానే ఉల్లంఘించడం కోసం సునీల్ కనుగోలు పేరును వాడేసుకుంటున్నది.

చంద్రబాబు మెడికల్ బెయిల్‌పై విడుదలై హైదరాబాద్‌కు చేరుకున్న రోజున జూబ్లీహిల్స్‌లోని ఓ క్లబ్‌లో ఒక భారీ పార్టీ జరిగిందట! సినిమా రంగానికి, రాజకీయ రంగానికి చెందిన సుమారు 150 మంది బాబు అనుయాయులు ఈ పార్టీలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో తామంతా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అందులో చర్చ జరిగిందట! చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన కొందరు ఛోటా, బడా నేతలు 'సెటిలర్లందరూ ఈసారి కాంగ్రెస్‌కే ఓటేస్తార'ని బడాయి కబుర్లు చెప్పడం వింటున్నాము. వాస్తవం ఏమిటంటే ఆంధ్ర సెటిలర్లలో చంద్రబాబు సామాజిక వర్గం వారి జనాభా కేవలం ఇరవై శాతం మాత్రమే. మిగిలిన ఎనభై శాతం జనాభాలో అత్యధికులు ఈ వర్గం రాజకీయ అభిప్రాయాలకు పూర్తి విరుద్ధ అభిప్రాయాలతో ఉంటారు. కానీ సెటిలర్లందరి తరఫున వీరు చేస్తున్న ప్రకటనలు కాంగ్రెస్ పార్టీ కొంప ముంచే అవకాశాలే ఎక్కువ.

25 అసెంబ్లీ సీట్లున్న గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతంలో బీఆర్ఎస్ బాగా బలపడిందని జాతీయ సర్వే సంస్థలు చెబుతున్నాయి. సీఎస్‌డీఎస్‌కు చెందిన సంజయ్ కుమార్ 'ఇండియా టుడే' ఛానల్‌లో మాట్లాడుతూ మరోసారి తెలంగాణలో బీఆర్ఎస్ గెలవబోతున్నట్టు చెప్పారు. 'టైమ్స్ నౌ'లో నావికా కుమార్ కూడా తమ సర్వేలో అటువంటి ఫలితమే వచ్చిందని చెప్పారు. ఒక్క సీ–ఓటర్ మాత్రమే కాంగ్రెస్ పార్టీ విజయావకాశాలను అంచనా వేస్తున్నది. కానీ ఆ సంస్థ ట్రాక్ రికార్డు అంత గొప్పగా ఏమీ లేదు.

ప్రభుత్వ వ్యతిరేకత కొంత మేరకు కాంగ్రెస్ పార్టీకి ఉపకరిస్తున్న మాట యథార్థమే. కానీ విజయ తీరాలను చేరడానికి కాంగ్రెస్ అనేక అడ్డంకులను అధిగమించవలసి ఉన్నది. కాంగ్రెస్ పార్టీని అభిమానించే బీసీల్లో ఏర్పడిన అసంతృప్తిని తొలగించవలసి ఉన్నది. అంతర్గత కుమ్ములాటలను అధిగమించవలసి ఉన్నది. అన్నిటినీ మించి కాంగ్రెస్ గెలిస్తే సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలరన్న నమ్మకం ఓటర్లకు కలగాలి. అప్పుడు కూడా బీజేపీ ఓటు శాతం సింగిల్ డిజిట్‌కు పరిమితమైతేనే కాంగ్రెస్ బలమైన పోటీదారుగా రంగంలో ఉంటుంది. ఈలోగా బిడ్డను కనాల్సిన తెలంగాణ కాంగ్రెస్‌కు బదులుగా చంద్రబాబు వర్గం తానే పురిటి నొప్పులు పడతానంటే ఎటువంటి ప్రయోజనమూ ఉండదు.

vardhelli1959@gmail.com

వసుంధరా రాజె (మాజీ సీఎం)
రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ఓడిపోవడానికి ఎన్ని కారణాలైనా ఉండొచ్చు. గెలవడానికి మాత్రం రాజస్థాన్‌లో గత ముప్పై ఏళ్లుగా ఒకే ఒక కారణం ఉంటోంది. ఐదేళ్లకు మించి ఎవర్నీ సీఎంగా చూడాలని రాజస్థాన్ ఓటర్లు కోరుకోవడం లేదు!

1998లో గెహ్లోత్, 2003లో నేను; తిరిగి 2008లో గెహ్లోత్, 2013లో నేను. మళ్లీ 2018లో గెహ్లోత్, ఇప్పుడీ 2023లో... ఆర్డర్‌ని బట్టి చూస్తే నేను.

"రాజస్థాన్‌లో ఇదేం సంప్రదాయం అన్నారు అమిత్‌షా 2018లో బీజేపీ ఓడిపోయినప్పుడు. ఇప్పుడు ఆయన ఆ మాట అనకపోవచ్చు. సంప్రదాయం ప్రకారం ఈసారి గెలుపు టర్న్ బీజేపీది కాబట్టి.

శనివారం బాగా పొద్దు పోయాక మోదీజీ, అమిత్ షా, నేను, నడ్డాజీ, రాజ్‌నాథ్ సింగ్ వీడియో కాన్ఫరెన్స్‌లో కూర్చున్నాం.

"రాజస్థాన్‌లో ఈసారైనా సంప్రదాయం మారాలి" అన్నారు అమిత్‌షా! ఆ మాటకు ఉలిక్కిపడ్డాన్నేను. సంప్రదాయం మారిందంటే... కాంగ్రెస్ తర్వాత బీజేపీ రావల్సింది పోయి, సంప్రదాయానికి విరుద్ధంగా మళ్లీ కాంగ్రెస్సే వస్తుంది.

నేను మోదీజీ వైపు చూశాను. ఆయన ఎవరి వైపూ చూడటం లేదు!

"ఓటర్లు వాళ్ల ఇష్టానికి తీర్పులు ఇచ్చేస్తుంటే వాళ్లను మనం ఫాలో అవుతూ ఉండటం ఏంటి?!" అన్నారు అమిత్ షా!

అప్పుడు కూడా మోదీజీ మాట్లాడలేదు. మోదీజీ మాట్లాడకుండా అమిత్‌షా ఒక్కరే మాట్లాడుతున్నారంటే, అమిత్‌షా మాట్లాడుతున్నట్లు కాదు. మోదీజీనే మాట్లాడుతున్నట్లు! అందుకేనా రాజ్‌నాథ్, నడ్డాజీ కూడా మౌనంగా ఉండిపోయారు!!

"2018లో మనం ఎందుకు ఓడిపోయామో తెలుసా వసుంధరాజీ?! సంప్రదాయం ప్రకారం కాంగ్రెస్ గెలవబట్టి మనం ఓడిపోలేదు. మనం ఓడిపోబట్టి కాంగ్రెస్ గెలిచి సంప్రదాయం నిలిచింది. అందుకే ఈసారి మనం గెలవగానే సంప్రదాయాన్ని కూలగొట్టేయాలి.." అన్నారు అమిత్‌షా.

"అర్థం కాలేదు అమిత్‌జీ.." అన్నాను.

"ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీరు ప్రజల్లోకే వెళ్లలేదని ప్రచారం చేసి 2018లో కాంగ్రెస్ గెలిచింది వసుంధరాజీ.



ఇప్పుడు బీజేపీని గెలిపించడానికి మీ దగ్గరా అలాంటి అస్త్రం ఉండాలి..." అన్నారు అమిత్‌షా.

"అస్త్రం ఉంది అమిత్ జీ! రాజ్‌పుత్‌ల దగ్గరికి వెళ్లి 'నేను మీ కూతుర్ని' అంటాను. జాట్‌ల దగ్గరికి వెళ్లి 'నేను మీ కోడల్ని' అని చెబుతాను. గుజ్జర్‌ల దగ్గరకు వెళ్లి 'మీ అమ్మాయినే కదా మా అబ్బాయి చేసుకున్నాడు. నేను మీ వియ్యపురాలిని' అని గుర్తు చేస్తాను..." అన్నాను.

ఆ మాట మోదీజీకి నచ్చినట్లు లేదు!

"మీరేం చేయబోతున్నారన్నది అస్త్రం అవదు వసుంధరాజీ, వ్యూహం అవుతుంది. కాంగ్రెస్‌ను మీరేం చేయబోతున్నారన్నది అస్త్రం అవుతుంది.." అన్నారు మోదీజీ!

నడ్డాజీ, మోదీ వైపు చూస్తూ... "మూడో లిస్ట్ కూడా ఫైనల్ అయింది మోదీజీ. అశోక్ గెహ్లోత్ మీదకు మహేంద్ర సింగ్ రాథోడ్‌ని, సచిన్ పైలట్ మీదకు అజిత్ సింగ్ మెహతాను ఎక్కుపెడుతున్నాం.." అని చెప్పారు.

"మూడో లిస్టులో అందరూ మీరు చెప్పినవాళ్లే ఉన్నారు చూశారా వసుంధరాజీ. పైగా ఎనిమిది మంది మహిళలు కూడా ఉన్నారు. అందుకే అంటున్నా... ఈసారి సంప్రదాయాన్ని మార్చేద్దామని..." అన్నారు అమిత్‌షా నవ్వుతూ!

నాకు నవ్వు రాలేదు.

సంప్రదాయం ప్రకారం బీజేపీ గెలిచినా, సంప్రదాయం ప్రకారం నన్ను సీఎంని చేయకుండా ఉండేందుకు సంప్రదాయాన్ని తప్పించబోతున్నారా! కాంగ్రెస్ సీఎం గెహ్లోత్ మీదకు మహేంద్ర సింగ్ రాథోడ్‌ని పోటీకి దించడం అందుకేనా!

సీఎంని ఓడించిన వారే సీఎం అవడం బాగుంటుంది కదా వసుంధరాజీ అని అంటారా... ఎన్నికల ఫలితాలు వెల్లడవగానే!!

గ్రహం అనుగ్రహం శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు, ఆశ్వయుజ మాసం, **తిథి:** అష్టమి రా.3.17 వరకు, తదుపరి నవమి, **నక్షత్రం:** పుష్యమి ఉ.11.45 వరకు, తదుపరి ఆశ్లేష, **వర్జ్యం:** రా.1.51 నుండి 3.34 వరకు, **దుర్ముహూర్తం:** సా.3.54 నుండి 4.37వరకు, **అమృతఘడియలు:** లేవు. ; **రాహుకాలం:** సా.4.30 నుంచి 6.00 వరకు, **యమగండం:** ప.12.00 నుంచి 1.30 వరకు, **సూర్యోదయం:** 6.04, **సూర్యాస్తమయం:** 5.25.

విజయనగరం జిల్లా శృంగవరపుకోటలో సాధికార యాత్ర సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం



శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో జరిగిన యాత్రకు హాజరైన జనవాహినిలో ఓ భాగం



సామాజిక ప్రభంజనం

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి సంకేతంగా విజయవంతంగా సామాజిక సాధికార యాత్రలు

దేశంలో ఎక్కడా జరగని సామాజిక సాధికారత సాధించిన సీఎం జగన్

- రాష్ట్రంలో సామాజిక న్యాయాన్ని నిజం చేసిన ముఖ్యమంత్రి
- కళ్లముందు కదలాడుతున్న అభివృద్ధి
- బడుగుల సాధికారత, అభివృద్ధిని యాత్రల ద్వారా వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ
- 19 నియోజకవర్గాల్లో యాత్ర పూర్తి

మరిన్ని వివరాలకు ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

- యాత్రలకు పోటెత్తుతున్న ప్రజలు.. సీఎం జగన్‌కు జేజేలు
- మళ్లీ జగనే రావాలి – జగనే కావాలి అంటూ నినాదాల హోరు
- సామాజిక న్యాయం జరిగింది ఇప్పుడేనంటూ నినదిస్తున్న జనం

సీఎం వైఎస్ జగన్ చర్యలతో రాష్ట్రంలో సాకారమైన సామాజిక సాధికారతను వివరించేందుకు వైఎస్సార్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలకు జనం పోటెత్తుతున్నారు. సాధికారత ఫలితాలను ప్రతిబింబిస్తున్నారు. గత నెల 26న ప్రారంభమైన సామాజిక సాధికార యాత్రలు ఇప్పటివరకు 3 ప్రాంతాల్లో 19 నియోజకవర్గాల్లో విజయవంతంగా సాగాయి. వీటికి వస్తున్న అశేష జనం సామాజిక విప్లవ సారథి సీఎం జగన్‌కు జేజేలు పలుకుతున్నారు. 'మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్తు, జగనే కావాలి - జగనే రావాలి' అంటూ నినదిస్తున్నారు. యాత్రలో భాగంగా పలు చోట్ల బైక్, కారు ర్యాలీలు, పాదయాత్రలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో యాత్ర ముగింపు సందర్భంగా నిర్వహిస్తోన్న సభలకు పెద్ద ఎత్తున ప్రజలు కదలివస్తుండటంతో సభా ప్రాంగణాలు జనసంద్రాలుగా మారుతున్నాయి.

రామోజీరావుపై విచారణ సాగేలా చూడండి

హైకోర్టు ఆదేశాలపై స్టే ఇవ్వండి
సుప్రీంకోర్టును ఆశ్రయించిన యూరిరెడ్డి



సాక్షి, న్యూఢిల్లీ: మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ షేర్ల బదిలీలో అవకతవకలు జరిగాయంటూ ఇటీవల వెల్లడించిన గాదిరెడ్డి యూరిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. చెరుకూరి రామోజీ రావు, చెరుకూరి శైలజలపై సీఐడీ విచారణ కొనసాగేలా ఆదేశాలు ఇవ్వాలని యూరిరెడ్డి తరపు అడ్వొకేట్ ఆన్ రికార్డ్స్ డి.శివరామిరెడ్డి ఎస్‌ఎల్‌పీ దాఖలు చేశారు. దర్యాప్తు అధికారులను అడ్డుకొనే యత్నాలు నిరోధించాలని, న్యాయం చేయాలని యూరిరెడ్డి పిటిషన్‌లో కోరారు. రామోజీరావు, శైలజలపై ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నం.17/2023ను కొట్టివేయాలని ఏపీ హైకోర్టులో వేర్వేరు పిటిషన్లు దాఖలయ్యాయి. పిటిషన్లు విచారించిన హైకోర్టు సింగిల్ బెంచ్ విచారణను ఎనిమిది వారాలపాటు నిలిపివేస్తూ అక్టోబర్ 18న ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఆదేశాలు సవాల్ చేస్తూ హైకోర్టు ఉత్తర్వులపై స్టే ఇవ్వాలంటూ యూరిరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

కులగణన నిర్ణయం చరిత్రాత్మకం: కృష్ణయ్య



సాక్షి, అమరావతి: కులాల వారీగా జనాభా లెక్కలు తీయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమైనదని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కొనియాడారు. కులగణనను ఆమోదిస్తూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తంచేసిన ఆయన శనివారం 'సాక్షి'తో మాట్లాడారు. ఈ విషయంలో ముందడుగు వేసిన సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద వర్గాల పక్షపాతి అని రుజువైందన్నారు. వాస్తవానికి దేశంలో బీసీ ముఖ్యమంత్రులు ఉన్న ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, కర్ణాటక ప్రభుత్వాలు సైతం కుల గణనకు సానుకూలంగా స్పందించలేదన్నారు. కుల గణన నిర్ణయంతో సీఎం జగన్ ఒక రాజకీయ నేత మాత్రమే కాక.. గొప్ప సంఘ సంస్కర్త అని తేటతెల్లమైందని ఆయన ప్రశంసించారు.

బాబుకు మేలు చేయడమే మీ ఎజెండా

పురందేశ్వరిపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి ధ్వజం



సాక్షి, అమరావతి/గాంధీనగర్(విజయవాడసెంట్రల్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా దగ్గుబాటి పురందేశ్వరి బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో పార్టీ బలోపేతం కోసం ఒక్క కార్యక్రమమైనా చేపట్టకపోగా, సొంత ప్రయోజనాల కోసం పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏపీ సుబ్బారెడ్డి మండిపడ్డారు. శనివారం ఆయన విజయవాడలోని ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటిదాకా పని చేసిన వారంతా రాష్ట్రంలో పార్టీని అంతో ఇంతో బలోపేతం చేసేందుకు ప్రయత్నించారన్నారు. కానీ, పురందేశ్వరి మాత్రం పార్టీని నామరూపాల్లేకుండా చేయడానికి కంకణం కట్టుకున్నారని విమర్శించారు. 'బీజేపీని అభివృద్ధి చేయడం కంటే టీడీపీ తో పొత్తు పెట్టుకోవడానికి పాకులాడుతున్నారు. పొత్తులో భాగంగా ఒక్క ఎంపీ సీటు అయినా తీసుకుని అందులో పోటీ చేసి గెలిచి, ఏపీ కోటాలో కేంద్ర మంత్రి అయిపోదామన్నదే మీ తాపత్రయం. జనసేన పార్టీని ఉద్దేశ పూర్వకంగా టీడీపీ వైపు మళ్లించింది మీరు కాదా? టీడీపీతో పొత్తు లేకపోతే బీజేపీని వీడి, టీడీపీలో చేరేందుకు ప్లాన్ సిద్ధం చేసుకున్నది నిజం కాదా? కాదని ప్రమాణం చేయగలరా?' అని ఆయన నిలదీశారు.

మీరు తప్పుకుంటేనే బీజేపీకి మేలు

రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉంటూ కులతత్వంతో ఏపీ బీజేపీని పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టిస్తున్నారని సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. బీజేపీలో కార్యకర్తల మధ్య కులాల ప్రాధాన్యత ఎప్పుడూ ఉండేది కాదని, ఇప్పుడు పురందేశ్వరి 40% పదవులు ఆమె సొంత సామాజికవర్గం వారికి కట్టబెట్టారన్నారు. తద్వారా రాష్ట్ర బీజేపీలో కులాల చిచ్చు రేపారని ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వలాభం కోసం పార్టీలు మార్చే వారికి పెద్దపీట వేసి, పార్టీని నాశనం చేస్తున్నారని నిప్పులు చెరిగారు. 'చంద్రబాబు అరెస్టు అయితే తెలుగుదేశం కార్యకర్తల కంటే ముందే పురందేశ్వరి ఖండించిన మాట వాస్తవం కాదా? టీడీపీ బలహీనపడుతున్న సమయంలో బీజేపీని బలోపేతం చేసుకోవాల్సింది పోయి.. టీడీపీని ఎలా కాపాడుకోవాలో కుటుంబ సభ్యులతో మీటింగ్ పెట్టడం నిజం కాదా? ఏపీలో ఇసుక స్కామ్ అంటూ హడావుడి చేసి.. జేపీ సంస్థ నుంచి ఆర్థిక ప్రయోజనాలు పొంది సైలెంట్ అయ్యారన్నది నిజం కాదా? మీరు, మీ కుటుంబ సభ్యులు మద్యం కంపెనీలతో బేరాలాడుతున్న మాట నిజమా.. కాదా?' అని సుబ్బారెడ్డి మండిపడ్డారు. 'మీరు పని చేస్తున్నది మీ ఆస్తులను పెంచుకోవడానికి, మీ మరిది చంద్రబాబు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికేనని స్పష్టమవుతోంది. రాష్ట్ర పార్టీ అధ్యక్ష స్థానం నుంచి మీరు తప్పుకుంటేనే బీజేపీకి మేలు జరుగుతుంది' అని పేర్కొన్నారు.

విజయసాయిరెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయండి

సుప్రీంకోర్టు సీజేకు పురందేశ్వరి లేఖ

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి బెయిల్‌ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి లేఖ రాశారు. విలేకరుల సమావేశాల్లో విజయసాయిరెడ్డి తనను బెదిరిస్తూ మాట్లాడిన మాటలను బెయిల్ షరతుల ఉల్లంఘనగా పరిగణించాలని కోరారు. ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, విజయసాయిరెడ్డి లాంటి వ్యక్తులు పదేళ్లుగా బెయిల్‌పై ఉంటూ ప్రస్తుతం ఉన్నత పదవుల్లో కొనసాగుతుండడంపై పలువురు భయపడుతూ తనకు మౌఖికంగా ఫిర్యాదు చేశారని తెలిపారు. తక్షణమే వీరి బెయిల్‌ను రద్దు చేయాలని సుప్రీంకోర్టు సీజేను కోరారు.

పురందేశ్వరి బీజేపీలో ఉన్నట్టులేదు

- పురందేశ్వరి టీడీపీలో ఉండి చంద్రబాబుతో కలిసి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారు: నాని



సాక్షి, అమరావతి: పురందేశ్వరి తీరు చూస్తే ఆమె బీజేపీలో ఉన్నట్లు అనిపించడంలేదని, కాంగ్రెస్ పార్టీలోనో టీడీపీలోనో ఉన్నట్లు ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) వ్యాఖ్యానించారు. ఆమె లేఖలకు ఇక్కడ అదిరేవారు, బెదిరేవారు ఎవరూ లేరని శనివారం ఒక ప్రకటనలో తేల్చి చెప్పారు. 'వైఎస్ చనిపోయాక ఆ బాధ తట్టుకోలేక చనిపోయిన వారి కుటుంబాల పరామర్శకు కాంగ్రెస్ అధిష్ఠానం వద్దన్నా కొడుకుగా తన ధర్మం నెరవేరుస్తానని వైఎస్ జగన్ ఓదార్పు యాత్ర చేపట్టారు. దీంతో రాజకీయ కక్ష సాధింపుగా కాంగ్రెస్, టీడీపీ కలిసి వైఎస్ జగన్, వి. విజయసాయిరెడ్డి మీద కేసులు పెట్టాయి. ఈ కేసుల్ని ఈరోజు కాకపోతే రేపు ఏ న్యాయస్థానం అయినా రాజకీయ కేసులే తప్ప, ఎలాంటి అధికార దుర్వినియోగం, అవినీతి జరగలేదని నిర్ధారిస్తాయి. కాబట్టి ఇలా చార్జిషీట్ల నంబర్లు వేసి లేఖలతో హడావుడి చేసినంత మాత్రాన భయపడే వాళ్లెవరూ లేరు. ముందుగా ఆమె ఏ పార్టీలో ఉందో తేల్చాలి. తెలంగాణ ఎన్నికల్లో టీడీపీ కాంగ్రెస్‌కు మద్దతిస్తోందని చంద్రబాబు స్పష్టంగా చెప్పినందువల్లే బయటకు వస్తున్నట్లు టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ చెప్పారు. దీని అర్థం కాంగ్రెస్ వెనుక ఉన్నది చంద్రబాబేనన్నది సుస్పష్టం. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌తో పోరాడుతున్న బీజేపీకి కాకుండా, పురందేశ్వరి టీడీపీకి మద్దతిస్తున్నారు. టీడీపీ అంటే కాంగ్రెసే కదా? ఇప్పుడు పురందేశ్వరి కాంగ్రెస్‌లో ఉన్నట్టా లేక టీడీపీలో ఉన్నట్టా? లేక బీజేపీలో ఉన్నట్టా అన్నది బీజేపీ వారే అర్థం చేసుకోవాలి' అని నాని చెప్పారు. 'పురందేశ్వరి గతంలో టీడీపీలో ఉండి చంద్రబాబుతో కలిసి ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచారు. కాంగ్రెస్‌లో చేరి కేంద్ర మంత్రి పదవి అనుభవించి, ఆ పార్టీ ఓడిపోయాక బయటకు వచ్చేశారు. తర్వాత బీజేపీలో చేరారు. అదీ.. బాబు ఆదేశాల మేరకు, ఆయన ప్రయోజనాల కోసమే. అంటే.. ఆమెకు అసలు రాజకీయ విలువలు ఉన్నాయా? లేవా? కాంగ్రెస్‌లో ఉన్న రేణుకా చౌదరి, బీజేపీలో ఉన్న పురందేశ్వరి ఇద్దరూ చంద్రబాబు ప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారు' అని పేర్కొన్నారు.

రాష్ట్రీయం

'భూములన్నీ గుప్పిట్లో పెట్టుకునేందుకే ధరణి'



పంజగుట్ట (హైదరాబాద్): ధరణి వల్ల ఎన్నో సమస్యలు వచ్చినప్పటికీ ప్రభుత్వం వాటిని పరిష్కరించలేకపోయిందని తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరాం అన్నారు. లీగల్ ఎంపవర్‌మెంట్, అసిస్టెన్స్ ఫర్ ఫార్మర్ సొసైటీ (లీఫ్స్) ఆధ్వర్యంలో శనివారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో 'భూమి ఎజెండా–తెలంగాణ ఎన్నికలు–ప్రజల ఆకాంక్ష' అనే అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించారు. కోదండరాం మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని భూముల రికార్డులు తన చేతుల్లో పెట్టుకునేందుకే ముఖ్యమంత్రి ధరణి తీసుకొచ్చారని ఆరోపించారు. ధరణిలో ఏదైనా సమస్య వస్తే తహసీల్దార్, కలెక్టర్ కూడా ఏం చేయలేరని, అందులో కొత్తవి 46, పాతవి 76 సమస్యలున్నాయని తెలిపారు. పేరు తప్పుపడితే కూడా మార్చుకునే అవకాశం లేకపోవడం దుర్మార్గమన్నారు. ధరణి వల్ల 50 నుంచి 60 ఆత్మహత్యలు జరిగినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎవరూ ధరణిని పూర్తిగా తొలగించరని, దానికి మెరుగులు దిద్దే కొత్త వ్యవస్థను తీసుకొస్తామని కోదండరాం చెప్పారు. కిసాన్ కాంగ్రెస్ నేత కోదండరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే అప్పటి పటేల్, పటావ్రీ వ్యవస్థనే నయం అనిపిస్తోందన్నారు.

కాంగ్రెస్ గెలిస్తే వచ్చేది ప్రజాప్రభుత్వమే: మల్లు రవి



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ గెలిస్తే రాష్ట్రంలో దళారీ ప్రభుత్వం వస్తుందని సీఎం కేసీఆర్ అనడాన్ని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ మల్లు రవి తప్పుపట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిస్తే వచ్చేది ప్రజాప్రభుత్వమేనని, గ్రామస్థాయిలోని వార్డు మెంబర్ నుంచి ప్రజాప్రతినిధులందరి పరిపాలన పునరుద్ధరణ అవుతుందని చెప్పారు. శనివారం ఇక్కడి గాంధీభవన్‌లో మల్లు రవి విలేకరులతో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్, టీడీపీ ముఖ్యమంత్రులు ఉదయమే ప్రజలకు అందుబాటులో ఉండేవారని, గడచిన పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రజలకు అందుబాటులో లేరని, ఆయన సెక్రటేరియట్‌కు రారని, సామాన్యుల మాట అటుంచితే ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా ఆయన్ను కలిసే అవకాశం లేదని విమర్శించారు. ఎమ్మెల్యేలు, మంత్రులను దిష్టిబొమ్మలుగా పెట్టి కేసీఆర్ పాలన సాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. కోదండరాంతో పాటు షర్మిల, లోక్‌సత్తా పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపాయని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70–80 స్థానాల్లో విజయం సాధిస్తుందని, ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు కావాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన చెప్పారు.

ఆ ఒక్కటే చాలు!

- కాంగ్రెస్‌తో పొత్తు దాదాపు ఖరారు చేసుకున్న సీపీఐ
- కొత్తగూడెం నుంచి పోటీకి సుముఖత, ఒక ఎమ్మెల్సీకి గ్రీన్‌సిగ్నల్
- ఇంకా అధికారికంగా వెల్లడించని కాంగ్రెస్ పార్టీ
- నేడు అభ్యర్థులను, మేనిఫెస్టోను ప్రకటించనున్న సీపీఎం



సాక్షి, హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీతో వామపక్ష పార్టీల పొత్తుల వ్యవహారం ఇప్పటికీ గందరగోళంగానే ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఐక్యంగా పోటీ చేయాలనే ఆలోచనతో కమ్యూనిస్టులు కొంత కాలంగా కాంగ్రెస్ పార్టీతో మంతనాలు సాగిస్తున్న సంగతి తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ స్పష్టత ఇవ్వనికారణంగా ఒంటరి పోరుకు సీపీఎం సిద్ధం కాగా, పొత్తు పెట్టుకుని పోరులో నిలవాలని సీపీఐ సంప్రదింపుల ప్రక్రియను కొనసాగిస్తూనే ఉంది. ఈ క్రమంలో సీపీఐకి ఒక చోట పోటీతో పాటు ఒక ఎమ్మెల్సీ అవకాశం కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ తాజాగా అంగీకరించినట్లు తెలిసింది. ఈ అంశంపై సీపీఐ సైతం సుముఖత వ్యక్తం చేసి పొత్తుతో ముందుకు సాగనున్నట్టు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిని బరిలోకి దింపేందుకు దాదాపు నిర్ణయించుకున్నట్లు సమాచారం. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం పొత్తు అంశం, సీటు కేటాయింపు పట్ల ఇప్పటికీ అధికారికంగా ప్రకటన చేయలేదు

ఎంబీ భవన్‌లో కామ్రేడ్ల మంతనాలు

ఒక చోట పోటీ, ఒక ఎమ్మెల్సీ నిబంధనకు ఆమోదయోగ్యంగా ఉన్నట్లు సీపీఐ నాయకులు చెబుతున్నారు. ఇందులో భాగంగా సీపీఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో పాటు సీనియర్ నాయకులు చాడ వెంకట్‌రెడ్డి తదితరులు శనివారం ఎంబీ భవన్‌లో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేనితో పాటు సీనియర్ నేతలతో మంతనాలు సాగించినట్లు తెలిసింది.

సీపీఎం తగ్గేదేలే?

ఈ సందర్భంగా సీపీఎంతో కూడా పొత్తును సాగించేందుకు కాంగ్రెస్ పార్టీ సమ్మతి తెలిపిందనే అంశాన్ని సీపీఐ నేతలు ప్రస్తావించారు. అయితే ఇంతకు ముందు అనుకున్న విధంగా రెండు సీట్లలో పోటీ, ఎమ్మెల్సీ అవకాశానికే కట్టుబడి ఉన్నామని, ఒక సీటు, ఒక ఎమ్మెల్సీ ప్రతిపాదనకు ఆమోదించే ప్రసక్తే లేదని సీపీఎం నేతలు తేల్చిచెప్పినట్లు సమాచారం. కాగా రాష్ట్రవ్యాప్తంగా 17కిపైగా స్థానాల్లో సీపీఎం పోటీ చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆయా నియోజకవర్గాల పేర్లను కూడా ప్రకటించగా.. ఆదివారం నాడు అభ్యర్థుల పేర్లను వెల్లడించనుంది. అదేవిధంగా పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను సైతం విడుదల చేస్తామని సీపీఎం వర్గాలు చెబుతున్నాయి.

'కాళేశ్వరం నిర్మాణమంతా అవినీతిమయం'



ముదిగొండ: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణమంతా అవినీతిమయంగా మారిందని, రూ.లక్షల కోట్లు గోదావరిలో కలిపేశారని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క విమర్శించారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం దనియాలగూడెంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం రీడిజైన్ పేరుతో రూ.1.25 లక్షల కోట్లకు వ్యయాన్ని పెంచి, దాన్ని అద్భుతంగా చూపించిందని, ఇంత చేసినా ఒక్క ఎకరానికి కూడా నీరు రాలేదని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు డబ్బులు దోచి పెట్టేందుకే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన ప్రాణహిత, చేవెళ్ల, డాక్టర్ అంబేడ్కర్ సుజల స్రవంతి ప్రాజెక్టు మాత్రమే సరైందని, దానిని అలాగే కొనసాగిస్తే రాష్ట్రానికి మేలు జరిగేదని అభిప్రాయపడ్డారు. మేడిగడ్డ బ్యారేజీలో పియర్లు కుంగిపోవడం అత్యంత ప్రమాదకరంగా మారిందని ధ్వజమెత్తారు. మేడిగడ్డలో జరిగిన అక్రమాలు, అవినీతిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో పాటు దానిని నిర్మించిన కాంట్రాక్టు సంస్థ కూడా బాధ్యత వహించాలని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండూ కలిసి తెలంగాణ సంపదను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వ తప్పిదాలపై కేంద్రం చర్యలు తీసుకోవడం లేదన్నారు.

అవి రాజకీయ దాడులే!

- ఐటీ దాడులపై కేఎల్ఆర్



సాక్షి, రంగారెడ్డి జిల్లా: 'అవి ఆదాయపన్ను శాఖ (ఐటీ) రైడ్స్ కాదు.. రాజకీయ దాడులు. ఎన్నికల్లో ఓటమికి భయపడే అధికార బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సబితా ఇంద్రారెడ్డి బీజేపీతో కలిసి మా ఇళ్లపై దాడులు చేయించారు. 48 గంటలు నిర్బంధించి, సోదాలు జరిపించారు.'అని మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆరోపించారు. ''అయినా అధికారులు మా వద్ద ఏం పట్టుకోలేకపోయారు. నా వ్యాపారాలన్నీ పారదర్శకమే. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులకు కనీస డిపాజిట్ కూడా దక్కనివ్వం''అని తేల్చి చెప్పారు. రెండు రోజుల ఐటీ దాడుల అనంతరం శనివారం ఆయన 'సాక్షి ప్రతినిధి'తో మాట్లాడారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎన్నో భూదందాలు, అక్రమాలకు పాల్పడినా ఐటీ దాడులు చేయలేదని, తాను నిజాయితీ గల అభ్యర్థి కావడం వల్లే ఐటీ దాడులు చేశారని పేర్కొన్నారు.

ఓ విధంగా దాడుల వల్ల నాకు మంచే జరిగింది

''ఈ దాడులు నాకు మంచే చేశాయి. పైసా ఖర్చు లేకుండా తక్కువ కాలంలో నన్ను ప్రజల్లోకి తీసుకెళ్లాయి. రెండు రోజుల పాటు ఇంటింటా తిరిగినా రాని ప్రచారం కేవలం ఈ దాడులతో వచ్చింది. ఇందుకు ఐటీశాఖ అధికారులకు నేను కృతజ్ఞతలు చెబుతున్నా.''అని లక్ష్మారెడ్డి వ్యాఖ్యానించారు. ''మంత్రి సబిత కాంగ్రెస్‌లో గెలిచి, ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరి నమ్మి ఓట్లేసిన ప్రజలను మోసం చేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎన్నికల్లో ఆమెను కచ్చితంగా ఓడించి తీరుతా... సేవకుడిగా ప్రజల్లో నాకు మంచి గుర్తింపు ఉంది. ఆ గుర్తింపే నన్ను ఎన్నికల్లో గెలిపిస్తుంది.''అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాళేశ్వరాన్ని పక్కదోవ పట్టించేందుకు కేటీఆర్ యత్నం

- డీకే శివకుమార్ ఎలాంటి లేఖ రాయలేదు
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్

సాక్షి, హైదరాబాద్: ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీని నిందలపాలు చేయడమే పనిగా పెట్టుకున్న మంత్రి కేటీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు అంశాన్ని పక్కదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డి.కె.శివకుమార్ లెటర్‌హెడ్‌ను ట్యాంపర్ చేసి మార్ఫింగ్ చేసి ఫేక్ వార్తలను ప్రచారంలో పెడుతున్నారని శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. శివకుమార్ ఏదో కంపెనీకి లేఖ రాశారన్న వార్తలపై తాము నేరుగా ఆయనతోనే మాట్లాడామని, ఆయన లెటర్‌హెడ్ ట్యాంపర్ చేసినందుకు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైందని వెల్లడించారు. శివకుమార్ ఎలాంటి లేఖ రాయలేదని కిరణ్‌రెడ్డి స్పష్టంచేశారు.

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే..: కోమటిరెడ్డి



నల్లగొండ: బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని వారి మధ్య నిజంగా స్నేహం లేకపోతే మేడిగడ్డ ప్రాజెక్టుపై వెంటనే సీబీఐ విచారణ జరిపించాలని నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం నల్లగొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. బీజేపీకి ఓటేసినా, ఎంఐఎంకు ఓటేసినా బీఆర్ఎస్‌కు వేసినట్లేనని తెలిపారు. బీఆర్ఎస్‌కు ఓటమి భయం పట్టుకుందని అందుకే కాంగ్రెస్ నేతల ఇళ్లపైన ఐటీ దాడులు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్‌లో మోటారు సైకిల్ లేని ఎమ్మెల్యే, బస్సు (చార్జీ) లేని జగదీశ్‌రెడ్డి వేల కోట్లు సంపాదించారని, వారిపై ఎందుకు ఐటీ దాడులు చేయడం లేదని కోమటిరెడ్డి ప్రశ్నించారు. ముస్లిం సోదరులు కూడా బీఆర్ఎస్‌కు ఓటేయవద్దని కోరారు. రిటైర్డ్ అధికారులతో, తానే ఇంజనీరు అంటూ కేసీఆర్ ప్రాజెక్టులు కట్టించారని, ప్రాజెక్టులో నాణ్యత లేదని కాంగ్రెస్ పార్టీ ఆనాడు చెప్పిన మాట నిజమైందని తెలిపారు. మిగిలిన ప్రాజెక్టులు కూడా వరదలొస్తే కొట్టుకుపోతాయని చెప్పారు. ప్రభుత్వం దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేస్తోందని కోమటిరెడ్డి ఆరోపించారు. నియంత పాలన నుంచి తెలంగాణను కాపాడుకోవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మరో 25 మందితో బీఎస్పీ మూడో జాబితా

- ఇప్పటి వరకు 88 మంది అభ్యర్థులను ప్రకటించిన బీఎస్పీ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్



సాక్షి, హైదరాబాద్: బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) మూడో విడత అభ్యర్థుల జాబితాను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ శనివారం ప్రకటించారు. 25 మందితో కూడిన ఈ జాబితాతో ఇప్పటి వరకు బీఎస్పీ ప్రకటించిన అభ్యర్థుల సంఖ్య 88కు చేరింది. ప్రజల మధ్యన ఉండే వారినే బీఎస్పీ అభ్యర్థులుగా నిర్ణయించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. సిర్పూర్ నియోజకవర్గంలో తాను పోటీ చేస్తున్నానని, సిర్పూర్‌ను ఆంధ్ర వలస దారుని పాలన నుంచి విముక్తి కల్పించడమే తన ధ్యేయమన్నారు. 10న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు చెప్పారు.

కేసీఆర్‌ను పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి

2018 శాసనసభ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి శాసనసభ్యుడిగా పోటీ చేసిన సీఎం కేసీఆర్ అఫిడవిట్‌లో తన ఆస్తుల వివరాలను వెల్లడించలేదని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆర్టీఐ కింద గజ్వేల్ ఆర్డీవో నుంచి తాము తీసుకున్న వివరాల్లో కేసీఆర్ ఆస్తుల వివరాలు లేవని తెలిపారు. ఆస్తుల వివరాలు వెల్లడించని నామినేషన్‌ను ఆమోదించిన అప్పటి రిటర్నింగ్ అధికారిపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని అపహాస్యం చేసిన కేసీఆర్‌ను మళ్లీ పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్‌కు లేఖ రాస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలపై తాము మొదటి నుంచీ హెచ్చరిస్తున్నామనీ, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టుల భద్రతపై కూడా తమకు అనుమానాలున్నాయని, జనావాసాల మధ్య కట్టిన ఈ ప్రాజెక్టులకు ఏమైనా జరిగితే భారీగా ఆస్తి, ప్రాణ నష్టాలు తప్పవని ప్రవీణ్‌కుమార్ హెచ్చరించారు.

కాళేశ్వరంపై వెంటనే దర్యాప్తు కమిషన్ వేయండి: షర్మిల



సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై వెంటనే దర్యాప్తు కమిషన్‌ను వేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంపై ఆమె విరుచుకుపడ్డారు. శనివారం ఎక్స్(ట్విట్టర్) వేదికగా 'పేరు గొప్ప ఊరు దిబ్బ'లెక్కుంది దొరగారి కమీషన్ల కాళేశ్వరం దుస్థితి అని అన్నారు. నా రక్తం, నా చెమట అని కల్లబొల్లి మాటలు చెప్పి.. కట్టింది ప్రాజెక్టు కాదు పేక మేడ అని అన్నారు. తెలంగాణ ప్రజల సంపద రూ.1.27 లక్షల కోట్లు ఎందుకు ఖర్చు పెట్టినట్లు.. ఏం ఉద్ధరించినట్లు అని నిలదీశారు. వంద ఏళ్లు చెక్కు చెదరకుండా ఉండాల్సిన బ్యారేజీ.. కట్టిన నాలుగేళ్లకే ముక్కలైన ఘనత కేసీఆర్‌కే దక్కిందంటూ ఎద్దేవా చేశారు. లోపాలు కళ్లముందు కొట్టొచ్చినట్లు కనపడుతుంటే, బీటలు, నెర్రెలు రావడం సహజమని అంటున్నారని మండిపడ్డారు. తిన్నదంతా కక్కించే దాకా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

క్లుప్తంగా...

పేదరికమొకటే కులమన్నపుడు.. ఓబీసీనని ఎలా చెప్పుకుంటారు?

ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విసుర్లు

జగదల్‌పూర్: దేశంలో పేదరికం ఒక్కటే కులమన్న ప్రధాని నరేంద్ర మోదీ మళ్లీ తాను ఇతర వెనుకబడిన వర్గానికి (ఓబీసీ) చెందిన వాడినని ఎలా చెప్పుకుంటారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ నిలదీశారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పూర్‌లో శనివారం రాహుల్ ఎన్నికల సభలో ప్రసంగించారు. గిరిజనులను 'ఆదివాసీ'లకు బదులుగా వనవాసీలని సంబోధిస్తూ బీజేపీ వారిని అవమానిస్తోందని అన్నారు. 'బీజేపీ నాయకులు ఆదివాసీలను వనవాసీలు అనే పేరుతో పిలుస్తున్నారు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్‌లు ఈ వనవాసీ పదాన్ని పరిచయం చేశాయి. ఈ రెండింటి మధ్య చాలా తేడా ఉంది. మధ్యప్రదేశ్‌లో ఓ బీజేపీ నాయకుడు గిరిజన యువకుడిపై మూత్రం పోశాడు. దీన్ని వీడియో తీసి వైరల్ చేశారు. ఇదీ బీజేపీ ఆలోచనాధోరణి. అడవుల్లో జంతువుల్లా మిమ్మల్ని వారు చూస్తారు' అని రాహుల్ పేర్కొన్నారు. ఆదివాసీలే దేశానికి అసలు సిసలైన యజమానులు. అందుకే బీజేపీ ఈ పదాన్ని వాడదు. ఆదివాసీలని సంభోదిస్తే... మీ భూమి, నీళ్లు, అడవులను మీకు ఇచ్చేయాల్సి వస్తుందని బీజేపీ భయమని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ధ్వజమెత్తారు.

ఛత్తీస్‌గఢ్ చిన్నారికి ప్రధాని మోదీ లేఖ

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ తన చిత్రం గీసిన చిన్నారికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రత్యేకంగా లేఖ రాశారు. గురువారం ప్రధాని మోదీ ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్‌లో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఆకాంక్ష అనే చిన్నారి తన చిత్రం గీసి తీసుకువచ్చింది. ప్రధాని మోదీ ఆ చిన్నారిని గమనించి, వేదికపైకి పిలిపించుకున్నారు. వివరాలడిగి ఆమె ప్రతిభను మెచ్చుకున్నారు. శనివారం చిన్నారి ఆకాంక్షకు ఆయన ఒక లేఖ రాశారు. నేటి బాలికలే దేశ ఉజ్వల భవిత అని పేర్కొన్నారు. నువ్వు తీసుకువచ్చిన స్కెచ్ నాకు చాలా బాగా నచ్చింది. నాపై నువ్వు చూపిన అభిమానం, ప్రేమకు ధన్యవాదాలు. నీకు ఎల్లప్పుడూ నా ఆశీస్సులు ఉంటాయి. భవిష్యత్తులో నువ్వు విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. రాబోయే 25 ఏళ్లు మీలాంటి చిన్నారులకు ముఖ్యమైన రోజులు కానున్నాయి. ఈ కాలంలో ముఖ్యంగా దేశయువతతోపాటు మీలాంటి పుత్రికలు భారత్ కలలను నెరవేరుస్తారు. దేశ భవిష్యత్తుకు కొత్త దిశను అందిస్తారు'అని ప్రధాని ఆ లేఖలో పేర్కొన్నారు.

అంబానీకి బెదిరింపుల కేసులో ఇద్దరి అరెస్ట్

ముంబై: ప్రముఖ పారిశ్రామిక వేత్త, రిలయన్స్ సంస్థ చైర్మన్ ముకేశ్ అంబానీకి బెదిరింపు మెయిళ్లు పంపిన వ్యవహారంలో తెలంగాణ, గుజరాత్‌లకు చెందిన ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు ముంబై పోలీసులు తెలిపారు. ఎనిమిది రోజుల వ్యవధిలో అంబానీకి చెందిన సంస్థకు మూడు ఈమెయిళ్లు అందాయి. రూ.20 కోట్లు ఇవ్వాలని, లేకుంటే చంపేస్తామంటూ మొదటి మెయిల్ పంపారు. తమ వద్ద మంచి షూటర్లు ఉన్నట్లు అందులో బెదిరించారు. ఆతర్వాత మరో మెయిల్‌లో రూ.200 కోట్లు ఇవ్వాలని బెదిరించారు. సోమవారం పంపిన మెయిల్‌లో రూ.400 కోట్లు ఇవ్వకుంటే చంపేస్తామని ఉంది. వీటిపై అంబానీ భద్రతా అధికారి ఫిర్యాదు మేరకు వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన ముంబై పోలీసులు అదుపులోకి తీసుకున్న ఇద్దరిలో ఒకరు తెలంగాణలోని వరంగల్‌కు చెందిన గణేశ్ రమేశ్ వనపర్తి(19) కాగా, మరొకరు గుజరాత్‌కు చెందిన షాదాబ్ ఖాన్(21). శనివారం గణేశ్‌ను పోలీసులు కోర్టులో హాజరుపరచగా ఈ నెల 8వ తేదీ వరకు పోలీస్ కస్టడీకి అనుమతించింది. షాదాబ్ ఖాన్ ఉన్నతవిద్యా వంతుడని పోలీసులు చెప్పారు. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

కొచ్చి నేవీ కేంద్రంలో హెలికాప్టర్ ప్రమాదం

కొచ్చి/న్యూఢిల్లీ: కొచ్చి నావికా కేంద్రంలో శనివారం జరిగిన ప్రమాదంలో నేవీకి చెందిన ఒక నావికుడు ప్రాణాలు కోల్పోయారు. ఐఎన్ఎస్ గరుడపై ట్యాక్సీ చెకింగ్ సమయంలో చేతక్ హెలికాప్టర్ అనుకోకుండా ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో లీడింగ్ ఎయిర్ మ్యాన్ యోగేంద్ర సింగ్ ప్రాణాలు కోల్పోయారని నేవీ ఒక ప్రకటనలో తెలిపింది. ఘటనపై బోర్డ్ ఆఫ్ ఎంక్వైరీకి ఆదేశించినట్లు వెల్లడించింది. నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్ యోగేంద్ర సింగ్ మృతికి సంతాపం ప్రకటించారని వివరించింది. యోగేంద్ర సింగ్ స్వరాష్ట్రం మధ్యప్రదేశ్ అని తెలిపింది.

బీజేపీ నేతను హతమార్చిన మావోయిస్టులు

ఛత్తీస్‌గఢ్‌లో ఘాతుకం

చర్ల: ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు మరో బీజేపీ నేతను హతమార్చారు. ఆ రాష్ట్రంలో జరుగుతున్న శాసనసభ ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తూ వస్తున్న మావోయిస్టులు గత నెల 21న రాజ్‌నంద్‌గావ్ జిల్లాలో బిర్జు తారామ్‌ను హతమార్చగా, శనివారం నారాయణ్‌పూర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు, నారాయణ్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ రతన్ దూబేను హతమార్చారు. జిల్లాలోని కౌశల్‌నగర్ గ్రామంలోని సంత మార్కెట్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రతన్ దూబేను మావోయిస్టులు కాల్చి చంపారు. ఛత్తీస్‌గఢ్‌లో చోటుచేసుకుంటున్న వరుస ఘటనలతో అక్కడి రాజకీయ నేతలు వణికిపోతున్నారు.



అల్ షిఫా ఆస్పత్రి వద్ద మృతిచెందిన, గాయాలతో నేలపై పడి ఉన్న వారి మీదుగా రక్తమోడుతున్న బాలుడిని తీసుకెళ్తున్న ఓ వ్యక్తి

స్కూళ్లు, ఆస్పత్రులపై దాడులు

గాజాపై ఇజ్రాయెల్ క్షిపణుల వర్షం

ఐరాస శరణార్థి శిబిరాలపైనా బాంబులు • అల్ షిఫా ఆస్పత్రిపైన...

- ఇప్పటికే 9,500 దాటిన మరణాలు
- అంతర్జాతీయ సమాజం హాహాకారాలు
- మానవీయ సాయాన్ని అనుమతించాలని విజ్ఞప్తి
- ససేమిరా అంటున్న ఇజ్రాయెల్
- బందీలను వదిలేదాకా దాడులాగవు: నెతన్యాహూ
- ఇజ్రాయెల్‌పై పూర్తిస్థాయి యుద్ధం: హెజ్బొల్లా

టెల్‌అవీవ్: గాజాలోకి ఇజ్రాయెల్ సైన్యాలు మరింతగా చొచ్చుకుపోతున్నాయి. శనివారం మరిన్ని ప్రాంతాలను హమాస్ ఉగ్రవాదుల నుంచి విముక్తం చేసినట్టు సైన్యం ప్రకటించింది. గాజాను పూర్తిగా చుట్టుముట్టినట్టు పేర్కొంది. ఈ క్రమంలో గాజాలోని అల్ షిఫా ఆస్పత్రి సమీపంలో జరిగిన బాంబు, క్షిపణి దాడుల్లో కనీసం 15 మందికి పైగా మరణించారు. 100 మందికి పైగా గాయపడ్డారు. ఇది తమ పనేనని ఇజ్రాయెల్ ప్రకటించింది. అంబులెన్సులో పారిపోతున్న ఉగ్రవాదులను ఏరేయడానికి దాడి చేయాల్సి వచ్చిందని పేర్కొంది. దాంతోపాటు జబాలియా శరణార్థి శిబిరం సమీపంలో ఓ స్కూలుపై జరిగిన క్షిపణి దాడిలో మరో 15 మంది దాకా మరణించారు. దాడులు ఉత్తర గాజాలోని ఐరాస శరణార్థి శిబిరాలకు కూడా విస్తరిస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. ఇజ్రాయెల్ హెచ్చరిక మేరకు భారీ సంఖ్యలో దక్షిణాదికి వలస వెళ్లిన వారు పోగా ఇంకా 3 లక్షల మంది దాకా ఉత్తర గాజాలోనే చిక్కుబడ్డారు. వీరంతా ఐరాస శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. పోరులో ఇప్పటిదాకా మరణించిన పాలస్తీనావాసుల సంఖ్య 9,500 దాటినట్టు గాజా ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు, హమాస్ చీఫ్ నివాసంపై కూడా క్షిపణి దాడి జరిగినట్టు వార్తలొస్తున్నాయి.

సాయం... తక్షణావసరం

గాజాలోని లక్షలాది మంది పాలస్తీనియన్లకు అత్యవసరాలు కూడా అందని దుస్థితి అలాగే కొనసాగుతోంది. అతి త్వరలో లక్షలాది మంది ఆకలి చావుల బారిన పడే ప్రమాదముందని అక్కడ సహాయక చర్యల్లో నిమగ్నమైన ఐరాస తదితర అంతర్జాతీయ సంస్థల సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గాజావాసులకు మానవీయ సాయం అందేలా చూడాలని అమెరికా, యూరప్‌తో సహా అంతర్జాతీయ సమాజమంతా ముక్త కంఠంతో ఇజ్రాయెల్‌కు విజ్ఞప్తి చేస్తున్నాయి. పరిస్థితి పూర్తిగా చేయి దాటకముందే స్పందించాలని కోరుతున్నాయి. కానీ ఇజ్రాయెల్ మాత్రం అందుకు ససేమిరా అంటోంది. కాకపోతే యుద్ధక్షేత్రంలో చిక్కుబడ్డ పౌరులు దక్షిణాదికి పారిపోయేందుకు వీలుగా శనివారం మూడు గంటలపాటు దాడుల తీవ్రతను తగ్గించింది. ఈ నేపథ్యంలో పాలస్తీనావాసులకు అత్యవసర సాయం అందేలా చూసే మార్గాంతరాలపై చర్చించేందుకు అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ అరబ్ దేశాల్లో పర్యటిస్తున్నారు. రోజుకు ఆరు నుంచి 12 గంటల పాటు కాల్పుల విరామ ప్రకటించి మానవీయ సాయం అందేందుకు, క్షతగాత్రులను తరలించేందుకు వీలు కల్పించాలని ఈజిప్ట్, ఖతర్ కోరుతున్నాయి. అలాగే బందీల విడుదలకు బదులుగా ఇజ్రాయెల్ చెరలో ఉన్న పాలస్తీనియన్లలో వృద్ధులు, మహిళలను వదిలేయాలని ప్రతిపాదిస్తున్నాయి. వీటిపై ఇజ్రాయెల్ ఇప్పటిదాకా స్పందించలేదు.



రొమేనియా రాజధాని బుఖారెస్ట్‌లో జరిగిన ర్యాలీలో 'ఫ్రీ పాలస్తీనా' అనే ప్లకార్డుతో యువతి

గాజా ఆస్పత్రుల్లో ఇంధన సంక్షోభం

46%
గాజాలోని 35 ఆస్పత్రుల్లో 16 ఆస్పత్రులు పనిచేయడంలేదు


130
గాజాలో ఇంక్యుబేటర్లపై చికిత్స పొందుతున్న చిన్నారులు

50,000
అత్యవసర సేవలు పొందుతున్న గర్భిణులు

183
సగటున రోజుకు జననాలు

1,000
కిడ్నీ డయాలసిస్ కోసం ఎదురుచూస్తున్న వారు

3,50,000
హృద్రోగం, చక్కెర వ్యాధి, క్యాన్సర్ వంటి సంక్రమణేతర వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నవారు



రోజుకు రెండే బ్రెడ్డు ముక్కలు

గాజావాసులు సగటున రోజుకు కేవలం రెండు బ్రెడ్డు ముక్కలు తిని ప్రాణాలు నిలబెట్టుకుంటున్నట్టు అక్కడ సహాయక చర్యల్లో నిమగ్నమైన ఐరాస సంస్థల డైరెక్టర్ థామస్ వైట్ వాపోయారు. అవి కూడా ఐరాస సేకరించిన పిండి నిల్వల నుంచే వారికి అందుతున్నట్టు చెప్పారు. గాజాలో ఒక్క ప్రాంతం కూడా సురక్షితమని చెప్పడానికి వీల్లేకుండా ఉందని ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ ఆవేదన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మానవీయ చట్టాలను గౌరవిస్తూ పాలస్తీనావాసులకు సాయమందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కానీ మానవీయ సాయం నిమిత్తం దాడులకు కాస్త విరామమివ్వాలన్న అంతర్జాతీయ విజ్ఞప్తులను ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ తోసిపుచ్చారు. తమ బందీలందరినీ హమాస్ విడిచిపెట్టేదాకా దాడులను తగ్గించేది లేదన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ కూడా సమ్మతం కాదన్నారు. మరోవైపు ద్వంద్వ పౌరసత్వాలున్న 380 మందికి పైగా పాలస్తీనియన్లు శుక్రవారం ఈజిప్ట్ చేరుకున్నారు. తామిక ఇజ్రాయెల్‌పై పూర్తిస్థాయిలో యుద్ధానికి దిగినట్టేనని హెజ్బొల్లా నేత సయ్యద్‌హసన్ నస్రల్లా ప్రకటించారు.

మళ్లీ జనం మద్దతు మాకే

- అన్ని అడ్డంకులూ కూలదోశాం: మోదీ
- పాకిస్తాన్‌కు చురకలు



న్యూఢిల్లీ: స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి 2014 దాకా మన దేశం నానా రకాల మానసిక అడ్డంకులతో సతమతమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఇలాంటి నిజమైన, ఊహాత్మక, అతిశయోక్తులతో కూడిన అన్ని అడ్డంకులనూ అధిగమించాం. అద్భుతమైన, అభివృద్ధి చెందిన, ప్రగతిశీల భారతానికి తిరుగులేని రీతిలో బలమైన పునాదులు వేశాం' అని ప్రకటించారు. అందుకే 2024 సాధారణ ఎన్నికల్లో ప్రజలు కూడా అన్ని అడ్డంకులనూ కూలదోసి బీజేపీకే మద్దతిస్తారని ధీమా వెలిబుచ్చారు. ఫలితాలు కూడా అన్ని అడ్డంకులనూ దాటుకుని వస్తాయన్నారు. నిజానికి కుటుంబ పాలన, ఆశ్రిత పక్షపాతమే మన దేశం పాలిట నిజమైన అడ్డంకులుగా నిలిచాయన్నారు. వాటిని కూలదోయడంతో సామాన్యుడు సాధికారత సాధించాడని ప్రధాని చెప్పారు. శనివారం ఆయన హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమిట్‌లో మాట్లాడారు. 2047లో సమిట్ థీమ్ 'భారత్ అభివృద్ధి చెందింది: ఇప్పుడేంటి?' అని ఉండబోతోందని చమత్కరించారు. 'జమ్మూ కశ్మీర్లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తే ఆకాశం విరిగి పడుతుందనేలా కొందరు లేనిపోని భయాందోళనలు కలిగించేందుకు ప్రయత్నించారు. కానీ ఆ చర్యతో కశ్మీర్లో ఉగ్రవాదం అంతమవుతోంది. పర్యాటకం బ్రహ్మాండంగా పెరుగుతోంది' అని మోదీ చెప్పారు. 'అప్పట్లో కశ్మీర్లో ఉగ్రదాడులు జరిగినప్పుడల్లా భారత్ అంతర్జాతీయ సమాజం మద్దతు కోసం చూసేది. కానీ, అప్పట్లో సరిహద్దుల ఆవలి నుంచి నిత్యం ఆ దాడులను ప్రేరేపించిన వారు ఇప్పుడు సాయం కోసం అంతర్జాతీయ సమాజం కేసి చూడాల్సిన పరిస్థితులు వచ్చాయి' అంటూ పాకిస్తాన్‌కు మోదీ చురకలు వేశారు. మంచి రాజకీయాలు మంచి ఆర్థిక విధానాలు కలిసి సాగగలవని తాము రుజువు చేశామన్నారు.

మహదేవున్నీ వదల్లేదు!

దుర్గ్: దుబాయ్‌కి చెందిన మహదేవ్ బెట్టింగ్ యాప్ నుంచి ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్‌కు ముడుపుల అంశంలో కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ నిప్పులు చెరిగారు. సదరు యాప్‌తో తనకున్న సంబంధాలేమిటో బఘేల్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. యాప్ నిర్వాహకుల నుంచి ఆయనకు ఇప్పటిదాకా రూ.508 కోట్ల మేరకు ముడుపులు అందినట్టు ఈడీ శుక్రవారం ప్రకటించడం, అది దేశవ్యాప్తంగా కలకలం రేపడం తెలిసిందే. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న ఛత్తీస్‌గఢ్‌లో శనివారం దుర్గ్ నగరంలో బీజేపీ ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. ''దోపిడీకి ఏ ఒక్క అవకాశాన్నీ రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు వదల్లేదు. చివరికి మహదేవుని పేరును కూడా వాళ్లు వదిలిపెట్టలేదు. బెట్టింగ్ కంపెనీకి చెందిన భారీ మొత్తాలను రెండు రోజుల క్రితం రాయ్‌పూర్‌లో పట్టుకున్నారు. అదంతా రాష్ట్ర పేదలు, యువత నుంచి దోచిందే. అలాంటి డబ్బుతో రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అందలమెక్కుతున్నారు. పట్టుబడ్డ డబ్బును సీఎం బఘేల్‌కు ఇచ్చేందుకు తీసుకెళ్తున్నట్టు చెబుతున్నారు. దుబాయ్‌లోని యాప్ నిర్వాహకులతో తమకున్న బంధమేమిటో కాంగ్రెస్ ప్రభుత్వం, బఘేల్ బయట పెట్టాలి'' అని డిమాండ్ చేశారు.

ఉచిత రేషన్ మరో ఐదేళ్లు

దేశవ్యాప్తంగా 80 కోట్ల మంది పేదలకు ఉచిత రేషన్ అందిస్తున్న ప్రధాన్‌మంత్రి గరీబ్ కల్యాణ్ యోజనను మరో ఐదేళ్ల పాటు పొడిగించనున్నట్టు మోదీ ప్రకటించారు. దేశంలో అతి పెద్ద కులం పేదరికం మాత్రమేనన్నారు. పేదల అభ్యున్నతి కాంగ్రెస్‌కు సుతరామూ ఇష్టముండదని ఆరోపించారు.

నేపాల్‌ను కుదిపేసిన భూకంపం

- 157 మంది మృతి, మరో 160 మందికి గాయాలు
- వందలాదిగా నివాసాలు ధ్వంసం
- సహాయక చర్యల్లో ఆర్మీ, పోలీసులు



జజర్‌కోట్‌లో భూకంప బాధితుడిని హెలికాప్టర్‌లో తరలిస్తున్న భద్రతా సిబ్బంది

కఠ్మాండు: హిమాలయ దేశం నేపాల్‌లోని మారుమూల పర్వత ప్రాంతంలో శుక్రవారం అర్ధరాత్రి సంభవించిన తీవ్ర భూకంపంలో 157 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 160 మందికి పైగా గాయపడ్డారు. వందలాదిగా నివాసాలు ధ్వంసమయ్యాయి. దేశ రాజధాని కఠ్మాండుకు పశ్చిమాన 500 కిలోమీటర్ల దూరంలోని జజర్‌కోట్ జిల్లాలో సంభవించిన భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.4గా నమోదైందని అధికారులు తెలిపారు. అనంతర ప్రకంపనలు 159 వరకు నమోదైనట్లు చెప్పారు. జాజర్‌కోట్‌తోపాటు రుకుమ్ జిల్లాపైనా భూకంప ప్రభావం చూపిందని పేర్కొన్నారు. తీవ్రతకు కఠ్మాండుతోపాటు భారత్ రాజధాని ఢిల్లీలోనూ భూమి కంపించింది. ఘటనా ప్రాంతంలో నేపాల్ సైన్యం, పోలీసు బృందాలు సహాయ కార్యక్రమాలను వేగవంతం చేశాయి. నేలమట్టమైన ఇళ్ల శిథిలాల్లో చిక్కుబడిపోయిన వారి కోసం సహాయక సిబ్బంది గాలింపు చేపట్టారు. రోడ్లు, వంతెనలు దెబ్బతినడంతో సహాయ, పునరావాస కార్యక్రమాలకు అవరోధం కలుగుతోందని అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య జాజర్‌కోట్, రుకుమ్ జిల్లాల్లో కలిపి 157కి చేరుకున్నట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అదేవిధంగా, క్షతగాత్రుల సంఖ్య 160 దాటిందని పేర్కొంది. మృతుల్లో జజర్‌కోట్ జిల్లా నల్గధ్ మున్సిపాలిటీ డిప్యూటీ మేయర్ సరితా సింగ్ ఉన్నట్లు అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య మరింత పెరగొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఇళ్లు దెబ్బతినడంతోపాటు భూ ప్రకంపనలు కొనసాగుతుండటంతో భయభ్రాంతులకు గురైన జనం రాత్రంతా వీధుల్లోనే జాగారం చేశారు. శిథిలాల కింద చిక్కుకున్న తమ వారి కోసం జనం చిమ్మచీకట్లోనే తమవంతు ప్రయత్నాలను కొనసాగిస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రధానమంత్రి పుష్పకుమార్ దహల్ 'ప్రచండ'శనివారం ఉదయం వైద్య బృందంతో భూకంప ప్రభావిత ప్రాంతంలో పర్యటించారు. సుర్‌ఖెట్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. నేపాల్ భూకంపంలో ప్రాణ, ఆస్తినష్టం సంభవించడంపై భారత ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సాధ్యమైనంత మేర నేపాల్ ప్రజలకు సాయం అందిస్తామని ప్రకటించారు. టిబెటన్, ఇండియన్ టెక్టోనిక్ ప్లేట్లు కలిసే ప్రాంతంలో ఉన్న నేపాల్‌కు భూకంపాల బెడద ఎక్కువగా ఉంటోంది. 2015లో నేపాల్‌లో సంభవించిన శక్తివంతమైన భూకంపంలో 9వేల మంది చనిపోగా మరో 22 వేల మందికి పైగా క్షతగాత్రులయ్యారు. 8 లక్షలకు పైగా ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నెలలో నేపాల్‌లో మూడుసార్లు భూకంపం సంభవించింది.

ఎయిరిండియా విమానాల్లో ప్రయాణాలొద్దు

ఖలిస్తానీ ఉగ్రవాది పన్నూ హెచ్చరిక

న్యూఢిల్లీ: అహ్మదాబాద్‌లో వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ జరిగే నవంబర్ 19వ తేదీన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ(ఐజీఐ) విమానాశ్రయాన్ని మూసివేయాలంటూ ఖలిస్తానీ ఉగ్రవాది గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ హెచ్చరించాడు. అదే రోజు ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించే వారి ప్రాణాలు ప్రమాదంలో పడతాయని కూడా పేర్కొన్నాడు. ఈ మేరకు పన్నూ హెచ్చరికలు చేస్తున్నట్లుగా ఉన్న వీడియో ఒకటి తాజాగా బయటకు వచ్చింది. 'నవంబర్ 19వ తేదీన ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించరాదని సిక్కులను కోరుతున్నాం. ఆరోజు ఎయిరిండియా విమానాల్లో ప్రయాణించవద్దు. లేదంటే మీ ప్రాణాలు ప్రమాదంలో పడతాయి'అని పేర్కొన్నాడు. '19న ఐజీఐ విమానాశ్రయాన్ని మూసివేయాలి, విమానాశ్రయం పేరును మార్చాలి' అని కూడా డిమాండ్ చేశాడు. ఆ రోజున వరల్డ్ కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ గుజరాత్‌లో జరగనున్న విషయాన్ని కూడా అతడు ప్రస్తావించడం గమనార్హం. ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధం నుంచి పాఠం నేర్చుకోవాలని, లేకుంటే భారత్ కూడా అదే ప్రతిచర్యను చవిచూడాల్సి ఉంటుందని ప్రధాని మోదీని హెచ్చరిస్తూ అక్టోబర్ 10న పన్నూన్ వీడియో విడుదల చేశాడు. హింసకు హింసే సమాధానం. అక్రమంగా ఆక్రమించుకుంటే పంజాబ్ నుంచి పాలస్తీనా వరకు ప్రజల సమాధానం ఇలాగే ఉంటుందని అందులో పేర్కొన్నాడు. పంజాబ్‌తోపాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉగ్ర చర్యలకు ఊతమిస్తున్న పన్నూను జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) గత ఏడాది ప్రకటిత నేరస్తుడిగా ప్రకటించింది. అతడిపై నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్లు జారీ చేసింది.

పాక్ వైమానిక కేంద్రంపై ఉగ్రదాడి

ఇస్లామాబాద్: పంజాబ్ ప్రావిన్స్‌లోని మియాన్‌వలి వైమానిక శిక్షణ కేంద్రంపై ఉగ్రవాదుల దాడిని విజయవంతంగా తిప్పికొట్టినట్లు సైన్యం ప్రకటించింది. దాడికి యత్నించిన మొత్తం తొమ్మిదిమందినీ మట్టుబెట్టామని తెలిపింది. శుక్రవారం ఉగ్రవాదుల దాడుల్లో 17 మంది సైనికులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. పాకిస్తాన్ వైమానిక దళానికి చెందిన మియాన్‌వలి వైమానిక శిక్షణ కేంద్రంపైకి శనివారం వేకువజామున భారీగా ఆయుధాలు ధరించిన ఉగ్రవాదులు దాడికి యత్నించారు. అప్రమత్తమైన బలగాలు ముగ్గురు ఉగ్రవాదులను కాల్చి చంపాయి. అనంతరం మిగతా వారిని చుట్టుముట్టి, హతమార్చాయి. శిక్షణ కేంద్రం ఆవరణలోని నిరుపయోగంగా ఉన్న మూడు విమానాలు, ఒక ఆయిల్ ట్యాంకర్ దెబ్బతిన్నట్లు ఆర్మీ తెలిపింది. దాడిలో పాల్గొన్న మొత్తం 9 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు స్పష్టం చేసింది. శిక్షణ కేంద్రంలో కార్యకలాపాలకు ఎటువంటి అంతరాయం ఏర్పడలేదని వివరించింది. సైన్యానికి జరిగిన నష్టంపై ఎటువంటి సమాచారం వెల్లడించలేదు. కాగా, ఈ ఘటనకు తామే కారణమంటూ తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్తాన్(టీటీపీ)కి అనుబంధంగా కొత్తగా ఏర్పాటైన ఉగ్ర సంస్థ తెహ్రీక్-ఇ-జిహాద్ పాకిస్తాన్(టీజేపీ) మీడియా ప్రతినిధులకు పంపిన లేఖలో ప్రకటించుకుంది. అయితే, ఏకంగా సైనిక కేంద్రంపైనే ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఇదే మొదటిసారని చెబుతున్నారు. కల్లోలిత బలోచిస్తాన్ ప్రావిన్స్, ఖైబర్ ఫంక్తున్వా ప్రావిన్స్‌ల్లో శుక్రవారం ఉగ్రవాదుల వేర్వేరు దాడుల్లో 17 మంది సైనికులు హతమయ్యారు. బలోచిస్తాన్‌లోని గ్వాదర్ జిల్లాలో పాస్ని నుంచి ఒర్మారా వైపు వెళ్తున్న ఆర్మీ సిబ్బందితో వెళ్తున్న రెండు వాహనాలపై జరిగిన ఉగ్రదాడిలో 14 మంది చనిపోయారు. ఈ ఏడాదిలో వేర్పాటు వాదులు, ఉగ్రవాదుల దాడుల్లో ఒకే ఘటనలో పెద్ద సంఖ్యలో భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఇదే. టీటీపీ, పాకిస్తాన్ ప్రభుత్వానికి మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం గడువు 2022 డిసెంబర్‌తో ముగిశాక దాడులు తీవ్రతరం కావడం గమనార్హం. గ్వాదర్ ఘటనకు ముందు ఖైబర్ ఫంక్తున్వా ప్రావిన్స్ డేరా ఇస్మాయిల్ ఖాన్ జిల్లాలో భద్రతా సిబ్బంది లక్ష్యంగా జరిగిన పేలుళ్లలో ఒక సైనికుడు చనిపోగా మరో అయిదుగురు గాయాలపాలయ్యారు.

కోర్టు తీర్పులను చట్టసభలు పక్కన పెట్టజాలవు

సీజేఐ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: కోర్టు తీర్పుల విషయంలో చట్టసభలు ఏం చేయగలవు, ఏం చేయలేవనే విషయంలో స్పష్టమైన విభజన రేఖ ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ అభిప్రాయపడ్డారు. ''తీర్పులు ఏమైనా చట్టపరమైన లోపాలను ఎత్తి చూపితే వాటిని సవరించేందుకు, సరిచేసేందుకు చట్టసభలు కొత్త చట్టాలను చేయవచ్చు. అంతే తప్ప తీర్పులు తప్పనే అభిప్రాయంతో వాటిని నేరుగా, పూర్తిగా పక్కన పెట్టేయజాలవు'' అని స్పష్టం చేశారు. శనివారం ఇక్కడ హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమిట్‌లో ఆయన మాట్లాడారు. పలు అంశాలపై తీర్పులిచ్చేటప్పుడు ప్రభుత్వ విభాగాల మాదిరిగా వాటిపై సమాజం ఎలా స్పందిస్తుందని న్యాయమూర్తులు ఆలోచించరన్నారు. వారు రాజ్యాంగ నైతికతకు కట్టుబడి పని చేస్తారే తప్ప ప్రజల నైతికతకు కాదని చెప్పారు. మన దేశంలో జడ్జిలకు ఎన్నిక జరగదన్నది లోపం కాదని, మన వ్యవస్థ తాలూకు బలమని సీజేఐ అన్నారు. ''మన సుప్రీంకోర్టు ప్రజల కోర్టు. అమెరికా సుప్రీంకోర్టు ఏటా పరిష్కరించే కేసుల సంఖ్య కేవలం 80. కానీ మన సుప్రీంకోర్టు ఈ ఏడాది ఇప్పటికే ఏకంగా 72 వేల కేసులను పరిష్కరించింది. ప్రజలకు చేరువయ్యే లక్ష్యంతో సుప్రీంకోర్టు తీర్పులను భారతీయ భాషల్లోకి అనువదింపజేస్తున్నాం. అలా ఇప్పటిదాకా 31 వేల తీర్పులను అనువదించారు'' అని చెప్పారు.



ఉదయం బీఆర్‌ఎస్.. సాయంత్రం కాంగ్రెస్

ఒకవైపు అసెంబ్లీ ఎన్నికల నామినేషన్లు దాఖలవుతుంటే.. వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు కండువాలను సులువుగా మార్చేస్తున్నారు. ఉదయం ఒక పార్టీ కండువా కప్పుకున్న నేతలు, సాయంత్రం మరో పార్టీ కండువా కప్పుకుంటున్నారు. తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడైన ముదిగొండ సహకార సంఘం చైర్మన్ ఎలగొండ స్వామి శనివారం ఉదయం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారు ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విశేషమేమిటంటే.. ఆయనే తిరిగి సాయంత్రం మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఎలగొండ స్వామికి తుమ్మల మూడు రంగుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

– ఖమ్మం మయూరిసెంటర్/ స్టాఫ్ ఫొటోగ్రాఫర్, ఖమ్మం



టీఆర్‌ఎస్ గుర్తు గ్యాస్ సిలిండర్!

సాక్షి మంచిర్యాల డెస్క్: టీఆర్‌ఎస్ ఎన్నికల గుర్తు గ్యాస్ సిలిండర్..! మీరు చదివింది నిజమే. అయితే ఈ టీఆర్‌ఎస్ వేరు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంక్షతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్‌ఎస్).. అనంతర రాజకీయ పరిణామాల్లో బీఆర్‌ఎస్ (భారత్ రాష్ట్ర సమితి)గా మారింది. ప్రస్తుత ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీగానే పోటీ చేస్తోంది. ఎన్నికల గుర్తు కారు. టీఆర్‌ఎస్ బీఆర్‌ఎస్‌గా మారిన తర్వాత సిద్దిపేటకు చెందిన తుపాకుల బాల్‌రంగం తెలంగాణ రాజ్య సమితి (టీఆర్‌ఎస్) పార్టీని నమోదు చేయించారు. దీంతో ఈ ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని స్థానాల్లో పోటీ చేసే ఆ పార్టీ అభ్యర్థులకు గ్యాస్ సిలిండర్ గుర్తును ఎన్నికల సంఘం కేటాయించింది.

జంగ్ తెలంగాణ

Interview

కల్వల మల్లికార్జున్‌రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యతపై రెండు రోజుల్లో బీజేపీ ఆఫీసులో అడ్డగోలుగా నివేదికను వండివార్చారని.. ఇది రాజకీయ కక్షతో కేసీఆర్‌ను బద్నాం చేసి తెలంగాణను గుప్పిట్లో పెట్టుకోవాలన్న దురాలోచన మాత్రమేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు మండిపడ్డారు. డ్యామ్ సేఫ్టీ అథారిటీ అధికారులు అక్కడ నమూనాలు ఏమైనా సేకరించారా? ల్యాబ్ టెస్టులు చేశారా? ఆ రిపోర్టులేవైనా బయటపెడ్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్, ఇతర పార్టీల హయాంలో నిర్మించిన ధవళేశ్వరం, ప్రకాశం బ్యారేజీలు, బెంగాల్‌లోని ఫరక్కా ప్రాజెక్టుల్లోనూ తొలినాళ్లలో సాంకేతిక లోపాలు తలెత్తితే వాటిని సరిచేశారని. ఇదీ అంతేనని పేర్కొన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేటీఆర్ 'సాక్షి'కి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ వివరాలివీ..



తెలంగాణను గుప్పిట్లో పెట్టుకునే కుట్ర

కేసీఆర్‌ను బద్నాం చేయడానికే కాళేశ్వరంపై అడ్డగోలు నివేదిక

'సాక్షి'కి ప్రత్యేక ఇంటర్వ్యూలో మంత్రి కేటీఆర్

ఆ నివేదికను అర్జెంట్‌గా బీజేపీ ఆఫీసులోనే వండివార్చారు

సాక్షి: బీఆర్‌ఎస్ గత హామీలేవని బీజేపీ, తమ గ్యారంటీలను కాపీ కొట్టారని కాంగ్రెస్ చేస్తున్న విమర్శలపై స్పందన?

కేటీఆర్: మా మేనిఫెస్టోను 'కేసీఆర్ భరోసా'గా పిలుస్తూ 15 అంశాలకు ప్రాధాన్యత ఇచ్చాం. రైతుబంధు, ఆసరా పింఛన్లు పెంచుతూ కొత్తగా తెల్లరేషన్ కార్డున్న 93 లక్షల కుటుంబాలకు కేసీఆర్ బీమా, సన్నబియ్యం, కేసీఆర్ ఆరోగ్యరక్ష కింద రూ.15 లక్షల కవరేజీ, మహిళలకు నెలకు రూ.3వేలు భృతి, రూ.400కు గ్యాస్ సిలిండర్ ఇస్తాం. అసైన్డ్ భూములపై యాజమాన్య హక్కులు కల్పిస్తాం. కరోనా వల్ల నిరుద్యోగ భృతి ఇవ్వలేకపోయాం. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు, ప్రతీ ఇంటికీ తాగునీరు, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు వంటి ఎన్నో హామీలను మోదీ సర్కారు నెరవేర్చలేదు. గుడ్డొచ్చి పిల్లను వెక్కిరించినట్టుగా బీజేపీ తీరు ఉంది. రైతుబంధును కాపీ కొట్టిన కాంగ్రెస్ మా మేనిఫెస్టోను విమర్శించడం హాస్యాస్పదం.

బీఆర్‌ఎస్ కంటే తమ పాలనే బెటర్ అంటున్న కాంగ్రెస్ వ్యాఖ్యలను ఏమంటారు?

- కాంగ్రెస్ అంటేనే కన్నీళ్లు, కల్లోలం, కష్టాల కడలి. తెలంగాణలో హైదరాబాద్ మినహా మిగతా అన్ని జిల్లాలు వెనుకబడిన ప్రాంతాల జాబితాలో ఉండేవి. ఇప్పుడు తలసరి ఆదాయంలో నంబర్ వన్ స్థానంతోపాటు విద్య, వైద్యం సహా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాం. వాళ్లకు మాకు జమీన్ ఆస్మాన్ ఫరక్ ఉంది.

మీరు అభ్యర్థులకు బీఫారాలు కూడా ఇచ్చేశారు. విపక్షాల్లో ఇంకా ఎంపికే పూర్తికాకపోవడంపై కామెంట్!

- విపక్షాలు సీట్లు పంచుకునేలోపు మేం స్వీట్లు పంచుకుంటాం. దొరల తెలంగాణ కావాలా? ప్రజల తెలంగాణ కావాలా? అని రాహుల్ అడుగుతున్నారు. 1952 నుంచి 2013 దాకా తెలంగాణను వేధించినది ఆ ఢిల్లీ దొరలే. రాష్ట్రాన్ని ఇవ్వకుండా వందలమంది చావులకు కారణమైందీ వారే. 2014 నుంచి నేటివరకు తెలంగాణను వేధిస్తున్న మరో ఢిల్లీ దొర ప్రధాని మోదీ. ఈ ఎన్నిక కూడా ఢిల్లీ దొరల అహంకారం.. తెలంగాణ ఆత్మగౌరవానికి నడుమ సాగుతున్న పోరాటం.

ప్రజల అసంతృప్తి పాలపొంగు

మా ప్రభుత్వంపై తాత్కాలికంగా పాలపొంగు వంటి అసంతృప్తి అక్కడక్కడా ఉన్నా.. 'కేసీఆర్ మా ఇంటి మనిషి.. ఆయనపై గులుగుడే గులుగుడే.. ఓట్లు గుద్దుడు గుద్దుడే' అని ఓటర్లు అనుకుంటున్నారు. కేసీఆర్ స్వయంగా పోటీ చేస్తున్న గజ్వేల్, కామారెడ్డిలో గెలుపు ఖాయం. ఈటల రాజేందర్ అటు హుజూరాబాద్, ఇటు గజ్వేల్‌లో ఓటమి ఖాయం. రేవంత్ కూడా అటు కొడంగల్, ఇటు కామారెడ్డిలో ఓడిపోతారు. కేసీఆర్ చేతిలో ఓటమి ద్వారా పరువు కాపాడుకునేందుకు ఇద్దరూ పోటీ పడుతున్నారు.

కాంగ్రెస్‌కు మేలు చేసేందుకే టీడీపీ పోటీకి దూరం

ఇక్కడ టీడీపీ పోటీ చేయకపోవడం కాంగ్రెస్‌కు మేలు చేసేందుకే. కాంగ్రెస్, తెలుగుదేశం లోపాయికారీగా కలవడం కలికాలమే. గత ఎన్నికల్లోనూ ఈ రెండు పార్టీలు కలసి పోటీచేశాయి. అధికారం కోసం కలలు కనడం కాంగ్రెస్‌కు కొత్త కాదు. ఇతర రాష్ట్రాల్లోని రాజకీయ వైషమ్యాలు, విభేదాలు తెలంగాణకు పాకవద్దు. నిరసన తెలిపే హక్కు ఉన్నా అందుకు అనువైన వేదికలు ఉన్నాయి. ధర్నాచౌక్‌లో నిరభ్యంతరంగా నిరసన వ్యక్తం చేయొచ్చు. ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే కుదరదు. ప్రశాంతంగా ఉన్న వాతావరణంలో చిచ్చుపెట్టవద్దని కోరుకుంటున్నా..

- మంత్రి కేటీఆర్



ఇప్పటికే బీఆర్‌ఎస్ 'ఓవర్ ఫ్లో'అయిందని చెప్పి.. మళ్లీ పెద్ద సంఖ్యలో చేరికలేమిటి?

- మేం బలపడి, ఇతరులు బలహీనపడాలనే యుద్ధనీతి, రణతంత్రంలో భాగంగా చేరికల ఎత్తుగడను అనుసరిస్తున్నాం. కాంగ్రెస్, బీజేపీలు చివరి నిమిషంలో చేరుతున్న పారాచూట్ లీడర్లకు టికెట్లు అమ్ముకుంటున్నాయి. మేం 95% సిట్టింగ్ ఎమ్మెల్యేలకు టికెట్లిచ్చాం. ఇతర పార్టీలు సుదీర్ఘకాలం పనిచేసిన నేతల గొంతు నొక్కుతుంటే.. పొన్నాల, నాగం, చెరుకు సుధాకర్, జిట్టా బాలకృష్ణారెడ్డి, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, దరువు ఎల్లన్న వంటి ఎందరో నేతలు బయటికి వచ్చారు.

బీజేపీ 'బీసీ సీఎం' నినాదంపై మీరేమంటారు?

- గాలికిపోయే పేలపిండి కృష్ణార్పణం అన్నట్టు.. అధికారం రాదని తెలిసి బీజేపీ ఈ నినాదం ఎత్తుకుంది. బీసీని రాష్ట్ర శాఖ అధ్యక్ష పదవి నుంచి తొలగించిన బీజేపీ.. కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు డిమాండ్‌నూ పట్టించుకోవట్లేదు. వ్యక్తికి కులం కాదు గుణం ముఖ్యం. దళితులు, బీసీలు, కులవృత్తులకు మేలుచేస్తున్న కేసీఆర్‌కు అందరి ఆశీర్వాదం ఉంది.

మోదీ, అమిత్ షా, సోనియా, రాహుల్ వంటి ఢిల్లీ నేతల ధాటిని తట్టుకోగలరా?

- ఢిల్లీ నేతలకు సామంతులుగా ఉండే కీలుబొమ్మలు కావాలి. కానీ మోదీ, రాహుల్‌లకు కొరుకుడు పడని కొయ్య కేసీఆర్. అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ తమ పార్టీ సీఎంలు, కేంద్ర మంత్రులు, ఇతరులను దిగుమతి చేసుకుని దాడికి దిగుతున్నాయి. మేం తెలంగాణను గెలిపించే పనిలో ఉన్నాం. వాళ్లు తెలంగాణను గెలుచుకునే పనిలో ఉన్నారు. అవగాహన రాహిత్యంతో రాహుల్ విమర్శలను చూసి పప్పు అనక తప్పలేదు. వారు ఇటుకతో కొడితే మేం రాయితో కొడుతాం.

బీజేపీ-జనసేన పొత్తు, కాంగ్రెస్‌కు వైఎస్సార్‌టీపీ, టీజేఎస్ మద్దతు, బీఎస్పీ పోటీ వంటి వాటిని ఎలా చూస్తున్నారు?

- ఆ పార్టీలు ఎన్ని ఎత్తుగడలు వేసినా ప్రజలు ఏకోన్ముఖంగా ఉంటారు. ఈ రాష్ట్రం ఎవరి చేతుల్లో ఉండాలో ప్రజలకు స్పష్టత ఉంది. జేబులో ఉన్న నోటు వంటి కేసీఆర్‌ను వదులుకుని.. చిల్లర నాణేల లాంటి పార్టీలను ప్రజలు ఏరుకోరు. తాత్కాలికంగా పాలపొంగు లాంటి అసంతృప్తి, ఆవేశం అక్కడక్కడా ఉన్నా కేసీఆర్ తమ ఇంటి మనిషి అని ఓటర్లు అనుకుంటున్నారు.

సోనియా తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ పరిస్థితి ఏమిటని కాంగ్రెస్ అంటోంది?

- కేసీఆర్ నిరాహార దీక్ష, వందలాది యువత ఆత్మబలిదానాలు, వైఎస్ జగన్ ఏపీలో కొత్త పార్టీ పెట్టడంతో.. కాంగ్రెస్‌కు నూకలు చెల్లి అనివార్య స్థితిలో తెలంగాణ ఇచ్చింది. తెలంగాణ రాకపోతే రేవంత్ టీపీసీసీ అధ్యక్షుడు అయ్యేవాడే కాదు కదా.

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం నేపథ్యంలో శాంతిభద్రతల పరిస్థితి ఏమిటి?

- అది అత్యంత దారుణమైన అమానవీయ చర్య. తెలంగాణలో రాజకీయంగా విభేదాలున్నా హత్యా రాజకీయాలు లేవు. రేవంత్ నాయకత్వంలో ఈ సంస్కృతి వస్తోంది.

సిట్టింగ్‌లపై వ్యతిరేకతను ఎలా అధిగమిస్తారు?

- మేం విశ్వసనీయతకు పెద్దపీట వేశాం. కొన్ని తప్పులు, పొరపాట్లు, అసంతృప్తి వంటివి ఉన్నా ఈ ఎన్నికల్లో సీఎంగా కేసీఆర్ ఉండాలా వద్దా అనే అంశానికే ప్రాధాన్యం. త్వరలోనే మిగతా అభ్యర్థులకు బీఫారాలు ఇస్తాం.

కేసీఆర్ చేస్తున్న యాగం మీద విమర్శలపై స్పందన?

- హిందువులు రెండు రకాలు. ఒకరు కేసీఆర్‌లా నిజమైన ధార్మిక భావాలు కలిగినవారు. మరికొందరు కేవలం రాజకీయంగా వాడుకునే సన్నాసులు. అలాంటి వారే క్షుద్రపూజలు అంటూ విమర్శలు చేస్తారు.

కేంద్రంతో ఘర్షణ వైఖరిపై మీ వివరణ?

- కేంద్రంతో ఎన్నడూ మా అంతట మేం తగాదా పెట్టుకోలేదు. కెలికి కయ్యం పెట్టుకుంటే తగినరీతిలో సమాధానం చెప్పాం. రాబోయే రోజుల్లో కేంద్రంలోని సంకీర్ణ ప్రభుత్వంలో బీఆర్‌ఎస్ క్రియాశీల పాత్ర పోషించాలని కోరుకుంటున్నాం. మహారాష్ట్రలోని 48 లోక్‌సభ స్థానాల్లో పోటీచేసి, 25 స్థానాల్లో గెలిచినా ఢిల్లీలో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాం.

గాసిప్ టైమ్

ఫైసల్ గావాలె..!

సాక్షి, హైదరాబాద్ : 'మన చీఫ్ రెండు సీట్లలో పోటీ చేస్తున్నాడు. ఖర్చులకు డబ్బులు కావాలి. సీటుకో ఐదు లక్షల చొప్పున ఇవ్వాలి' అంటూ ఓ పార్టీ నేత... ఓ అసెంబ్లీ సీటు అడిగిన మరో నేతతో ఫోన్‌లో మాట్లాడిన మాటలు లీకవడం చర్చనీయాంశమైంది. ఆ ఫోన్ కాల్ నకిలీదో.. ఆ ప్రచారం తప్పో.. లేక ఆ ఫోన్ కాల్ అబద్ధమని చెప్పడానికో తెలియక పోయినా.. సదరు పార్టీ చీఫ్ పోటీ చేస్తారని చెప్పిన రెండో సీటును శనివారం ప్రకటించిన జాబితాలో వేరే నేతకు కేటాయించారు. 'సార్ దక్షిణ తెలంగాణలోని సొంత సీటును వదిలి ఉత్తర తెలంగాణ నుంచి పోటీ చేస్తుంటే.. మరి రెండు సీట్లల్ల పోటీ చేస్తున్నారని క్యాండిడేట్ల దగ్గర పైసలు వసూలు చేస్తున్నదెవరు?' అంటూ పార్టీ కార్యాలయం దగ్గర నాయకులు గుసగుసలాడుకుంటున్నారు.

కలిసొచ్చిన కారులోనే..



బాన్సువాడ: బీఆర్‌ఎస్ బాన్సువాడ అభ్యర్థి, అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డికి ఒక సెంటిమెంట్ ఉంది. 1984లో తన కూతురు అరుణ పేరుపై ఓ లక్కీ డ్రాలో ఆయనకు అంబాసిడర్ కారు వచ్చింది. ఈ కారును ఏటీజే 7007 నంబర్‌పై రిజిస్టర్ చేయించారు. దీన్ని అదృష్టంగా భావిస్తున్న పోచారం 1994 ఎన్నికల నుంచి ప్రతిసారీ అందులోనే వెళ్లి నామినేషన్ దాఖలు చేస్తున్నారు. 2004 మాత్రం వేరే కారులో వెళ్లి నామినేషన్ వేశారు. ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. దీంతో తర్వాతి ఎన్నికల నుంచి మళ్లీ పాత అంబాసిడర్ కారులోనే రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వెళ్లి నామినేషన్ వేస్తున్నారు. ఆయన ఎన్ని కార్లు కొన్నా 7007 నంబర్‌తోనే రిజిస్టర్ చేయిస్తున్నారు. కాగా, 2018 వరకు పోచారం శ్రీనివాస్‌రెడ్డి తన తల్లి పోచమ్మ ఆశీర్వాదం తీసుకుని 7007 నంబర్ కారులో నామినేషన్ కేంద్రానికి వెళ్లేవారు. మూడేళ్ల క్రితం ఆమె మరణించారు. కలిసొచ్చిన కారులోనే పోచారం శనివారం ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు.

రిక్షా తొక్కుతూ వచ్చి.. నామినేషన్

భువనగిరి: సీఎం కేసీఆర్ పాలనను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణ సమితి భువనగిరి అభ్యర్థిగా పూస శ్రీనివాస్ వినూత్నంగా నామినేషన్ వేశారు. శనివారం అర్ధనగ్నంగా రిక్షా తొక్కుతూ యాదాద్రి జిల్లా కేంద్రంలోని భువనగిరి రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణమైన సీఎం కేసీఆర్‌ను ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు.



అన్నింటికీ ఒకే ఒక్కడు కేసీఆర్



కొమ్మినేని శ్రీనివాసరావు

ఒకప్పుడు తెలంగాణ రాష్ట్ర సమితి (ప్రస్తుత భారత్ రాష్ట్ర సమితి) ఉప ప్రాంతీయ పార్టీ. కాంగ్రెస్, బీజేపీ జాతీయ పార్టీలు అయితే, ఉమ్మడి ఏపీలో తెలుగుదేశం అప్పట్లో అధికారంలో ఉన్న పెద్ద ప్రాంతీయ పార్టీ. విశేషం ఏమిటంటే చిన్న పార్టీగా ఉన్న టీఆర్‌ఎస్, పెద్ద పెద్ద పార్టీలను తనదారిలోకి తెచ్చుకోవడమే కాకుండా ఆ పార్టీల భవిష్యత్తు మీద బాగా దెబ్బ కొట్టగలిగింది. తెలుగుదేశం పార్టీ చివరికి తెలంగాణలోని శాసనసభ ఎన్నికలలో పోటీచేయడం లేదని చేతులెత్తేసింది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తెలంగాణలో పట్టు సాధిస్తున్నట్లే కనిపించి జారిపోయింది. ఇక కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దయనీయం. తెలంగాణ ఇస్తే అంతా తమదే అధికారమని భ్రమపడ్డ కాంగ్రెస్ పార్టీ కేసీఆర్ వేసిన ఉచ్చులో పడి విలవిలలాడుతోంది. దాని నుంచి బయటపడి అధికారం సాధించాలన్న తపనతో ఉన్న కాంగ్రెస్ చావో, రేవో తేల్చుకోవడానికి సిద్ధపడుతోంది. ఈసారి కనుక కాంగ్రెస్ అధికారంలోకి రాకపోతే, ఆ పార్టీ భవిష్యత్తు మరింత అంధకారంలో పడుతుందని క్యాడర్ భయపడుతోంది. దీని అంతటికి ఒకే ఒక్కడు కారణం అంటే ఆశ్చర్యం కాదు. ఆయనే బీఆర్‌ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ అని వేరే చెప్పనవసరం లేదు.

2001 నుంచే ఉద్యమానికి మళ్లీ ఊపిరి

ఎప్పుడో 1998లో కాకినాడలో బీజేపీ ఒక ఓటు, రెండు రాష్ట్రాలు అని తీర్మానం చేసింది. అప్పటికి కేసీఆర్ అసలు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరేవారే కాదు. ఆయన చంద్రబాబు నాయుడి కేబినెట్‌లో మంత్రి పదవితో సంతృప్తి చెంది రాజకీయం సాగించేవారు. 1999 శాసనసభ ఎన్నికలలో బీజేపీ పొత్తుతో మరోసారి టీడీపీ అధికారం పొందింది. అప్పుడు చంద్రబాబు ఈయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. కేవలం డిప్యూటీ స్పీకర్ పదవి మాత్రమే ఇచ్చారు. ఆ తరుణంలో ఆయనకు తెలంగాణ ఆలోచన బలంగా నాటుకుంది. 1969 నాటి ఉద్యమాన్ని పక్కనబెడితే, తదుపరికాలంలో కొందరు కాంగ్రెస్ నేతలు కానీ, ఇతరులు కానీ తెలంగాణ వాదాన్ని వినిపించినా దానిని ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. అయితే 2001లో కేసీఆర్ సొంత పార్టీనిపెట్టి సిద్దిపేట సీటుకు రాజీనామా చేసి ఉప ఎన్నికకు సిద్ధం అవడంతో ఏపీ చరిత్రలో పెద్ద మలుపునకు శ్రీకారం చుట్టినట్లయింది. సిద్దిపేటలో గెలిచి కేసీఆర్ సంచలనం సృష్టించడంతో ప్రత్యేక వాదులకు ఊపిరి వచ్చినట్లయింది. ఆ తరుణంలో కాంగ్రెస్‌లోని తెలంగాణ నేతలకు ప్రత్యేకవాదం ద్వారా ఎన్నికలలో గెలవవచ్చనిపించింది. అప్పటికే పదేళ్ల పాటు కాంగ్రెస్ అధికారంలో లేకపోవడంతో పార్టీ నేతలు టీఆర్‌ఎస్‌తో పొత్తు వైపు ఆలోచించడం జరిగింది. ఆ రకంగా కాంగ్రెస్ పార్టీని కేసీఆర్ తన దారిలోకి తెచ్చుకోగలిగారు. అప్పట్లో కాంగ్రెస్‌లో పవర్ ఫుల్‌గా ఉన్న గులాం నబీ ఆజాద్‌ను టీఆర్‌ఎస్‌తో పొత్తు కోసం కేసీఆర్ ఇంటికి సీనియర్ కాంగ్రెస్ నేతలు వెంకటస్వామి, డి.శ్రీనివాస్ వంటివారు తీసుకు వెళ్లారు. దాంతో కేసీఆర్ ప్రభ మరింత పెరిగింది.

2004లో కాంగ్రెస్‌తో టీఆర్‌ఎస్ పొత్తు చరిత్రాత్మకం

2004 ఎన్నికల్లో కాంగ్రెస్‌తో టీఆర్‌ఎస్ పొత్తు కుదరడం ఒక చారిత్రక సన్నివేశం. కేవలం ఒక్క సీటు మాత్రమే ఉన్న టీఆర్‌ఎస్‌తో పొత్తు కోసం కాంగ్రెస్ పాకులాడుతోందన్న భావన రావడంతో తెలంగాణవాదానికి మరింత బలం చేకూరింది. అప్పట్లో వైఎస్ రాజశేఖరరెడ్డి వంటి ప్రముఖులు టీఆర్‌ఎస్‌తో పొత్తు లేకున్నా కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని చెప్పినా తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఒప్పుకునేవారు కాదు. అంతగా వారిని టీఆర్‌ఎస్ భయపెట్టగలిగింది. పొత్తు సందర్భంగా కాంగ్రెస్, టీఆర్‌ఎస్‌లు అవగాహనకు వచ్చి ఒప్పందంపై సంతకాలు కూడా చేసుకున్నాయి. అప్పటి ప్రముఖ కాంగ్రెస్ నేత ప్రణబ్ ముఖర్జీ కర్ర విరగకుండా, పాము చావకుండా తెలివిగా ఒప్పందం తయారు చేశారు. దాంతో తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి కాదులే అని చాలా మంది అనేవారు. కరీంనగర్ సభలో సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలు తనకు తెలుసునని, అవి నెరవేరతాయని పరోక్షంగా ప్రత్యేక రాష్ట్ర సంకేతం ఇచ్చారు. ఆ తర్వాత ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. తెలంగాణలో టీఆర్‌ఎస్ కన్నా కాంగ్రెస్ పార్టీనే పెద్ద పార్టీగా ఉండేది. టీఆర్‌ఎస్‌కు 26 సీట్లే రాగా కాంగ్రెస్‌కు 48 సీట్లు వచ్చాయి. వైఎస్ మంత్రివర్గంలోనూ, అలాగే కేంద్ర మంత్రివర్గంలోనూ టీఆర్‌ఎస్ చేరింది.

రాజీనామా అస్త్రాలతో ఉద్యమం సజీవంగా

ఆ తర్వాత కాలంలో తెలంగాణ విషయంలో కేసీఆర్ గట్టిగా ఉన్నట్లు పలు సందర్భాలలో రుజువు చేసుకుని రాజీనామా అస్త్రాలు ప్రయోగించారు. చివరికి కాంగ్రెస్‌కు దూరం కూడా అయ్యారు. అలాంటప్పుడే ఆయన సమైక్యవాద పార్టీగా ఉన్న తెలుగుదేశం పార్టీని తన దారిలోకి లాగగలిగారు. ఆ రోజుల్లో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డిని తట్టుకుని నిలబడాలంటే టీఆర్‌ఎస్‌తో పొత్తు పెట్టుకోవల్సిందేనని తెలంగాణ టీడీపీ నేతలు గట్టిగా మాట్లాడే పరిస్థితిని కేసీఆర్ సృష్టించారు. అంతవరకు తమది సమైక్యవాద పార్టీ అని చెప్పుకున్న చంద్రబాబు నాయుడు ప్లేట్ మార్చి తెలంగాణకు అనుకూలంగా తీర్మానం చేశారు. తెలంగాణ తీర్మానం తర్వాతే పొత్తు అని కేసీఆర్ క్లాజ్ పెట్టడమే ఆయన గొప్పదనం. దానికి లొంగిపోవడం చంద్రబాబు బలహీనత. 2009లో టీడీపీ, సీపీఐ, సీపీఎంలతో కలిసి మహాకూటమిని ఏర్పాటు చేశారు. కానీ మహాకూటమి ఆ ఎన్నికలలో అధికారంలోకి రాలేకపోయింది.

2009లో గడ్డు పరిస్థితులను అనుకూలంగా మార్చుకుని..

2009లో వైఎస్సార్ తిరిగి గెలిచి ముఖ్యమంత్రి అయ్యారు. టీఆర్‌ఎస్ కేవలం పది అసెంబ్లీ, రెండు ఎంపీ సీట్లకు పరిమితం అయింది. దాంతో టీఆర్‌ఎస్ పని అయిపోయినట్లే అని అనుకున్నవారు కూడా లేకపోలేదు. కేసీఆరే దుకాణం బంద్ చేద్దామా అని అన్నట్లుగా ఒక పత్రిక పెద్ద కథనం కూడా ఇచ్చింది. కానీ అక్కడే పెద్ద మలుపు ఏమిటంటే వైఎస్సార్ హెలికాప్టర్ ప్రమాదంలో మరణించడం. తదుపరి కాంగ్రెస్ అధిష్టానం వైఎస్సార్ కుమారుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రి పీఠం అప్పగించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది. కానీ రోశయ్యకు, తదుపరి కిరణ్ కుమార్‌రెడ్డిలకు బాధ్యతలు ఇచ్చింది. ఈ పరిస్థితిని కేసీఆర్ తనకు పూర్తిగా అనుకూలంగా మలచుకుని మళ్లీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం, నిరసన దీక్షకు దిగడం, సోనియాగాంధీ తన పుట్టిన రోజున తెలంగాణ ప్రకటించడం జరిగిపోయాయి. అంతవరకు తెలంగాణ రాదనుకున్న ఆంధ్ర ప్రాంత ఎమ్మెల్యేలంతా రాజీనామాలు చేస్తున్నట్లు ప్రకటించి కొత్త అంకానికి తెరదీశారు. దాంతో కాంగ్రెస్ కాస్త తగ్గి శ్రీకృష్ణ కమిటీని నియమించింది.

అదే అదనుగా ఉద్యమానికి ఉధృత ఊపు

అప్పటి నుంచి కేసీఆర్ వేగంగా పావులు కదిపి తెలంగాణలోని అన్ని పార్టీలను ఏకం చేసి, జేఏసీని సృష్టించి ఉద్యమానికి ఊపు తెచ్చారు. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కాంగ్రెస్‌కు దూరం అయి సొంత పార్టీ పెట్టుకుని సవాల్ విసరడం, తదితర కారణాలతో కనీసం తెలంగాణలో అయినా అధికారంలోకి వస్తామన్న ఆశతో కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి శ్రీకారం చుట్టగా, బీజేపీ సహకరించింది. టీఆర్‌ఎస్‌ను విలీనం చేసుకోకుండా కాంగ్రెస్ తెలివితక్కువగా వ్యవహరించి రెంటికీ చెడ్డ రేవడిగా మిగిలింది.

కేసీఆర్ వ్యూహం ముందు ఆ మూడు పార్టీలూ చిత్తు

2014 ఎన్నికలలో కేసీఆర్ ఒంటరిగా పోటీచేసి అనూహ్యంగా అధికారంలోకి రావడం, తర్వాత ఓటుకు కోట్లు కేసు ద్వారా చంద్రబాబును హైదరాబాద్ నుంచి పంపించివేయడం, కాంగ్రెస్, టీడీపీ ఎమ్మెల్యేలను పలువురిని టీఆర్‌ఎస్‌లో కలిపేసుకోవడం, ప్రభుత్వ స్కీములు అమలు చేయడం ద్వారా తన పాలనను సుస్థిరం చేసుకున్నారు. 2018లో మరోసారి గెలిచి రెండు జాతీయ పార్టీలకు ముచ్చెమటలు పట్టించారు. ఇక ఇప్పుడు టీడీపీ పోటీలోనే లేమని చేతులెత్తేసింది. ఈ మొత్తం ప్రక్రియలో కేసీఆర్ వ్యూహం ముందు కాంగ్రెస్, బీజేపీ, టీడీపీల రాజకీయాలు వెలవెలబోయాయంటే ఆశ్చర్యం కాదు. ఇందులో కేసీఆర్ చాతుర్యం, చిత్తశుద్ధి సఫలం అయితే, మిగిలిన మూడు ప్రధాన పార్టీల అతి తెలివి వ్యవహారాలకు ప్రజలు చెక్ పెట్టారని చెప్పవచ్చు.

విలువలకు నిదర్శనం రావి జీవితం

భూస్వామి కుటుంబంలో పుట్టినా 500 ఎకరాలను దానమిచ్చారు

- ఎంపీగా పొందిన పింఛన్ డబ్బునూ పేదల కోసం ఖర్చు చేశారు
- చరమాంకంలోనూ తెలంగాణ అమరులకు సాయం చేయాలని నాటి సీఎం నేదురుమల్లిని కోరారు
- ఇప్పటి ఎన్నికల్లో విలువలకంటే డబ్బుకే ప్రాధాన్యత
- ప్రజలు విజన్ ఉన్న నాయకులను ఎన్నుకోవాలి

'సాక్షి'తో రావి నారాయణరెడ్డి మనవరాలు రావి ప్రతిభారెడ్డి

యంబ నర్సింహులు

కుటుంబం కోసం కాకుండా జీవితాంతం ప్రజల కోసం పరితపించిన తన తాత రావి నారాయణరెడ్డి జీవితం తనకు ఆదర్శమని ఆయన మనవరాలు రావి ప్రతిభారెడ్డి తెలిపారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా హరిజనులు, సామాన్యుల అభ్యున్నతి కోసం తపిస్తూ సాధారణ జీవితాన్ని గడిపారని.. ఎంపీగా పొందిన పింఛన్‌ను సైతం ప్రజల అవసరాల కోసం ఖర్చు చేసేవారని ఆమె గుర్తుచేసుకున్నారు. విలువలు, దార్శనికత కలిగిన రావి నారాయణరెడ్డి లాంటి నాయకులు అరుదుగా ఉంటారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి ప్రభావం తనపై ఎంతో ఉందని ప్రతిభారెడ్డి చెప్పారు. తాత చూపిన మార్గంలో పయనించాలని ఉద్యోగాన్ని వదిలేశానని, ఎన్నికల్లో పోటీ చేసే వారికి తెలంగాణ సాయుధ పోరాటం.. అందులో పాల్గొన్న వీరుల చరిత్ర తెలిసి ఉండాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆమె 'సాక్షి'తో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే...



నెహ్రూకన్నా ఎక్కువ ఓట్లు.. అయినా నిగర్వి..

రావి నారాయణరెడ్డి ఓ నిబద్ధత కలిగిన ప్రజానాయకుడు. నీతి, నిజాయతీ కోసం ప్రాణం ఇచ్చేవారు. విలువలకు ఆయన ప్రాధాన్యతను ఇచ్చే వారు. ఆయన 1952 ఎన్నికల్లో నల్లగొండ ఎంపీగా, ఆ తర్వాత భువనగిరి ఎమ్మెల్యేగా గెలిచారంటేనే ఆయన నీతి నిజాయతీకి నిలువెత్తు నిదర్శనంగా చెప్పవచ్చు. ఎంపీగా నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయన్న గర్వం ఆయనలో ఎప్పుడూ కనిపించేది కాదు.

హరిజనులను ప్రేమించే వారు..

భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ తాత సాధారణ జీవితం గడిపే వారు. తనకున్న 500 ఎకరాల భూమిని హరిజనులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఇంట్లో కార్లు కూడా ఉండేవి కాదు. ఆయనకు రెండు, మూడు జతల దస్తులే ఉండేవి. నానమ్మ బంగారు నగలను గాంధీజీ హరిజన సేవా సంఘానికి ఇచ్చారు. హిమాయత్‌నగర్‌లో మా ఇంటికి ఎప్పుడూ భువనగిరి నుంచి వచ్చే వారికి నానమ్మ అన్నం పెట్టేది. తినకుండా ఎవరినీ వెళ్లనిచ్చే వారుకాదు. తాత చివరి దశలో ఆస్పత్రిలో అనారోగ్యంతో ఉండగా అప్పటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి చూడటానికి వచ్చి నీకు ఏమైనా కావాలా అని అడిగితే కుటుంబం కోసం కాకుండా తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు సహాయం చేయాలని అడిగారు.

తాతయ్యతో ఎంతో అనుబంధం ..

చిన్నతనం నుంచి హిమాయత్‌నగర్‌లోని మా ఇంట్లో తాతయ్య రావి నారాయణరెడ్డి దగ్గరే పెరిగాను. నాపై ఆయన ప్రభావం ఎంతో ఉంది. నేను 8, 9 తరగతులు చదువుతున్న వయసులో హైదరాబాద్‌లో జరిగే బహిరంగ సభలు, సమావేశాలతో పాటు రెడ్డి హాస్టల్‌కు నన్ను ఎప్పుడూ తీసుకెళ్లేవారు. నిజాయితీగా ఉండాలని, అందరినీ సమానంగా చూడాలని నాకు చెప్పేవారు. ఆడపిల్లలకు చదువు అవసరమనేవారు. నన్ను కూడా బాగా చదువుకోమనే వారు. ఇంట్లో నానమ్మ రావి సీతాదేవి, మేనత్త రావి భారతి, అమ్మానాన్నలు రావి ఉర్మిల, సంతోష్‌రెడ్డిలు ఉండేవారు. అప్పుడున్న పరిస్థితులను చర్చించే వారు. స్త్రీలకు సమాన హక్కులు, విద్య, రైతాంగ సమస్యలు, సామాజిక విప్లవం, రాజకీయ చైతన్యం గురించి చెప్పేవారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా, విద్యా, వైద్యసౌకర్యాలపై చర్చించే వారు. ఆయా అంశాలు నాపై ఎంతో ప్రభావం చూపాయి. తాతయ్య ఆశయాల సాధన కోసం 17 సంవత్సరాలు చేసిన ఉద్యోగం వదిలి ఆయన చూపిన మార్గంలో నడవాలని నిర్ణయించుకున్నా.

అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలనుంది..

తాత కోరుకున్న సమ సమాజం కోసం పనిచేస్తా. తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన 4 వేల కుటుంబాలకు ఏదైనా మంచి చేయాలన్న తాత ఆలోచనలను ముందుకు తీసుకెళ్తా. బొల్లేపల్లిలోని పాఠశాలతో నాకు అనుబంధం ఉంది. దానికోసం నాకు ఏమైనా చేయాలని ఉంది. గత సంవత్సరం నుంచి టెన్త్ విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందిస్తున్నాం. జూన్ 4న తాత జయంతి సందర్భంగా టెన్త్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు రావి నారాయణరెడ్డి ఆడిటోరియంలో నగదు బహుమతులు అందజేశాం. బొల్లేపల్లిలో శిథిలావస్థలో ఉన్న తాత పుట్టిన ఇంటిని బాగు చేసి సంక్షేమ సెంటర్‌గా తీర్చిదిద్దుతా. అక్కడ స్త్రీల సాధికారత కోసం కంప్యూటర్ విద్య, కుట్టు పనులు నేర్పిద్దామనుకుంటున్నా.

నేటి రాజకీయం డబ్బుమయం..

ప్రస్తుతం రాజకీయాలు డబ్బులమయమయ్యాయి. తాత లాగా ముక్కుసూటిగా మాట్లాడే వారు ఇప్పుడు రాజకీయాల్లో నెగ్గలేరు. ప్రస్తుతం నాయకులు పార్టీలు మారడం ప్రజలను అయోమయానికి గురిచేస్తోంది. ప్రజలు సంక్షేమ పథకాలకు, డబ్బులకు అలవాటుపడ్డారు. ఓట్ల కోసం నాయకులు ఇస్తున్న డబ్బుతో చిన్నచిన్న అవసరాలు తీర్చుకుంటున్నారు. కానీ ఎవరికి ఓటు వేయాలో నిర్ణయం తీసుకోలేకపోతున్నారు. నా అభిప్రాయం ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ నాయకునికి ఐదేళ్ల కాలానికి చేసే అభివృద్ధి విజన్ ఉండాలి. ఎన్నికల్లో పోటీ చేసే వారికి తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర తెలిసి ఉండాలి. అలాంటి వారినే ప్రజలు ఎన్నుకోవాలి.

కాంగ్రెస్ ర్యాలీలో సీపీఎం జెండాలు

కాంగ్రెస్ అభ్యర్థికి సీపీఎం కార్యకర్తల స్వాగతం



నారాయణగూడెంలో సీపీఎం జెండా చేతబూని ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి

మునగాల: సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం బరాఖత్‌గూడెం, కృష్ణానగర్, నారాయణగూడెం గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. నారాయణగూడెంలో పద్మావతికి సీపీఎం కార్యకర్తలు మద్దతు ప్రకటించి ఘనస్వాగతం పలకడమే కాకుండా ఎర్ర జెండాలతో ర్యాలీలో పాల్గొన్నారు. ఒక దశలో అభ్యర్థి పద్మావతి కూడా సీపీఎం జెండా చేతపట్టుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసిన పలువురు.. కాంగ్రెస్, సీపీఎం మధ్య పొత్తు కుదిరిందా? అని చర్చించుకోవడం కనిపించింది.

రెండో రోజు 140 నామినేషన్లు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు శనివారం రెండోరోజు మొత్తం 119 నియోజకవర్గాల పరిధిలో 140 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు.

పొలిటికల్ వింతతంత్రం!



షుగర్ & పెప్పర్ ..:: యాసీన్

అనగనగా ఘనత వహించిన ఓ పెద్ద నేత. ఆయనకెంతో పలుకుబడి. ఎంతంటే... పెద్దపెద్దవాళ్లకే టిక్కెట్టు దొరకని టైమ్‌లోనూ... ఆయనతో పాటు ఇద్దరు కొడుకులకూ టిక్కెట్లు దొరికేంత! ఇంతా ఉండి... ఆయనకొకటే బెంగ. కొడుకులిద్దరికీ పాలిటిక్స్‌పై ఆసక్తే లేదు. వాళ్లకెప్పుడూ సినిమాల గోలే. మూవీలు చూస్తూ కాలం గడిపేసేవారు.

ఇంతలో 'ఫిల్మీ చాణక్య'అనే ఓ టీచర్ ఆ నేతను కలిశాడు. తన దిగులును దూరం చేస్తానంటూ హామీ ఇచ్చాడు. ఇవ్వాళ్రేపు సినిమాలదీ, డైలాగులదే కదా రాజ్యం. కాబట్టి సందర్భాన్ని బట్టి ఓ డైలాగూ... దానికి వివరణలా పంచతంత్రం లాంటి ఓ 'పొలిటికల్ వింతతంత్రం'బోధించాడు. దాని అబ్రిడ్జ్‌డ్ ఎడిషన్ ఇది...

డైలాగ్: – ఎప్పుడొచ్చామని కాదన్నయ్యా... టిక్కెట్టొచ్చిందా, లేదా?

చూడండి నాయనలారా! రాజకీయాల్లోకి రావాలనుకున్నాక... మీ పనితీరు ఎలా ఉండాలంటే... మీరే పార్టీలో ఉన్నప్పటికీ... మీ నియోజకవర్గంలో మీరు తప్పక గెలుస్తారనేలా మీ పనితీరుండాలి. అప్పుడు మీరు ఏ పార్టీలో ఉన్నారూ, ఎక్కణ్నుంచి వచ్చారూ అనే తారతమ్యాల్లేకుండా టిక్కెట్టిస్తారు. అధిష్టానం ధోరణి ఎలా ఉండేలా మీరెదగాలంటే...

ఎప్పుడూ పార్టీ కోసం పనిచేసినోడికి టిక్కెటివ్వడం రొటీన్. బట్ ఫర్ ఏ ఛేంజ్... పార్టీ మారి తాజాగా వచ్చినోడికే ఇద్దాం... అనేలా ఉండల్సాయనా మీ పనితీరు!!

డైలాగ్: ''మానవా... నీ ఇంట నిక్కముగ అమృతము లేదా?''

ఎన్నికలకు తగిన వనరులు సూచించుకోవాలంటూ ఈ డైలాగ్ సూచిస్తుంది. ఓన్స్... టిక్కెట్టు కూడా తెచ్చుకున్న తర్వాత... మనీ, మద్యం సమకూర్చుకోవడం, పంచడం చాలా అవసరం. అమృతమంటే మద్యమని వేరే చెప్పాలా? ఇక డబ్బులూ అమృతమంత రుచిగలవే కదా. అందుకే... ఓ సినిమా డైలాగులో చెప్పినట్టుగా... 'ఏటీఎమ్'అంటే.. ఎనీ టైమ్ మనీ, ఎనీ టైమ్ మందు.. అనేలా ఉండాలి నీ వనరులు.

డైలాగ్: నీకంటే తోపులెవరూ లేరిక్కడ. నీ టార్గెట్ మంత్రి పదవైతే, ఎయిమ్ ఫర్ సీఎం పోస్టు.

నువ్వు పోటీ చేసేది ఎమ్మెల్యే పదవికే. కానీ మామూలు ఎమ్మెల్యే సీట్ల కోసం పోటీ చేసేవారిలో కొందరు ఓడతారూ, మరికొందరు గెలుస్తారు. అదే ఒకడు సీఎం స్థాయి అభ్యర్థనుకో... వాడు గెలిచి తీరాల్సిందే. అందుకే నిన్ను నువ్వు ఓ సీఎం స్థాయి వ్యక్తిగా పనిచేశావనుకో... అప్పుడు ఎమ్మెల్యేగా కచ్చితంగా గెలుస్తావ్.

డైలాగ్స్: బాబాయ్... ఎన్నాళ్లుంటావ్?
...ఎలక్షన్స్ కదమ్మా... జస్ట్ అయిపోయేవరకు.

ఏదైనా పార్టీలో ఎన్నాళ్లుండాలన్నది ఆ రెండు అంశాల మీద ఆధారపడి ఉంటుంది. ఒకటి అక్కడ మనకు దొరికే ప్రాధాన్యం. రెండోది... గెలిచేందుకు ఉన్న అవకాశం. అందుకే ఈ రెండింటి మీద ఆధారపడి మనం పార్టీలో ఉండాలి. అందుకే ఈ కంటిన్యుయేషన్ డైలాగ్‌నూ గుర్తుపెట్టుకోండి.
...అభ్యర్థులదేముంది... సీజన్‌లాంటోళ్లు వస్తారూ, పోతారు.
కానీ పదవి చెట్టు... పర్మినెంటు.

మార్చి, జూలై, నవంబర్ నెలల్లో... క్యాలెండర్లో కాగితాలు మారగానే కాలాలే... ఐ మీన్ సీజన్లే మారిపోతాయి. అది ప్రకృతి సహజం. అలాంటిది మనం పార్టీలు మారకపోతే ఎలా?

డైలాగ్: శత్రువులెక్కడో ఉండర్రా... సీఎం అభ్యర్థుల రూపంలో పార్టీలోనే ఉంటారు.

ఇప్పుడు మీరు గెలుపొందిన కీలక నేతలు. అనేకమంది శత్రువులు చుట్టూ ఉంటారు. ప్రతి ఒక్కరితో జాగ్రత్తగా, అప్రమత్తంగా ఉండాలనే సూచననిస్తుందీ డైలాగ్.

ఇంతవరకూ విన్నాక నేత కొడుకులిద్దరికీ అమిత జ్ఞానోదయమయ్యింది. అప్పుడు వాళ్లన్నారూ... ''దేవా... తావకంబగు సేవా విశేషమున వింతలాభము, వింతభేదము, వింతతంత్రంబు వినంగని, మనంబున ఘనంబగు మోదంబు నొందితిమి. ఎట్టకేలకు పరిణత నేతలు తమ ప్రజలతో పలకాల్సిన చిట్టచివరి మాట చెప్ప''మనిన ఆ ఫిల్మీ చాణక్య నుడివిన క్లైమాక్స్ డైలాగ్ ఏమిటంటే...
''తెలీదూ... గుర్తులేదూ... మర్చిపోయా''

జంగ్ తెలంగాణ పంచతంత్రం



మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో శుక్రవారం రాత్రి జరిగిన బహిరంగసభకు హాజరైన మద్దతుదారులతో ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్



రాజస్తాన్‌లోని బికనీర్ జిల్లా బీకనీర్(తూర్పు)నియోజకవర్గానికి నామినేషన్ వేసేందుకు వచ్చిన దంపతులు వీరు. భర్త భగవాన్ సింగ్ హడ్లా పబ్లిక్ పొలిటికల్ పార్టీ తరఫున, భార్య ఛాలూ కన్వర్ స్వతంత్ర అభ్యర్థిగా రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

కాంగ్రెస్ పాలిత రాజస్తాన్‌లో ఎలాగైనా ఈసారి అధికారం చేజిక్కించుకోవాలని బీజేపీ పట్టుదలగా ఉంది. ఓటర్లను ఆకట్టుకునేందుకు అనేకానేక పథకాలు ప్రకటిస్తున్న సీఎం అశోక్ గెహ్లోత్‌ను ఎదుర్కోవాలంటే నేతలంతా ఏకమవడమే మార్గమన్న అభిప్రాయానికి వచ్చింది. ఈ క్రమంలో వసుంధర రాజె సహా రాష్ట్ర పార్టీలోని ఐదుగురు ముఖ్య నేతలనూ ఒక్కతాటిపైకి తెచ్చే ప్రయత్నాల్లో పడింది. ఈ నేపథ్యంలో వారిపై ఫోకస్...

వీరిమీదే బీజేపీ ఆశలు

- రాజస్తాన్‌లో కీలకంగా మారిన ఐదుగురు నేతలు
- సమైక్యంగా గెలిపిస్తారని అధిష్టానం ఆశలు



రాజస్తాన్ రాజధాని జైపూర్‌లోని హవా మహల్ నియోజకవర్గానికి శనివారం నామినేషన్ పత్రాలు దాఖలు చేసేందుకు వచ్చిన బీజేపీ అభ్యర్థి స్వామి బాల్‌ముకుంద్ ఆచార్య

వసుంధర... జనాకర్షక నేత



70 ఏళ్ల వసుంధర రాజె సింధియా రాష్ట్ర బీజేపీలో సీనియర్ నాయకురాలు. రెండుసార్లు సీఎంగా చేశారు. 2003లో తొలిసారి సీఎం అయినప్పటి నుంచీ 20 ఏళ్లుగా రాష్ట్రంలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. నేటికీ రాజస్తాన్ బీజేపీలో కరిష్మా ఉన్న నాయకురాలు వసుంధర మాత్రమే. అంతేగాక ప్రజాదరణ విషయంలో ఇప్పటికీ ఆమెకు తిరుగులేదనే చెప్పాలి. మధ్యప్రదేశ్‌లోని సింధియా రాజ కుటుంబీకురాలైన ఆమె ధోల్‌పూర్ రాజ వంశానికి కోడలిగా వచ్చారు. పలుసార్లు ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిచారు. సీఎం అవకముందు కేంద్ర మంత్రిగానూ చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ప్రభుత్వాన్ని ఓటర్లు గద్దె దించిన నాటినుంచీ పార్టీ కార్యక్రమాల్లో వసుంధర పెద్దగా కన్పించడం లేదు. ఆమె అనుయాయులను కూడా రాష్ట్ర పార్టీ నాయకత్వం పక్కన పెట్టింది. కానీ ఈ ఎన్నికల్లో వసుంధర అనుభవాన్ని, అవసరాన్ని గుర్తించిన బీజేపీ నాయకత్వం ఆమె అనుయాయుల్లో అత్యధికులకు టికెట్లిచ్చింది. రాజస్తాన్‌లో అధికార పార్టీ ఓడిపోయే సంప్రదాయం కొనసాగి బీజేపీ నెగ్గితే సీఎం రేసులో వసుంధర ముందుండే అవకాశముంది.



రాజేంద్ర రాథోడ్

అసెంబ్లీలో విపక్ష నేత. ఏడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన రాజ్‌పుత్ నేత. 1990 నుంచి ఒక్కసారి కూడా ఓడలేదు. 68 ఏళ్ల రాథోడ్‌కు రాజ్‌పుత్‌లలో చాలా పట్టుంది. తొలుత జనతాదళ్‌లో ఉన్నా 1990ల్లో బీజేపీలో చేరారు. వసుంధరకు సన్నిహితునిగా పేరుబడ్డారు. ఈసారి సీఎం రేసులో లేనని స్పష్టం చేశారు. ప్రశ్నపత్రాల లీకేజీ, శాంతిభద్రతలు తదితర అంశాల్లో గెహ్లోత్ సర్కారును ఎప్పటికప్పుడు ఇరుకున పెడుతూ వస్తున్నారు. జాట్లు, ముస్లింల ఓట్లను కూడా బీజేపీకి అనుకూలంగా సంఘటితం చేయగల నేతగా చెబుతుంటారు.



సతీశ్ పునియా

59 ఏళ్ల సతీశ్ పునియా 2023 దాకా రాష్ట్ర బీజేపీ చీఫ్. ఆరెస్సెస్‌కు సన్నిహితుడు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో పలువురు బీజేపీ అగ్ర నేతలు ఓటమి చవిచూడగా పునియా మాత్రం తొలిసారి ఎమ్మెల్యేగా నెగ్గడం విశేషం! వసుంధరతో ఉప్పూ నిప్పుగా ఉంటూ వస్తున్నారు. ఆమె అనుయాయుల్లో పలువురిని ఏకంగా పార్టీ నుంచి సాగనంపడమే గాక వ్యతిరేకులను అందలమెక్కించారు. జాట్ నేతగా ఆ సామాజికవర్గం ఓట్లను ప్రభావితం చేయగలరు.



సీపీ జోషి

ఈ 47 ఏళ్ల నేతను 2023లో రాజస్తాన్ బీజేపీ చీఫ్‌గా చేయడం చాలామందిని ఆశ్చర్యపరిచింది. సీపీ జోషి రెండుసార్లు ఎంపీగా నెగ్గారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాతో కలిసి రాష్ట్రమంతటా పర్యటిస్తూ పార్టీలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునే పనిలో పడ్డారు. అయితే టికెట్లు రాని పలువురు ఆశావహులు అందుకు జోషియే కారకుడని ఆరోపిస్తుండటం అధిష్టానికి తలనొప్పిగా మారింది.



గజేంద్రసింగ్ షెకావత్

కొంతకాలంగా రాజస్తాన్ బీజేపీలో ప్రముఖంగా విన్పిస్తున్న పేరిది. 56 ఏళ్ల షెకావత్ సీఎం అశోక్ గహ్లోత్ కంచుకోట అయిన జోధ్‌పూర్ నుంచి రెండుసార్లు ఎంపీగా నెగ్గారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో గెహ్లోత్ కుమారుడు వైభవ్‌ను ఓడించారు. వసుంధర రాజెతో అంతగా సత్సంబంధాల్లేవు. ఆ కారణంగానే 2018 అసెంబ్లీ ఎన్నికల అనంతరం ఆయనను రాష్ట్ర పార్టీ చీఫ్‌గా చేయాలని అధిష్టానం అనుకున్నా వీలు పడలేదు. కేంద్ర మంత్రిగా ఉన్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్



ఝలరపటన్ నియోజకవర్గానికి నామినేషన్ వేసేందుకు వెళ్తూ బాలాజీ ఆలయంలో పూజలు చేస్తున్న రాజస్తాన్ మాజీ సీఎం వసుంధరా రాజె

మిజోరంలో ఏర్పాటయ్యేది కాంగ్రెస్ ప్రభుత్వమే

పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ ధీమా

ఐజ్వాల్: మిజోరం అసెంబ్లీకి ఈ నెల 7వ తేదీన జరగనున్న ఎన్నికల అనంతరం ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ చెప్పారు. శనివారం ఐజ్వాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 2014లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఈశాన్య రాష్ట్రాల్లో మొదటిసారిగా మిజోరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'ఒకే దేశం, ఒకే భాష, ఒకే పౌరస్మృతి, ఒకే సంస్కృతి అన్న సిద్ధాంతాన్ని కాంగ్రెస్ వ్యతిరేకిస్తుంది. మేము ఏకరూపతకు వ్యతిరేకం. భిన్నత్వాన్ని కాపాడుకుంటూ ఐక్యంగా ఉండగలమని నమ్ముతున్నాం'అని థరూర్ చెప్పారు. అందరి బ్యాంకు అకౌంట్లలో రూ.15 లక్షల జమ, రెండు కోట్ల ఉద్యోగాల కల్పన వంటి ఎన్నికల హామీల అమలులో బీజేపీ ఘోరంగా విఫలమైందన్నారు. యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామన్నా ఎంఎన్ఎఫ్ ఆ హామీని నెరవేర్చలేకపోయిందన్నారు.

ఈడీ దాడులు కాంగ్రెస్‌ను ఆపలేవు: ఖర్గే

బాలాఘాట్/డిండోరి: బ్రిటిష్ పాలకులనే కాంగ్రెస్ వెళ్లగొట్టిందని, ఛత్తీస్‌గఢ్‌లో దాడులతో పార్టీ శ్రేణులు బెదిరిపోరని ఆ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌తోపాటు మధ్యప్రదేశ్‌లోనూ గెలుపు సాధిస్తామని అన్నారు. నక్సల్ ప్రభావిత బాలాఘాట్ జిల్లా కటంగి, మధ్యప్రదేశ్‌లోని గిరిజన ప్రాబల్య డిండోరి జిల్లా షాపురలో జరిగిన ఎన్నికల ర్యాలీల్లో ఆయన మాట్లాడారు.


సాక్షి
హైదరాబాద్
ఆదివారం । 5 । నవంబర్ । 2023

పుచ్చుకున్నోళ్లకు పుచ్చుకున్నంత!



పండగలన్నింటిలో.. ఎన్నికల పండగే వేరయా అన్నట్లు.. తిన్నోళ్లకు తిన్నంత. పుచ్చుకున్నోళ్లకు పుచ్చుకున్నంత! ఎలక్షన్ ఫెస్టివల్ స్పెషల్ ఇదే మరి. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం.. రాత్రికి మందు.. నెల రోజుల పాటు జాతరే. నగరంలోని కృష్ణానగర్, ఇందిరానగర్, ఫిలింనగర్ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సినీ కార్మికులు, కూలీలు, రోజువారీ కార్మికులు ఉంటారు. ఏ అడ్డా మీద చూసినా ఇప్పుడు వీరు కనిపించడం లేదు. రోజుకో పార్టీ ర్యాలీలో, ప్రచారాల్లో పాల్గొంటున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. జనాన్ని సమీకరించే ఏజెంట్లే ఇప్పుడు నేతలకు తలనొప్పిగా మారారు. ఎంతగా అంటే రెండు రోజుల క్రితం జరిగిన ఓ పార్టీ ఎన్నికల ప్రచారంలో 300 మంది కార్యకర్తల పేర్లు రాసి ఇచ్చాడు ఓ ఏజెంట్ ఇందులో చనిపోయిన వారి పేర్లు చూసి సదరు నేత బిత్తరపోయాడు.. ఇదేం లెక్కయ్యా... చచ్చినోళ్ల పేర్లు రాసుదేందయ్యా అని అనగానే సదరు ఏజెంట్ నేత నీళ్లు నములుతూ అక్కడి నుంచి జారుకున్నాడు. ఇదే సరైన సమయమంటూ మరికొందరు లీడర్లు అంతమందికి భోజనం పెట్టాం... ఇంత మందికి భోజనం పెట్టామంటూ నేతల దగ్గర డబ్బులు వసూలూ చేస్తున్నారు. దీంతో కొన్ని పార్టీల నేతలు డబ్బుల వ్యవహారాలకు డివిజన్ల వారీగా ఇన్‌చార్జులను నియమించారు. ఆయా ప్రాంతాల్లో ఏ కార్యక్రమం జరిగినా సదరు ముఖ్య నేతవద్దకు వీరెవ్వరూ రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.
– బంజారాహిల్స్

ఇక్కడ ఎమ్మెల్యే పాత్ర పరిమితమే!



సికింద్రాబాద్ కంటోన్మెంట్ రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలకు భిన్నమైంది. మిలిటరీ ఆధిపత్యం, కేంద్ర ప్రభుత్వ అధికారుల అజమాయిషీలో పాలన సాగుతుందిక్కడ. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల పాత్ర పరిమితంగానే ఉంటుంది. కంటోన్మెంట్ ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, తాగునీరు ఇలా మౌలిక సదుపాయాలు, అభివృద్ధి పనులు అన్నీ కంటోన్మెంట్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగుతాయి. కీలకమైన బోర్డు సమావేశాలకు ఎంపీ, ఎమ్మెల్యేలను ప్రత్యేక ఆహ్వానితులుగా అనుమతించినా, వీరికి ఓటింగ్ పవర్ ఉండదు. 2009 వరకు ఈ నియోజకవర్గంలో కంటోన్మెంట్ బోర్డు ప్రాంతం 40 శాతమే ఉండేది. పునర్విభజన అనంతరం 80 శాతం బోర్డు ప్రాంతంతో ఈ నియోజకవర్గం రూపురేఖలు మారాయి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఆఖరి డివిజన్ (150 డివిజన్) అయిన మోండా మార్కెట్ మాత్రమే ఈ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. సంక్షేమ పథకాల అమలు తప్ప అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం పాత్రే లేదు. నిధుల కేటాయింపునకు అడ్డంకులు ఏమీ లేకపోయినా గత తొమ్మిదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం కంటోన్మెంట్‌కు ఎలాంటి నిధులు కేటాయించలేదు. ఎమ్మెల్యే నిధులతో చేపట్టే పనులకు సైతం బోర్డు ఉన్నతాధికారుల ఆమోదం ఉండాల్సిందే. ఈ నేపథ్యంలో కంటోన్మెంట్ ప్రాంతంలో ఎమ్మెల్యే కంటే కూడా బోర్డు సభ్యులకే అధిక ప్రాధాన్యం ఉంటుంది.
– కంటోన్మెంట్

జూబ్లీహిల్స్ బరిలో కరాటే క్వీన్?



సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని జూబ్లీహిల్స్ స్థానానికి మహిళా అభ్యర్థిని రంగంలో దింపేందుకు మజ్లిస్ పార్టీ కసరత్తు చేస్తోంది. కాంగ్రెస్ నుంచి భారత క్రికెట్ మాజీ కెప్టెన్ అజహరుద్దీన్ బరిలో దిగుతుండటంతో ఈ స్థానం ప్రధాన రాజకీయ పక్షాలకు ప్రతిష్టాత్మకంగా మారింది. తొలిసారిగా నగర అసెంబ్లీ ఎన్నికల్లో ఓ మహిళకు అవకాశం ఇచ్చేందుకు మజ్లిస్ పార్టీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానాన్ని జాతీయ కరాటే చాంపియన్‌ను సాధించిన సయ్యదా ఫలక్ అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తోంది. మూడేళ్ల క్రితమే సయ్యదా ఫలక్ మజ్లిస్ పార్టీలో చేరారు. పార్లమెంట్‌లో ముస్లిం గొంతుకగా అసదుద్దీన్ ప్రజా అంశాలను లేవనెత్తే ఏకైక నాయకుడు' అంటూ కొనియాడి పార్టీ అధిష్టానాన్ని ఆకట్టుకున్నారు ఆమె. ఉమ్మడి పౌరసత్వానికి వ్యతిరేకంగా హైదరాబాద్‌తో దేవబంద్, ఢిల్లీ, షాహీన్‌బాగ్‌లలో జరిగిన నిరసన కార్యక్రమాలకు నాయకత్వం వహించి పార్టీ దృష్టిని ఆకర్షించారు. దీంతో ఫలక్ అభ్యర్థిత్వం వైపు మజ్లిస్ మొగ్గు చూపి ఆమె పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

మా డిమాండ్లు పట్టించుకోండి



శంషాబాద్: రాష్ట్రంలో 4.2 లక్షల మంది ఉన్న గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం కార్మికుల డిమాండ్లను రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలని క్యాబ్ డ్రైవర్లు గళం విప్పారు. సాంఘిక భద్రత బిల్లును రూపొందించాలని కోరుతూ ఎయిర్‌పోర్టులో ఆందోళనకు దిగారు. క్యాబ్ సంస్థల తీరుతో తమ జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయన్నారు. శనివారం మధ్యాహ్నం ఓలా, ఉబర్, ర్యాపిడో తదితర సంస్థలకు చెందిన క్యాబ్ సర్వీసులను నిలిపివేశారు. తెలంగాణ గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ సలావుద్దీన్ మాట్లాడుతూ.. గిగ్ అండ్ ఫ్లాట్‌ఫాం కార్మికులు సామాజిక భద్రతను కోరుతున్నారన్నారు. తమ సమస్యలను ఇప్పటికే అన్ని రాజకీయ పార్టీలకు నివేదించినా పరిష్కారం కోసం ఎలాంటి ప్రకటనలు చేయడం లేదన్నారు. అగ్రిగేటర్లు (ఫ్లాట్‌ఫాం యజమానులు) కార్మిక సంఘాలు, ప్రభుత్వ ప్రతినిధులతో త్రైపాక్షిక బోర్డును నియమించాలన్నారు. కార్మికులకు సాంఘిక భద్రతను రూపొందించి అమలు చేసే బాధ్యతను బోర్డు చేపట్టాలన్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు నడిపించే క్యాబ్ డ్రైవర్లకు ఆదాయం ఎంతమాత్రం గిట్టుబాటు కావడం లేదని పేర్కొన్నారు.

జి.ఎస్.మెల్కోటే.. సపరేటే!



మీకు తెలుసా

1952లో ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి మొదటి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన జి.ఎస్.మెల్కోటే పూర్తి పేరు గోపాలయ్య సుబ్బు కృష్ణ మెల్కోటే. 1901 అక్టోబర్ 15న అప్పటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని బరంపురం (ప్రస్తుతం ఒడిశా రాష్ట్రం)లో జన్మించారు. విద్యాభ్యాసం కోసం హైదరాబాద్‌కు వచ్చి ఉస్మానియా యూనివర్సిటీలో 1927లో ఎల్ఎంఎస్ పూర్తి చేశారు. అనంతరం స్వాతంత్య్ర సంగ్రామంలో చురుకుగా పాల్గొన్నారు. హోంరూల్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి 1952లో కె.సీతయ్య గుప్తాపై విజయం సాధించారు. అప్పటి హైదరాబాద్ రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగానూ పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఏర్పడే 1956 వరకు ఆయన మంత్రిగా పని చేశారు. 1962లో రాయచూర్ నుంచి, 1967, 1977లలో హైదరాబాద్ స్థానాల నుంచి మూడుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1970లో ఎంపీ పదవికి, కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అప్పటి తొలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. అనంతరం అప్పటి చెన్నారెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా సమితిలో చేరారు. 1982 మార్చి 9న మృతి చెందారు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. ఆయన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖకు అధ్యక్షుడిగానూ పని చేశారు. పతంజలి యోగా రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌ను అభివృద్ధి చేశారు. ఆయన భార్య విమలాబాయి కూడా స్వాతంత్య్ర సమరయోధురాలు. భర్తతో కలిసి పలు స్వాతంత్య్ర పోరాటాల్లో పాల్గొన్నారు. ఆమె హైదరాబాద్ రాష్ట్రం సోషల్ వెల్ఫేర్ అడ్వైజరీ బోర్డు మొదటి చైర్ పర్సన్‌గా ఎన్నికయ్యారు. 92 ఏళ్ల వయసులో 2003 జనవరి 12న ఆమె మరణించారు.
– ముషీరాబాద్





హ్యాట్రిక్ సాధిస్తా

గోషామహల్ బీజేపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే రాజాసింగ్, కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్‌తో కలిసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. అబిడ్స్ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని గోషామహల్ ఆర్ఓ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి వి.విక్టర్‌కు ఆయన నామినేషన్ పత్రాలు అందజేశారు. అనంతరం రాజాసింగ్ మాట్లాడుతూ.. గోషామహల్ నుంచి మూడోసారి గెలిచి హ్యాట్రిక్ సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. –అబిడ్స్



దేశానికే ఆదర్శంగా తెలంగాణ

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శనివారం శేరిలింగంపల్లి బీఆర్ఎస్ బూత్ కమిటీల సమావేశాన్ని ఎమ్మెల్యే, ఆ పార్టీ అభ్యర్థి ఆరెకపూడిగాంధీ ఆధ్వర్యంలో మియాపూర్‌లోని నరేన్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు.



టికెట్ ఎట్టా?

ఖరారులో తకరారు!

- ప్రధాన పార్టీల్లో క్షణ క్షణం.. నిరీక్షణం
- రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించని బీఆర్ఎస్
- మూడు సీట్లను పెండింగ్ పెట్టిన ఎంఐఎం
- రెండింట తుది నిర్ణయం తీసుకోని కాంగ్రెస్
- జనసేన పొత్తుతో బీజేపీలో సతమతం
- నామినేషన్ల దాఖలుకు మిగిలింది 5 రోజులే

సాక్షి, సిటీబ్యూరో: నామినేషన్లు దాఖలు చేయడానికి ఐదు రోజుల గడువు మాత్రమే ఉంది. అయినప్పటికీ గ్రేటర్ పరిధిలోని అనేక నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఖరారు కాకపోవడంతో ఆయా పార్టీల నుంచి టికెట్లను ఆశిస్తున్న వారు ఆందోళనలో ఉన్నారు. బీఫాం చేతికొచ్చేంత వరకు ఏ క్షణాన ఏ ముప్పు ముంచుకొస్తుందోనని బిక్కుబిక్కుమంటున్నారు. ఆ పార్టీ ఈ పార్టీ అని కాకుండా నాలుగు ప్రధాన పార్టీల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అధికార బీఆర్ఎస్ ఆగస్టులోనే అభ్యర్థులను ప్రకటించినప్పటికీ నాంపల్లి, గోషామహల్ స్థానాలను పెండింగ్‌లో ఉంచింది. నేటికీ వాటికి అభ్యర్థులనే ప్రకటించలేదు. టికెట్లు ప్రకటించిన వారిలో బీఫాంల పంపిణీ కూడా దాదాపుగా పూర్తి కావచ్చినప్పటికీ, పాతబస్తీ పరిధిలోని చార్మినార్, చాంద్రాయణగుట్ట, మలక్‌పేట, బహదూర్‌పురా, యాకుత్‌పురా, కార్వాన్ అభ్యర్థులకు ఇంత వరకు బీఫారాలను జారీ చేయలేదు. దాంతో బీఫాం చేతికందేంత వరకు ఎప్పుడేం జరుగుతుందోనన్న ఆందోళనలో అభ్యర్థులున్నారు. ఇక గోషామహల్, నాంపల్లి అభ్యర్థుల ఎంపికపై ఉత్కంఠ వీడలేదు. అభ్యర్థుల ఖరారుపై అధిష్టానం తేల్చకపోవడంతో ఆశావహుల్లో గుండెల్లో రైళ్లు పరుగిడుతున్నాయి.

ఎంఐఎంలో మూడు పెండింగ్

నగర రాజకీయాల్లో కీలకపాత్ర పోషించే ఎంఐఎం తొమ్మిది స్థానాల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, బహదూర్‌పురా, రాజేంద్రనగర్, జూబ్లీహిల్స్‌లకు ఇంకా అభ్యర్థులను ఖరారు చేయలేదు. అభ్యర్థుల ఖరారుకు మరో రెండు, మూడు రోజులు పట్టే అవకాశం కనిపిస్తోంది.

కాంగ్రెస్‌లోనూ రెండు

కాంగ్రెస్ పార్టీ సైతం పాతబస్తీలోని చార్మినార్‌తో పాటు గ్రేటర్ పరిధిలో కలిసి ఉన్న పటాన్‌చెరు నియోజకవర్గానికి అభ్యర్థిని వెల్లడించలేదు.

బీజేపీకి జనసేనతో కిరికిరి

- ఇక మరో ప్రధాన ప్రతిపక్షం బీజేపీ సైతం నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఆపార్టీ జనసేనతో పొత్తు కుదుర్చుకోవడంతో దానికి ఏయే సీట్లు కేటాయిస్తారోనన్న టెన్షన్‌తో బీజేపీ ఆశావహులున్నారు. అత్యధిక ఓటర్లున్న శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, మల్కాజిగిరి, మేడ్చల్‌తోపాటు కంటోన్మెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను వెల్లడించాల్సి ఉంది.
- జనసేన శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి స్థానాలను కోరుతున్నట్లు తెలిసి బీజేపీ శ్రేణులు గందరగోళంలో మునిగాయి. ఎట్టకేలకు శేరిలింగంపల్లి సెగ్మెంట్‌ను జనసేనకు వెళ్లకుండా ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి అధిష్టానంతో జరిపిన సంప్రదింపులు ఫలించినట్లు సమాచారం. వివిధ కారణాలతో నగరంలోని నాలుగు ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఎప్పుడు ఎలాంటి పరిణామాలు చోటుచేసుకోనున్నాయోననే చర్చ జరుగుతోంది.

సారొస్తున్నారు!

సిటీలో సీఎం పర్యటన ఖరారు



సాక్షి, సిటీబ్యూరో: బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ పర్యటన ఖరారైంది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ నెల 14న ఆయన ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొంటారు. 19న కల్వకుర్తిలో, 22న తాండూరు, కొడంగల్, పరిగిలలో, 23న మహేశ్వరం, వికారాబాద్, పటాన్‌చెరు సభల్లో పాల్గొననున్నారు. 25న హైదరాబాద్ జిల్లాలో పబ్లిక్ మీటింగ్ నిర్వహించనున్నారు. 27న షాద్‌నగర్, చేవెళ్ల నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నిర్వహించే ఈ సభల్లో ఆయన పాల్గొని ప్రసంగించనున్నారు. ఎన్నికల వేళ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ సభలను విజయవంతం చేసేందుకు ఆయా నియోజకవర్గాల అభ్యర్థులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. సభలకు భారీగా జన సమీకరణ చేసి ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించాలని భావిస్తున్నారు.

రెడీ మిక్స్ ప్లాంట్‌లో దారుణం

- క్లీనింగ్ చేస్తుండగా మిషన్ ఆన్ చేసిన ఆపరేటర్
- ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే దుర్మరణం
- గుర్తు పట్టలేనంతగా నుజ్జునుజ్జయిన మృతదేహాలు
- నిర్మాణ సంస్థపై మృతుల బంధువుల దాడి



ప్రమాదం జరిగిన రెడీమిక్స్ ప్లాంట్, (ఇన్‌సెట్‌లో) మృతుడు మారంట బేటా సోరెన్

మణికొండ: ఓ నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసుకున్న రెడీమిక్స్ ప్లాంట్‌ను శుభ్రం చేస్తున్న కార్మికులను గమనించకుండా.. దానిని ఆపరేటర్ ఆన్ చేయటంతో వారు అందులోనే నుజ్జునుజ్జుగా మారి మృతి చెందిన విషాద ఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పుప్పాలగూడలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఝార్ఖండ్ రాష్టానికి చెందిన మారంట బేటా సోరెన్ (30), సుశీల్ ముర్మ (29)లు పుప్పాలగూడలో టవర్‌ల నిర్మాణం చేస్తున్న ఏఎస్‌బీఎల్ స్పెక్ట్రా సంస్థలో కొంత కాలంగా పని చేస్తున్నారు. శనివారం ఉదయం 8 గంటలకు విధులకు వెళ్లిన వారు రెడీమిక్స్ కాంక్రీట్‌ను మిక్స్ చేసే యంత్రంలోకి దిగి దానిని నీటితో శుభ్రం చేస్తున్నారు. ఆ విషయాన్ని పట్టించుకోకుండా రెడీమిక్స్ ఆపరేటర్ ఆన్ చేశాడు. దాంతో మారంగ బేటా సోరెన్, సుశీల్ ముర్మ అందులో కూరుకుపోయి నుజ్జునుజ్జు మారిమృతి చెందారు. పక్కనే పనిచేస్తున్న వారి బంధువు మాఝి ముర్మ గమనించి వెళ్లి చూడగా ఇద్దరూ అప్పటికే మృతిచెందారు. అతనితో పాటు అక్కడే పని చేస్తున్న తోటి కార్మికులు, మృతుల బంధువులు నిర్మాణ సంస్థ కార్యాలయంలో ఫర్నిచర్ ధ్వంసం చేసి ఆందోళనకు దిగారు. పాటు ఆపరేటర్‌పై దాడికి పాల్పడ్డారు. మాఝి ముర్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి..

పుప్పాలగూడ ఎస్‌బీఎల్ స్పెక్ట్రా నిర్మాణ సంస్థలోని రెడీమిక్స్ ప్లాంట్‌లో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు పి.పర్వతాలు, జిల్లా కార్యదర్శి ఎస్.మల్లేష్‌లు డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి బతుకుదెరువు కోసం ఛవచ్చిన కార్మికుల భద్రతకు నిర్మాణ సంస్థలు సరైన జాగ్రత్తలు తీసుకోవటం లేదని వారు ఆరోపించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున పరిహారంతో పాటు చట్ట ప్రకారం వచ్చే ఎక్స్‌గ్రేషియాను ఇవ్వాలన్నారు.

ఓటు పాట వేరయా!


పాటల పల్లకిలో నేతల మోత!

- అభ్యర్థులు వేరైనా బాణీ ఒక్కటే
- ఒకే రాగం.. ఒకే తాళం.. ఒకే పాట
- ఓ చోట కీర్తిస్తారు.. మరో చోట పొగిడేస్తారు
- సందట్లో సడేమియాలు ఎందరో..
- కళాకారులపైనా కమీషన్ల కక్కుర్తి

సాక్షి, సిటీబ్యూరో: ఎన్నికల ప్రచారంలో పాటలు పల్లకీలను మోస్తున్నాయి. అభ్యర్థులను ఆకాశానికెత్తేస్తున్నాయి. అధికార పక్షం, ప్రతిపక్షం, విపక్షం.. ఏ పక్షమైనా సరే బరిలో నిలిచిన వారిని కీర్తిస్తూ పాడే ఆరున్నొక్క రాగాలు గల్లీల్లో, బస్తీల్లో మార్మోగుతున్నాయి. అభ్యర్థులు, అర్థాలు వేరైనా అన్ని పాటలు ఒకే బాణి. ఒకే రాగం, ఒకే తాళంలో ఉండడంతో ఏ పాటు ఎవరిని కీర్తిస్తుందో, ఇంకెవరిని తెగిడేస్తుందో తెలియక సగటు ఓటరు గందరగోళంలో పడుతున్నాడు. కళాకారులు ఎవరిని ఉద్దేశించి ఆ గానమాలాపిస్తున్నారో తెలియక ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. తలపైకెత్తి చూస్తే కనిపించే జెండాను బట్టి ఫలానా పాట, ఫలానా అభ్యర్థిని ప్రశంసిస్తూ, ప్రత్యర్థిని విమర్శిస్తూ పాడుతున్నట్లు తెలుసుకోవాల్సివస్తోంది. ఎన్నికల వేడి రాజుకోవడంతో అన్ని నియోజకవర్గాల్లో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థుల ప్రచార రథాలు, దళాలు పరుగులు తీస్తున్నాయి. కూడళ్లను హోరెత్తిస్తున్నాయి. గజ్జెలు ఘల్లు మనిపిస్తున్నాయి. ఓటర్లను ఆకట్టుకొనే క్రమంలో కళాకారులు పాడుతున్న పాటలన్నీ ఒకే విధమైన బాణీలో సాగుతున్నాయి.

అర్థం, పరమార్థం ఒక్కటే..

సాధారణంగా వివిధ పార్టీలకు చెందిన ప్రచార వాహనాలను, సామగ్రిని అందజేసే వ్యాపార సంస్థలు పరిమితంగానే ఉంటాయి. వివిధ పార్టీల నుంచి వచ్చే ఆర్డర్లను బట్టి సామగ్రిని తయారు చేసి విక్రయిస్తారు. పాటలు సైతం ఇదే తరహాలో రూపుదిద్దుకుంటున్నాయి. ఒకరిద్దరు పాటల రచయితలు మాత్రమే అన్ని పార్టీల అభ్యర్థులకు పాటలు రాసి అందజేస్తున్నారు. ఆ పాటల వెనుక ఉండే అభ్యర్థులు వేర్వేరైనా అర్థం, పరమార్థం మాత్రం ఒక్కటే. 'ఫలానా పార్టీ నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థి ఆపద్బాంధవుడని, ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధంగా ఉంటాడనే అర్థాన్ని స్ఫురింపజేస్తాయి. ఈ క్రమంలో వందల కొద్దీ పాటలు ఒకే విధమైన బాణీలో ఉండడం గమనార్హం.



కమీషన్ల కక్కుర్తి..

కొత్తగా వచ్చే ఎన్నికల కళాకారులు శ్రమదోపిడీకి గురవుతున్నారని పలు సాంస్కృతిక సంస్థలు ఆరోపిస్తున్నాయి. కళాకారుల సేవలను వినియోగించుకొనే రాజకీయ పార్టీలు వారికి సకాలంలో పారితోషికాలను అందజేయడం లేదు. మరోవైపు ఒక్కో బృందానికి ప్రాతినిధ్యం వహించే నాయకులు కళాకారులకు ఇచ్చే పారితోషికంలోనూ రూ.200 నుంచి రూ.300 చొప్పున కమీషన్‌లు తీసుకొని మోసం చేస్తున్నట్లు ఒక ప్రముఖ సాంస్కృతిక సంస్థకు చెందిన ప్రతినిధి ఆందోళన వ్యక్తం చేశారు.

ఏవీ ఆనాటి పాటల పరవళ్లు...

పాటంటే ఒక ఉత్తేజం. ఒక చైతన్య బావుటా.మౌలిక సమస్యలపైన ప్రజలను సంఘటితం చేసేందుకు పాట ఒక ఆయుధంలా నిలిచింది. అదే సమయంలో ప్రజల కోసం మహత్తరమైన పోరాటాలు చేసిన ఉద్యమకారుల త్యాగాలను కీర్తిస్తూ ప్రజల్లో స్ఫూర్తిని నింపింది. అలాంటి అద్భుతమైన పాటు ఇప్పుడు ఎన్నికల రాగాన్ని అందుకొంది. ఇటీవల కాలంలో బాగా ప్రాచుర్యం పొందిన 'నడుప్ నడుప్ నడవవే రామక్కా' అని బాణీలో వైరల్ అవుతున్న పాటలు ప్రధాన పార్టీల వైఖరిని చాటుతున్నాయి. అలాగే 'ఈ గట్టునుంటా.. ఆ గట్టునుంటావా' వంటి పాటను ఆయా రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు, ప్రత్యర్థుల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలతో సాగుతున్నాయి. అన్ని పాటల్లోనూ వ్యక్తిపూజ పరాకాష్టకు చేరుకుందని, పాట పదును కోల్పోయిందని ప్రముఖ పాటల రచయిత ఒకరు విస్మయం వ్యక్తం చేశారు.

- 'పలుగురాళ్ల గుట్ట మీద' అనే బాణీలో రూపొందించిన పాటలో 'పలుగురాళ్ల'కు బదులు 'ముషీరాబాద్ గడ్డ' అని, 'మల్కాజిగిరి అడ్డా' అని ఒకటి రెండు పదాల మార్పులతో, అభ్యర్థుల పేర్ల చేర్పుతో పాటలను కైకట్టేస్తున్నారు. మరోవైపు ఎన్నికల ఖర్చులను దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు తక్కువ మంది కళాకారులను ఏర్పాటు చేసుకుంటున్నారు. దీంతో కళాబృందాలకు, పాటలు రాసేవారికి డిమాండ్ ఏర్పడింది. 'కొద్దో గొప్పో పాటలు రాయగలిగే నైపుణ్యం ఉన్న వారిపై ఒత్తిడి పెరిగింది. ఎన్నికల సామగ్రి కోసం ఆర్డర్లు వచ్చినట్లుగా పాటల కోసం కూడా ఆర్డర్లు వచ్చిపడుతున్నాయి. దీంతో ఎలాంటి పదును లేని పాటలు వెల్లువెత్తుతున్నాయి' అని మరో కళాకారుడు అభిప్రాయపడ్డారు.

కోలాటాల బృందాలకు డిమాండ్...

ఎన్నికల వేళ.. పాటలు పాడే కళాబృందాలతో పాటు కోలాట బృందాలకు సైతం డిమాండ్ వచ్చింది. గతంలో తెలంగాణ సంస్కృతిని, ఆట పాటలను, పండగలను ప్రతిబింబిస్తూ కోలాటాలు వేసిన మహిళలు ఇప్పుడు ఎన్నికల్లో ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థుల పక్షాన కోలాటం వేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కోలాట బృందాలను హైదరాబాద్‌కు రప్పించడం గమనార్హం. కోలాట బృందాలకు నేతృత్వం వహించే ప్రతినిధులు రాజకీయ పార్టీల నుంచి ముందస్తుగా ఆర్డర్లను తీసుకొని ఒక్కో బృందంలో 8 నుంచి 10 మంది ఉండేవిధంగా ఏర్పాటు చేసి పంపిస్తున్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

■ ఎల్బీ నగర్, మన్సూరాబాద్, నాగోల్, ఉప్పల్, హబ్సిగూడ, వనస్థలిపురం మరియు హయత్ నగర్ ప్రాంతాలలో సుమారు 200 చ.గ. ఖాళీ నివాస స్థలము (Vacant House Plot) అమ్ముటకు ఆసక్తిగల యజమానులు. సంప్ర : 9885980791, 7780168679. [HA-14006]

■ లిటిగేషన్ ల్యాండ్స్ కొనబడును, ట్రాన్స్‌ఫర్, మ్యూటేషన్, CCLA ఆన్‌లైన్, కొత్తపాస్‌బుక్‌లు, లావని పట్టా etc. సర్వీసులు చేయబడును. Ph: 7671888273 [HA-12528]

COMMERCIAL

■ Kondapur: 365 Sft fully furnished Studio Flats with Rs.15,000 Guaranteed Rentals from Day one 9440427842, 9908080841 [HA-31152]

FLAT FOR SALE

■ బండ్లగూడ, కాళీమందిర్, డాన్‌బాస్కో స్కూల్ దగ్గరలో ప్రేమ్‌దాస్ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో 1000sft అమ్మబడును. ఫోన్: 9849162395 / 9392052350 [HA-1795]

■ 29 Lacks Only in Prime Location East & West Facing Proposed Flats for sale, Car Parking. Get Monthly Rent 20,000/- Ph: 9502937289 [H-189447]

■ 3 Bed Room Flats for Sale 400 Yards land [6 Flats only] East Facing Masabtank Cell: 9849306939 [HA-06669]

■ Well Designed Ready to Occupy 3BHK Flats Near Tarnaka, Mallapur, 1360Sft Flat Feels Like 1600 Sft Gated Community, Modern Amenities Must See Call: 9502300311 [H-193241]

■ Amberpet Nr. 6No' Busstop 2.5BHK 3yrs Old W/F 1150 sft, 5th Floor (all amnts) Car Parking 24hrs security CC surveillance. Ph: 9391596339 [HA-606]

■ OU Colony, Lanco Hills Road, Aditya Athena, Gated Community, North Facing, 3BHK New Flat, 12th Floor, 2435 Sft, Ready to Occupy, with All Amenities, 2 Car Parking. Ph: 9398810295 [HA-784]

■ '0' Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

■ New Flat, Gated Community, Ready to Occupy, 1455 sft, 2 BHK with Car Parking, SMR Vinay Iconia, Kondapur. 8977064455 [H-189434]

■ 1058 sft. 2 BHK, 2nd Floor, SV Badra Residency, Balaji Hills Colony, Nizampet. Contact : 9959444262, 9440145014 [H-189432]

HOUSE FOR SALE

■ బండ్లగూడ జాగీర్, డాన్‌బాస్కో స్కూల్ పోస్ట్ ఆఫీస్ రోడ్డు, అభ్యుదయ నగర్ కాలనీ, కమ్యూనిటీ హాల్ దగ్గర 200 చ.గ.లో నిర్మించిన రెండంతస్తుల భవనం (తూర్పు - ఉత్తరం రోడ్డు). Ph: 9440201771, 7386623173 [HA-1342]

■ హయత్ నగర్, మునగనూరు బ్యాంక్ కాలనీలో 200 గజాలు S/F 1600 sft. కొత్త ఇల్లు అమ్మకానికి కలదు. కేవలం 99 లక్షలు మాత్రమే. ఫోన్ : 9849688626 [HA-1770]

■ New House for sale 2BHK Shadnagar bypass Road 140sq.yards ready to move, @46,00,000 Lakhs. 7780577647 [H-189442]

■ House for sale 270yards, 4000 sft Building South Face Road No-11, Sharada Nagar Vanasthalipuram, Hyderabad Ph: 9491211252 [HA-95503]

■ Saidabad Green Park Colony 300 Sq. Yds S/E Face Ground floor 16 years Old House Road No. 15, 2.10 Cr. Negotiable. Ph: 6304638617 [H-12504]

■ AS Rao Nagar, 4 BHK, 2400 sft, E/F, Villa, Home Theatre, Gated Community, Ready to Occupy in 6 Months. 9849969018, 9603988789 [H-189440]

Vanasthalipuram, Gayatrinagar, W/F, 148 sq.yds. 3 Yrs old, Ground Floor Home, GHMC G+1 Permission, 83 Lakhs only. 9246586878 [H-189437]

LAND FOR SALE

■ RS: 6500 గజం 400 గజాల ప్లాటు రెండు వైపుల రోడ్స్‌తో కార్నర్ & పార్క్ ప్రక్కన @మన్‌సాన్‌పల్లి క్రాస్‌రోడ్ DTCP ఫైనల్ అప్రూవల్ Ph: 9966521191 [H-788204]

■ ఊటీలో అగ్రికల్చర్ ల్యాండ్స్ కొనండి మరియు ప్రతి సంవత్సరం ఎకరానికి 10 లక్షలు, ట్యాక్స్ లేని లీజు ఆదాయం పొందండి. www.ootylands.com, Ph: 9944131155 [HA-12515]

LEASE / RENT

■ Commercial Space Available for Office /warehouse Rent/Lease Beside Honda Showroom E/Anandbagh Malkajgiri Sec-bad(G+1) 1500Sft each Floor Ph: 9032132189 [H-189619]

PLOT FOR SALE

■ ముంబై హైవే, కంకోల్ టోల్‌గేట్ DTCP చ.గ. రూ.9500/- & ఫాం ప్లాట్స్ రూ.5,500/- నారాయణఖేడ్ రూ.6 లక్షలు 605 చ.గ రైతు బంధు, బీమా వర్తిస్తుంది. ఫోన్: 9291474747 [HA-1794]

■ ఆలేరు 120 గజాలు 6 లక్షలు మాత్రమే DTCP అప్రూవ్డ్‌తో ప్లాట్స్ శ్రీ గంధం ప్లాంటేషన్ కలదు. దివాళి ఆఫర్ 100 గ్రా... సిల్వర్ కాయిన్ కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్. 7680052866 [H-793377]

■ లాంచింగ్ ఆఫర్‌లో: 605గ॥ల ప్లాట్ 3 Lakhs only, రిజి॥ Rs 15K Extra, ఉట్‌పల్లి, నాగలిగిద్ద(మం) నారాయణఖేడ్ 9182970057 [H-788464]

■ షాద్‌నగర్ హైవే, శ్రీశైలంహైవేలో DTCP వెంచర్లో Open Plots కలవు, అన్ని డెవలప్‌మెంట్స్‌తో @ 8000/- to 15000/- వరకు. సంప్ర : 9949695027 [H-193324]

■ బొల్లారం, HP పెట్రోల్ బంక్ ఎదురుగా, ప్లాట్ నం.89, 90 & 91, జ్యోతి థియేటర్ దగ్గర్లో 1021 గజాల ప్లాట్ అమ్మబడును, 60 ft రోడ్. Ph: 9440053751/ 7675956100 [H-793478]

■ ECIL- కీసర (Vill)లో ORR Exit నెం-8 ECILకి 12 km ఇళ్ల మధ్యలో అన్ని అత్యాధునిక సదుపాయాలతో ఓపెన్ విల్లా ప్లాట్స్ గ॥ కే॥ 23,999/- స్పాట్ రిజి. Ph: 9010884728 [H-793607]

■ HMDA Approved New Venture @Ghatkesar Near Bommalaramaram, ECIL,. Plot Size: 180, 200, 240yds. Rs. 13,000/- Per yd Bank Loan. Ph: 8309610166 [HA-30566]

■ HMDA/ RERA Approved Plot/ Villa for Sale Buy 200Sq.yards Plot get 1000sft VILLA FREE @Shamshabad, Nandigama Kothur, Near NH.44, MSN Lab, Rs.46 Lakhs, Bank Loan, Contact: Kaveri Developers. Ph: 8328077801. [HA-12529]

■ HMDA/DTCP/RERA Villa Plots for sale @Adiballa 27K/yd, Tharamathipet 26K/yd, Nandi-Vanaparthy 11K/Yd, Kadathal 19K/yd. 8919129676 [H-189446]

■ 1000 Sq.Yds Commercial Plot/ Shed For Sale at Sanathnagar Industrial Area. Near SBI Bank. Only Serious buyers Cont: 76758 55508 [HA-634]

■ HMDA & RERA Villa Plots @ TCS Adiballa ORR Exit No.-12 on 100 feet Road Facing ICICI Bank Loans Spot Reg. Ph: 8096007555 [HA-10974]

■ Plots for Sale Commercial at Residential Badangpet, Nadergul Consultancy Charges 2% Call: 9676965176 [H-793418]

■ Yadadri near Aleru Warangal Highway RERA & DTCP Aprvd 5yrs free maintenance Plot size 120, 220, 330 @8499/-sqy. Bank loan Avl. Ph: 9502616068 [HA-31156]

■ Mumbai Highway Facing, DTCP & RERA Approved, Residential Villa Plots @ Sadashivpet, Clear Title, Resale Assurance, Agents welcome Cont: 9381832150 [HA-755]

■ Pride Park, Ameenpur, 2 East Facing Adjacent Plots for Sale, 267 sq.yds & 330 sq.yds. Location: https://bit.ly/myplots. Contact: 6301787721. [H-189435]

TO-LET

■ Prime Space 2400 Sq.Feet, Lease / Rent. 301, Ashok Bhoopal Chambers, Begumpet, Contact : 9502960340. [H-189430]

Services

ASTROLOGY

■ అదృష్ట మంత్రం దురదృష్ట మంత్రం దైవ శక్తిని మానవ శరీరం మీద ప్రాణ ప్రతిష్ట చేసే అదృష్టమంత్రం. నవగ్రహాలు మాత్రమే దేవుళ్ళు అని చెప్పే జ్యోతిష్యం వాస్తు. బర్త్ టైం మస్ట్.10-11AM ✆ 86880 66126 [B-786409]

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-788202]

■ బ్యాంక్,ప్రైవేట్ సంస్థలలోతాకట్టుపెట్టిన బంగారంను మా డబ్బుతో విడిపించి ఇతర సంస్థలలో తక్కువ(83పైసలు)వడ్డీకి,ఎక్కువగ్రాము (4500) రేటుకు తాకట్టు పెట్టించబడును.8977044454 [T-764170]

BUSINESS OFFER

■ మా బిజినెస్‌లో ప్రతి 45రోజులకి 10లక్షల టర్నోవర్ కలదు. లక్ష నుండి పెట్టుబడులు కావలెను. మంత్లీరిటర్న్స్. Ph: 9381867282 [HA-14121]

■ పెట్టుబడి పెట్టండి, అధిక, లాభాలు పొందండి, మారి ఆలిపెద్ద సూపర్ మార్కెట్, కిరాణా, బియ్యం, ఫ్రైస్ మిల్లుల బిజినెస్, పార్ట్‌నర్స్ కావలెను, అన్ని బిజినెస్‌కి మంచి లాభాలు, సంవత్సరానికి రెట్టింపు లాభం, రిటైరైన వారు, ఫైనాన్స్ ఇన్వెస్ట్ వారు, కొత్త వ్యాపారం వారు, బిజినెస్‌లో ఆసక్తి గల వారు డైరెక్ట్. Ph: 8008251356 [HA-1561]

■ నెలవారీ రాబడి కావాలా? మీ స్వంత ఫారెక్స్ ట్రేడింగ్ ఖాతా నుండి పొందండి సురక్షితంగా మరియు సురక్షితం సంప్రదించండి Cont: 8125746262 [HA-793608]

■ స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్: 9000543747 [HA-12520]

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TVs, AC's, Mobiles కొత్తవి కొన/అమ్మబడును. EMI, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/ బిజినెస్ ఫైనాన్స్ సలహాలకై సంప్ర: 9100728447 [HA-3428]

■ మీకు తెలిసిన వంట నైపుణ్యంతో మీ ఇంట్లోనే షీరో కిచెన్ ప్రారంభించి స్థిరమైన ఆదాయాన్ని పొందండి. ఉచిత సెమినార్‌లో పాల్గొనేందుకై మీ సిటీ పేరు వాట్సాప్ చెయ్యండి. 6309527444 [H-193281]

■ న్యూ సెలూన్ & స్పా (D Belle Lounge) Fully Furnished TNGO'S Cly, గచ్చిబౌలి. లీజ్ ట్రైవలో రన్ చేయుటకు సంప్ర: Cont: 8374511144, 6305953610 [HA-623]

■ 10-50 లక్షలు పెట్టుబడి పెట్టే ఇన్వెస్టర్లు/ భాగస్వామ్యం కావలెను. ల్యాండ్ సెక్యూరిటీ, PD చెక్, నెలకు 5% నారాయణఖేడ్ Ph: 9182970057 [H-788461]

■ We Are Ready to Invest Long Term Projects All over The World: + 91 8754809650. [HA7035]

■ Req. Govt/Pvt Retired people, M/F for WFH with leading Financial Organisation P/F Time. Good Earning. Sravani Goli: 8367329724 [HA-95505]

■ Distribution Invitation Invest 1 Lakh and above Get up to 1 Lakh & above/Month Contact : for more info: 9502307742 [H-193270]

■ Easy Processing of Home Loans & For Tie-up projects From SBI Please Contact @ WhatsApp 9573118172 [H-793603]

CC CAMERA

■ బ్రాండెడ్ కంపెనీ 4CC కెమెరా సెట్ కేవలం 9999/- విత్ వారంటీ & ఇంటర్ కాం సిస్టమ్, బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టమ్, వెహికల్ GPS✆98492 51185 [B-2244]

DEALERS

■ Milk Sales Agent & Executives for Buffalo Milk are Required In Twincities Call: KRSNA A2milk Farms Ph: 9502152124 [H-193283]

INSURANCE

■ కోటి రూ॥లు మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ల తక్షణమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥లు చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర: 9246351657. WWW.LICSAMRAT.COM [HA-12503]

HOME NEEDS

PEST CONTROL

■ చెదలు, బొద్దింకలూ నివారణ డోర్స్, విండోస్ కాబోర్డ్స్ పాడిరాలుట కొత్త ఇంటికి కెమికల్ ట్రీట్‌మెంట్ చేయబడును. నివారణ గ్యారెంటీతో ఫోన్: 9550446581/ 9666566081 [HA-95435]

PERSONAL CARE

CHANGE OF NAME

■ మాగూడెం విజయలక్ష్మి W/o. మాగూడెం లక్ష్మి నర్సింహారెడ్డి H.No.3-43/1, R.No:5 ప్రశాంతిహిల్స్, మీర్‌పేట్, RR District, నాపేరును జైతారం విజయలక్ష్మిగా అన్ని అవసరాలకు మార్చుకుంటున్నాను. [H-193328]

■ I, K Sridevi R/o. H.No. 11-90, P&T Colony, Dilsukhnagar, Hyderabad, Telangana -500060 Changed my name to CHITTAMPELLI PUSHPA LATHA. [HA-37276]

■ I, Manduva Uma Maheswara Rao S/o. Rangaiah, R/o: H.No.3-32, Yedugundlapadu, Maddipadu(M). Prakasam Dist. AP-523262. I Informed, MAHESWARA RAO & MANDUVA UMA MAHESWARA RAO Both Names Are Same Person [H-193242]

LOST

■ I, Navadhangar Srikanth S/o. Tukaram Navadhagar. R/o. 8-2-676/B/1/A/21/A/1. Sri Ramnagar, B.Hills Rd No-12 Hyd, TS. Iam Travelling in bike in Lost my Passport B.hills Road No-13 to Road No-12, Bearing No.L5969026 if any Body Found Pls Call me: 9032394950 [HA-788465]

■ I, Mohd Irfan S/o. Late Mohd Ismail, R/o. 8-2-676/1/B/30/A/22. Sri Ramnagar, Road No-12, B.hills Hyd, TS. Iam Travelling in bike in Rd No-10 to Rd No-12 in bike Lost of my Passport Bearing No. F9563939 if any Body Found Pls Call me: 9949642323 [HA-788466]

OLD AGE HOME

■ వృద్ధులకు, బెడ్‌పేషెంట్స్‌కు, దీర్ఘ వ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24గం॥ వైద్య, భోజనం వసతి ఉప్పల్, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467086. [H-793483]

■ ఈశ్వర్ హోం కేర్ సర్వీస్ Govt Reg: 357765 24గం॥ వృద్ధులు, పేషెంట్ల సేవకు, బేబీకేర్, ఇంటి/వంటపనికి పని మనుషులను మీ ఇంటికి పంపబడును. 8374551099/ 8977641099 [H-793516]

TOURS & TRAVELS

■ 14/11 తుల్జాపూర్, పండరీపూర్, కొల్హాపూర్, గాణుగాపూర్ 5 రో॥ వ+భో.తో * 17/11. 8 జ్యోతి॥ 5 ద్వారకలు, సముద్రంలో శివలింగాలు (భావ్‌నగర్) * 29/12 రామేశ్వరం, కన్యాకుమారి యాత్ర. భాస్కరరావు: 9848486847 [H-12525]

■ సాయిటూర్స్: రామేశ్వరం, కన్యాకుమారి, మదురై Nov-15, Dec-9 గుజరాత్ టూర్ Nov-29 మహారాష్ట్ర: శిరిడి, అష్టగణపతులు, భీమాశంకర్ Jan-21 కర్నాటక టూర్ & DEC. Ph: 9848664831 [HA-10837]

Wanted

■ ITI, డిప్లొమా ఎలక్ట్రికల్, మీటర్ రీడింగ్, ఎలక్ట్రీషియన్ హెల్పర్స్, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్ DTP డాటాఎంట్రీ (ఇంటిలో ఉండే) హెల్పర్స్, డ్రైవర్లు, కలెక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్, మేనేజర్లు 10th-PG జీ: 15-20K, ఫ్రీ రూం.మీల్స్ ✆9505261777 [H-788345]

■ హాస్టల్‌లో వంట చెయ్యడానికి ఒంటరి లేడీ కావలెను. వసతి, భోజనం నెల జీతం ఇవ్వబడును. వయస్సు (30 నుండి 40) చిరునామా: దిల్‌సుఖ్‌నగర్. సంప్ర: ఆఫీస్ Ph: 9494490126 [HA-12527]

■ వంట, ఇంటి పనికి, పిల్లలు, వృద్ధులు, పేషెంట్స్‌ని చూసుకోవడానికి, కేర్‌టేకర్స్, ఆయాలను మీ ఇంటి వద్దకు పంపబడును 20-40 సం. స్త్రీ/పు వర్కర్స్ కావలెను. ఫోన్ : 6309807798, 9121099519 [H-788205]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376 [H-788206]

■ ఆన్‌లోడర్స్ కావలెను. 8గం॥ డ్యూటీ Age: 25-45 yrs ఆధార్ కార్డ్ బ్యాంక్ పాస్‌బుక్ కావలెను. మంచి జీతం+ ESIC + PF కలవు. ✆ 9100028528, 7396128206 [G-1193]

■ లేడీ రిసెప్షనిస్ట్ సికింద్రాబాద్‌లో గల ఆస్ట్రాలజీ ఆఫీసులో పనిచేయుటకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ తెలిసిన వారు కావలెను. మంచి జీతం: Age: 30-45. Ph: 7075616613 [HA-14127]

■ హైదరాబాద్‌లో ప్రముఖ కాలేజీలో పని చేయుటకు "సెక్యూరిటీ గార్డులు" కావలెను. రూం + భోజనం ఫ్రీ. జీతం: 11 వేలు - 13 వేలు. ఫోన్: 9000381616, 6304582355 [HA-12523]

■ ఇంట్లో స్థిరంగా ఉండి పని చేయుటకు 20 నుండి 40 సం॥లలోపు ఏ బాదరా బందీలేని ఆడ మనిషి కావలెను. మంచి జీతం, భోజన వసతి. ఫోన్: 7013171592 [HA-95509]

■ మల్కాజిగిరిలో జ్యూట్/కాన్వాస్ బ్యాగుల కోసం అనుభవజ్ఞులైన లేడీ టైలర్లు కావాలి. శిక్షణ + నెలనెలా జీతం+బస్‌పాస్ Ph: 9063771065 [HA-95430]

■ అన్నపూర్ణ హోమ్‌కేర్ పెద్దవారికి సేవ చేయుటకు, పేషెంట్ కేర్, కేర్ టేకర్స్, ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. జీతం : 16000/- 30000/- రూమ్ + భోజన సౌకర్యం కలదు. ఫోన్ : 9390427694 [H-788844]

■ ఉప్పల్ డిపో వద్ద మా ఫార్మాకి అనుభవం గల క్లర్క్ విత్ కంప్యూటర్ ఆపరేటర్, టూరింగ్ చేయగల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Ph: 7989823219 [H-793378]

■ రామకృష్ణ గ్రూపు, (TS No.1) HYD, VJA, శ్రీమంతుల ఇళ్లలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, వంట/ఇంటిపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5వేలు కమీషన్. TS & AP అంతటా వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. ✆ 92814 52838, 82474 49036. [B-1206468]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221905]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి టెలికాలర్స్ కావలెను. శాలరీ+ఇన్సెంటివ్ & అసిస్టెంట్ డైరెక్టర్స్ (మార్కెటింగ్) స్పెషల్ ప్యాకేజీ కలదు ✆ 77299 18219 [B-786426]

■ ప్రముఖ వసుంధర ఓల్డ్ ఏజ్ హోమ్ నందు పనిచేయుటకు హెల్పర్స్, ఆయాలు, వాచ్‌మెన్, నర్సులు, ఇంటి వంట పనిచేయుటకు ఫ్యామిలీ స్త్రీ / పు వెంటనే కావలెను. జీ : 12,000/- నుండి 40,000/- రూం + భో ఫ్రీ. ఫోన్: 99899 99876, 95424 49944 [V-797381]

■ Gold Shop లో Housekeeping పని చేయడానికి ఆడవారు మరియు మగవారు, Office Boys కావలెను. Ph: 9390596974 [HA-12519]

■ ప్రముఖ బ్యాంకు DSAల యందు కాంట్రాక్టు పద్ధతిలో వర్క్ చేయడానికి M/F స్టాఫ్ అ.కా.సు. అ: ఇంటర్, డిగ్రీ జీ: 17K to 35K ఇంట్రెస్ట్ ఉన్న వారు వెంటనే డీటేల్స్ వాట్సాప్ చేయండి. 9885426966 [H-193239]

■ జంటనగరాల్లో LIC అడ్వైజర్స్ కావలెను. కనీస అర్హత 10th పాస్ కమీషన్ & కారు ఇల్లు ఇంకెన్నో లాభాలు లిమిట్‌లేని ఆదాయం Call: 7780533455 [H-189618]

■ ప్రముఖ వి.ఐ. కంపెనీలో వర్క్ ఫ్రం హోమ్ అవకాశం 120 మందికి కలదు. ఇంటర్, డిగ్రీ, P.G స్టూడెంట్స్, వర్కింగ్, రిటైర్డ్ ఎంప్లాయీస్, గృహిణులు అర్హులు. సంప్ర ✆ 80082 09082 [B-1021]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడీ వంట మనుషులు, వార్డ్ బాయ్స్, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-12454]

■ అమీర్ పేట్: ప్రముఖ రియల్ ఎస్టేట్ కం॥లో పని చే॥ Exp గల (M/F) మార్కెటింగ్ చేయుటకు టెలికాలర్స్, టీం లీడర్స్ కా. మంచి జీతం+కమీషన్ VRS, LIC, Chits,Rtd emp, హౌస్‌వైఫ్స్. Ph: 9000200538, 9989048886 [H-193236]

■ జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయి ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11793]

■ విజయవాడలో A/C & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/C టెక్నీషియన్స్-3, డోస్ట్ డ్రైవర్లు-3, హెల్పర్లు-5, 30సం.లోపు జీ:18 - 25,000 ట్రైనింగ్ / భోజనం / వసతి ఫ్రీ. ✆ 91771 77244 [B-1206681]

■ ఫ్లెక్స్ ప్రింటింగ్ షాప్ మాదాపూర్ & మోతినగర్‌లో పనిచేయుటకు అనుభవం గల గ్రాఫిక్ డిజైనర్స్ కావలెను. గోకుల్ డిజిటల్స్ Call: 9866728081 [HA-189615]

■ ప్రముఖ Real Estate కంపెనీలో డిజిటల్ మార్కెటింగ్ అనుభవమున్న Male/Female PRO కావలెను. కొత్తపేట్ ఆఫీస్ 8919200245, 9398043622. [HA-31166]

■ తెలంగాణ వార్తలు TV ఛానెల్‌లో పనిచేయుటకు యాంకర్స్ (10) - జీ : 25వేలు, (No target), రిపోర్టర్స్ (10)-35వేలు (No target) బంజారాహిల్స్ జాగీర్, సన్ సిటీ Hyd. 9248011114. [H-788463]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 18K Ph: 9848571888/9640400073 [H-189348]

■ Wanted Exp. DTP Operators (Telegu/ English/ Hindi) & Exp Online Workers, P/F Time Sri Laxmi Xerox, R.P Road, Sec-BAD. Ph: 9885504500/ 9985276500 [H-189350]

■ Urgently Required Collection Executive in Hyderabad Location for Reputed NBFC Company. Contact. 9581825815, 9618025712 [H-12524]

■ Wanted Stockists/ Distributors for Hastenol Lubricants (Engine Oil Company) for all areas @Hyderabad. Ph: 7997601111 [H-189445]

■ Wanted Field Sales Executive (Salary upto 26K) Paytm Company, Location: Amberpet, Sec-bad, Koti, Nampally, RTC X Roads, Narayanaguda. Ph: 9959892051, 9177104682 [H-193243]

■ Wanted Female Telecallers for Bank Collections Experience/Fresh Good Salary+Incentives at Dilsuknagar. Ph: 7981757139, 9347476913 [HA-814]

■ Wanted Feild Sales Executive (Only Male). Sal: upto 20K+Inc. Paytm Company Location: Kukatpally, Miyapur, Bachupally, Chandanagar. 9030912345, 6303905761 [HA-637]

■ Wanted Female Hostel Incharges in a Reputed Organisation, Age Limit 25 to 40 years, Qualification any Inter/ Degree (Experienced Persons Preferable) Salary upto 12000/- with Free Food and Accommodation. Working Location: L.B. Nagar and Dilshuknagar, Hyderabad. Contact: 9246747481, 9100069434 [G-4793]

■ IMF Required Sr Female Tele Callers with Very Good Communication in English Age: 21-35 yrs Sal: 25k-50k Kukatpally Call: 9741111166 [HA-06623]

■ Urgently Required Telecalling Executive (M/F) for Collection Process Qly. 10th + DRA Preferably @Paradise Sec'bad Cont: 9381569207 [H-193237]

■ Wanted Mktg & Service Executives @Hyd Unic Chem Technologies to make the best Platform in water treatment & Boiler Division. 9573244611 [HA-30464]

■ Wanted Chicken Boneless Workers & Helpers at Alkapur, Tolichowki 2 Times Food & Room Available Salary for Helpers 12000/- For Boneless Workers 18000/- 12 Hrs Duty. Need Experience Workers Cont: 8639937302/ 9346494108 [H-793479]

■ Wanted Exp and Trained Teachers to Handle Middle School Science, Primary Telugu, Computers and Pre-Primary Teachers at Kakatiya High School, Warasiguda, Sec'bad (Preferably locals). Ph: 9246224773, 9347616102, E:ktswarasiguda@gmail.com [HA-12510]

■ Wanted Lady high school Science, primary and K.G Teachers Patmos high school Fathenagar near Masjid Ph: 9177533556/ 9701750441 [HA-95429]

■ In KPHB for Medical Agency, Ladies and Executive cum Supply Boys. Salary: 30,000/-, Vehicle must, KRISHI PHARMA, Road No.4. Ph: 9849328601 [H-788397]

■ Wanted field Salesman for Wholesale Rice & Kirana in Kukatpally Experience persons(Age: 35-45), Sallery (25K-40K) Ph: 9849021137, 9851166666 [HA-603]

FACULTY TEACHERS

■ Wanted Lady Teachers to Teach English for 6th to 10th and Pre-Primary Classes. Contact in person, Cyber High School, Prakashnagar, Begumpet. Ph: 9849208282 [HA-95366]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

9న నామినేషన్ వేస్తా: మంత్రి తలసాని

బన్సీలాల్‌పేట్: సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థిగా ఈ నెల 9న నామినేషన్ దాఖలు చేయనున్నట్లు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం బన్సీలాల్‌పేట్‌లో విలేకరులతో మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు వద్దకు వెళ్తుంటే తమను ఎంతో ఆదరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. సనత్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజల ఆశీస్సులతో భారీ మెజారిటీతో విజయం సాధిస్తానని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

మహేశ్వరంలో 'చిగురింత' తరపున నామినేషన్



సాక్షి, రంగారెడ్డి జిల్లా: బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి షాక్ ఇచ్చారు. శనివారం ఆమె తరపున మద్దతుదారులు నామినేషన్ దాఖలు చేశారు. ఆమె మొదటి నుంచి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న విషయం తెలిసిందే. అనూహ్యంగా అధిష్టానం మాజీ ఎమ్మెల్యే కేఎల్‌ఆర్‌కు టికెట్ కేటాయించింది. ఇప్పటికే ఆయన ప్రచారం కూడా ప్రారంభించారు. ఈ నెల 8న మధ్యాహ్నం 3 గంటలకు ఆయన నామినేషన్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఈ దశలో అనూహ్యంగా మేయర్ అదే పార్టీ తరపున బరిలోకి దిగుతున్నట్లు సంకేతాలు ఇచ్చారు. దీంతో మహేశ్వరంలో కాంగ్రెస్ అభ్యర్థి అంశం రసవత్తరంగా మారింది.

మానవ తప్పిదాల వల్లే 90 శాతం రోడ్డు ప్రమాదాలు

సాక్షి, సిటీబ్యూరో: దేశంలో ఏటా 1,53,947 మంది రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలను కోల్పోతున్నారని హైదరాబాద్ ట్రాఫిక్ అదనపు కమిషనర్ జి.సుధీర్ బాబు చెప్పారు. ఇందులో అత్యధికంగా 20-35 ఏళ్ల వయస్కులే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. ఆయా యాక్సిడెంట్లలో 90 శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాలు, నిద్రలేమి, అతివేగం, డ్రంకెన్ డ్రైవ్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వంటి వాటివల్లే అని పరిశోధనలో తేలిందని చెప్పారు. శనివారం గోషామహల్‌లోని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో డ్రంకెన్ డ్రైవ్ సభ్యులకు సుధీర్ బాబు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారుల తీరు మారితేనే ప్రమాదాలకు కళ్లెం పడుతుందన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతు

తెలంగాణ ముదిరాజ్ మహాసభ

హిమాయత్‌నగర్: తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్‌ల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ సంపూర్ణ మద్దతు ఇచ్చేందుకు ఏక గ్రీవంగా తీర్మానం చేశామని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్ తెలిపారు. శనివారం హిమాయత్ నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా గల ముదిరాజ్ సామాజిక వర్గానికి ప్రభుత్వం గుర్తింపునిచ్చి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ముదిరాజ్‌లంతా బీఆర్‌ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తూ ఎన్నికల ప్రచారంలో పాల్గొని బీఆర్‌ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదయ్య, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన అల్లుడు జగన్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దొంతర బోయిన కృపాకర్, సంయుక్త కార్యదర్శి పోకల రవి, రాష్ట్ర కార్యదర్శి మర్రి ప్రభాకర్, రాష్ట్ర యువత సమన్వయకర్త శ్రీనివాస్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు ఉప్పర వేణి రంజిత, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నా.. గెలిపించరాదే...



ఫిలింనగర్: అన్నా... ఈ ఎన్నికల్లో కూడా నా గెలుపునకు సంపూర్ణ సహకారం అందించాలి. జూబ్లీ హిల్స్ డివిజన్‌తో పాటు అన్ని ప్రాంతాల్లో పర్యటించి, ప్రచారం చేసి నన్ను గెలిపించాలి అంటూ ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి శనివారం జూబ్లీహిల్స్ మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ కడుపులో తలపెట్టి వేడుకున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన సూర్యనారాయణను కలిసి కమ్మ, కాపు సామాజిక వర్గాలతో సెటిలర్ల ఓటు బ్యాంకు చెక్కు చెదరకుండా మరోసారి బీఆర్‌ఎస్‌కు తిప్పే ప్రయత్నంలో భాగంగా ముమ్మరంగా ప్రచారంచేయాలని కోరారు. కాజా సూర్యనారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల్లో కూడా కాలనీవాసుల సంపూర్ణ సహకారం కారు గుర్తుకు ఉంటుందని హామీ ఇచ్చారు. నాగేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. తాను ముమ్మరంగా ప్రచారం కూడా చేస్తానని వెల్లడించారు.

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం తథ్యం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజహరుద్దీన్



అజహరుద్దీన్‌కు స్వాగతం పలుకుతున్న ఎర్రగడ్డ కాంగ్రెస్ నేతలు

శ్రీనగర్‌కాలనీ: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అజహరుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రజల కోసం నేను నిలబడతానని అన్నారు. శనివారం ఎర్రగడ్డ డివిజన్‌లోని పలు బస్తీల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఎర్రగడ్డ డివిజన్ నేతలు ఘన స్వాగతం పలికి బస్తీల్లోని సమస్యలను అజహరుద్దీన్‌కు వివరించారు. అనంతరం అజహరుద్దీన్ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రజా సంక్షేమం సాధ్యమని, బీఆర్‌ఎస్‌తో ప్రజలు ఇంకా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో నేతలు ఉపేందర్‌రెడ్డి, రవిగౌడ్, మోసిన్ ఖురేషి, కిరణ్ యాదవ్, మనోజ్‌యాదవ్, కుందన్‌యాదవ్, జావీద్, హఫీజ్, నర్సింగ్, ఆకాష్, ఖజా, మధు తదితరులు పాల్గొన్నారు.

అంతిమ విజయం బీజేపీదే: చింతల



కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న బీజేపీ కార్యవర్గ సభ్యుడు గరికపాటి రాంమోహన్‌రావు

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం బీజేపీ కార్యాలయాన్ని శనివారం ఆ పార్టీ కార్యవర్గ సభ్యులు బంజారాహిల్స్ రోడ్ నెం. 2లోని సాగర్ సొసైటీలో నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డితో కలిసి ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు, దేశ అభివృద్ధి, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. చింతల మాట్లాడుతూ... నియోజకవర్గంలో అంతిమ విజయం బీజేపీదే అని అన్నారు. ఏపీ రాష్ట్ర బీజేపీ నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, గౌతంరావు పాల్గొన్నారు.

పీజేఆర్ కూతురిని.. ఆశీర్వదించండి

ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి విజయారెడ్డి

ఫిలింనగర్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల గ్యారెంటీలను ప్రచారం చేస్తూ ఖైరతాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి పి.విజయారెడ్డి జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లోని పద్మాలయ అంబేడ్కర్‌నగర్‌లో ఇంటింటికీ ఆరు గ్యారంటీల కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ ఎన్నికల్లో తనను దీవించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పీజేఆర్ కూతురుగా.. నియోజకవర్గ ఆడపడుచుగా మీ ముందుకు వచ్చానని మహిళలను విశేషంగా ఆకట్టుకున్నారు. ఆమె పర్యటనకు స్థానికంగా మంచి స్పందన లభించింది. బస్తీవాసులు పెద్ద సంఖ్యలో ఆమెకు ఎదురెళ్లి నీరాజనాలు పలికారు. మహిళలు హారతులిచ్చి బస్తీలోకి ఘనంగా ఆహ్వానించారు. పీజేఆర్ చేసిన అభివృద్ధి పనులను, సంక్షేమాన్ని కొనసాగిస్తానని ఆయన వారసురాలిగా అడుగు పెట్టానని విజయారెడ్డి పేర్కొన్నారు.

విష్ణుకు కాంగ్రెస్ అన్యాయం

వెంగళరావునగర్: మాజీ ఎమ్మెల్యే పి.విష్ణువర్ధన్‌రెడ్డి తనకంటే సీనియర్ ఎమ్మెల్యే అని అలాంటి నాయకుడికి కాంగ్రెస్ తీరని అన్యాయం చేసిందని ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని మహమూద్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం రాత్రి ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాగంటి మాట్లాడుతూ... ఆత్మీయ సోదరుడైన విష్ణుకు తమ పార్టీలో తగిన సమయంలో న్యాయం చేస్తారని అన్నారు. విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ...ఈ ఎన్నికలు మాగంటి గోపీనాథ్‌వి కావని, ఇవి తన ఎన్నికలు అని ఓటర్లు గ్రహించి ఓటును వేయాలని కోరారు. తనకు టికెట్ కావాలంటే అధిష్టానం రూ. 5 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేసిందని, తన లాంటి సీనియర్‌నే ఈ విధంగా అవమానించినట్టుగా మాట్లాడితే ఇతరుల పరిస్థితి ఎలా ఉందో గ్రహించాలన్నారు. కార్పొరేటర్లు రాజ్‌కుమార్, దేదీప్య విజయ్, సి.ఎన్.రెడ్డి, మైనార్టీ నాయకులు సోహెల్, కాంగ్రెస్ మాజీ డివిజన్ అధ్యక్షుడు సురేందర్ యాదవ్, బీఆర్‌ఎస్ సీనియర్ నేత విజయ్‌కుమార్, సంతోష్, బీజేపీ మాజీ అధ్యక్షుడు బాలప్రకాశ్ పాల్గొన్నారు.

ఆర్డర్ పెట్టిన దుస్తులతో డెలివరీ బాయ్స్ పరార్

వెంగళరావునగర్: ఆర్డర్ పెట్టిన దుస్తులను తీసుకుని డెలివరీ యువకులు పరారైన సంఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలియజేసిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. వడవతి కార్తీక్ వెంగళరావునగర్‌లో బొటిక్ షాపు నిర్వహిస్తున్నాడు. అతనికి గతనెల 30న కొండాపూర్‌లోని ఒక కస్టమర్ నుంచి ఆర్డర్ వచ్చింది. దాంతో రూ. 25 వేలు ఖరీదు చేసే దుస్తులను డుంజో డెలివరీ సంస్థ ద్వారా పంపడానికి సిద్ధం చేశాడు. డెలివరీ సంస్థ నుంచి మహేష్, ప్రవీణ్‌కుమార్ వచ్చారు. వారికి దుస్తులను అందజేసి కొండాపూర్‌లో డెలివరీ చేయమని చెప్పాడు. మార్గమధ్యలో కొండాపూర్‌కు చెందిన వారు ఆర్డర్‌ను రద్దు చేసుకున్నారు. విషయం తెలిసి కార్తీక్ డెలివరీ యువకులకు ఫోన్ చేయగా వారు సమాధానం చెప్పలేదు. అనంతరం డుంజో డెలివరీ సంస్థకు ఫోన్ చేయగా వారు కూడా యువకులను కని పెట్టలేకపోయారు. పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

రెండో రోజు.. నామినేషన్లు 2

- ఖైరతాబాద్ నియోజకవర్గానికి మొత్తం 3
- జూబ్లీహిల్స్‌కు ఒక నామినేషన్ దాఖలు



ఖైరతాబాద్ ఆప్ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న మహ్మద్ మాజిద్



జూబ్లీహిల్స్ ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేసిన శివ శంకర్‌రెడ్డి

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గం ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థిగా మహ్మద్ మాజిద్ శనివారం నామినేషన్ దాఖలు చేశారు. ఖైరతాబాద్‌లోని అసెంబ్లీ ఎన్నికల కార్యాలయంలో ఆర్వో వెంకటేష్ దోత్రేకు నామినేషన్ పత్రాలు అందజేశారు. బంజారాహిల్స్ రోడ్ నెం. 10 జహీరానగర్‌కు చెందిన మాజిద్ అనుచరులతో కలిసి భారీ ర్యాలీతో నామినేషన్ కేంద్రానికి తరలి వెళ్లరు. ఇప్పటి వరకు ఖైరతాబాద్ నుంచి దాఖలైన నామినేషన్ల సంఖ్య మూడుకు చేరింది.

జూబ్లీహిల్స్‌లో ఒక నామినేషన్...

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో రెండో రోజైన శనివారం స్వతంత్ర అభ్యర్థిగా నల్లగొండ పట్టణానికి చెందిన సూదిరెడ్డి శివ శంకర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఫిజియో థెరపిస్ట్‌గా పనిచేసే శివశంకర్‌రెడ్డి గతంలో యూసుఫ్‌గూడ ఎల్ఎన్‌నగర్‌లో నివాసం ఉండేవారు. అప్పటి పరిచయాలతో నియోజకవర్గంలో పోటీ చేసేందుకు ముందుకొచ్చినట్లు వెల్లడించారు.

చలనచిత్ర రంగంలో అక్కినేనికి ప్రత్యేక స్థానం



వేణుగోపాల్, పద్మావతి దంపతులకు పురస్కారాలను అందజేస్తున్న వకుళాభరణం

- తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు

చిక్కడపల్లి: ప్రపంచ చలనచిత్ర పరిశ్రమలో ప్రముఖ నటుడు డాక్టర్ అక్కినేని నాగేశ్వర్‌రావుకు ప్రత్యేక స్థానం ఉదని తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు అన్నారు. సాంస్కృతిక సంఘ సేవాసంస్థ కళానిలయం ఆధ్వర్యంలో శనివారం రాత్రి త్యాగరాయ గానసభలో దాదాసాహెబ్ పాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వర్‌రావు శతజయంతిని పురస్కరించుకొని డాక్టర్ అక్కినేని నాగేశ్వర్‌రావు, అక్కినేని అన్నపూర్ణ ఆదర్శ దంపతుల ప్రవాసభారతీయ పురస్కార ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ఈ సందర్భంగా మస్కట్‌లో స్థిరపడిన వేణుగోపాల్, పద్మావతి దంపతులకు ఆదర్శ దంపతుల పురస్కారం, వివిధ రంగాల ప్రముఖులకు నటసామ్రాట్ నవరత్నాలు పురస్కారాలను ఆయన ప్రదానంచేసి సన్మానించారు. వంశీ రామరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖులు డాక్టర్ కేవీ కృష్ణకుమారి, దైవజ్ఞశర్మ, డాక్టర్ చల్లా సుబ్రహ్మణ్యం, ఝాన్సీ, ప్రసన్నరాణి, రాణి రుద్రమాదేవి, చింతల శ్రీనివాస్, బద్రీనాథ్, నరేంద్రగౌడ్, పుష్పలత, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులే బీఆర్‌ఎస్ విజయానికి దోహదం

పంజగుట్ట: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన అభివృద్ధి పనులే ఆయనను మరో మారు గెలిపిస్తాయని బీఆర్‌ఎస్ ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్షుడు అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం హిందీనగర్, ద్వారకాపురి కాలనీ, పంజగుట్ట మార్కెట్ బస్తీ, రామకృష్ణానగర్‌లో పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. బస్తీల్లో అడుగడుగునా అభివృద్ధి జరిగిందని అది దానం వల్లే సాధ్యమయ్యిందని తెలిపారు. కొన్నికొన్ని చిన్న సమస్యలున్నా త్వరలోనే పరిష్కారం అవుతాయని ఆయన స్పష్టం చేశారు.

రహమత్‌నగర్‌లో మాగంటి ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న మాగంటి తదితరులు

రహమత్‌నగర్: రహమత్‌నగర్ డివిజన్‌నుతాను ప్రత్యేక శ్రద్ధతో ఎంతో అభివృద్ధి చేశానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పేర్కొన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రహమత్‌నగర్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తనకు సేవ చేసే అవకాశం మరోసారి ఇవ్వాలని కోరారు. కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, అరుణ్‌కుమార్, నజీర్, రాకేష్, ఫయాజ్, చేపల కృష్ణ, జబ్బార్, వినోద్, లియాకత్ అలీ, ఫ్రాంక్లిన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

డబ్బివ్వాలని మహిళను బెదిరించిన వ్యక్తి అరెస్టు

వెంగళరావునగర్: డబ్బులు కావాలని ఓ మహిళను బెదిరించిన వ్యక్తిని మధురానగర్ పోలీసులు అరెస్టు చేశారు. మధురానగర్‌కాలనీలోని ఏ బ్లాకులో నివసించే వర్ష మోహన్ ఇంటి ముందు వారం రోజులుగా ఓ వ్యక్తి నిలుచుంటున్నాడు. ఎవరని అడిగిన ఆమెకు ఆయన తన పేరు హరికృష్ణ అని తనకు అప్పులున్నాయని, డబ్బులు ఇస్తే తన అప్పులు తీర్చుకుంటానని అన్నాడు. దీంతో నిర్ఘాంతపోయిన ఆమె నీకెందుకు నేను ఇవ్వాలని ప్రశ్నించింది, హరికృష్ణ మాత్రం నాకు ఇవ్వాలి ఇస్తేనే ఇక్కడకు రాకుండా ఉంటాను లేకపోతే ఇచ్చే వరకు వదలను అన్నాడు. దాంతో ఆమె హరికృష్ణ సోదరుడిని పిలిపించి విషయాన్ని చెప్పి హరికృష్ణను అక్కడ నుంచి పంపించేసింది. రెండు రోజుల నుంచి మళ్లీ హరికృష్ణ నేరుగా వర్ష మోహన్ ఇంటికి వచ్చి చేయి పట్టుకుని నాకు డబ్బులు ఇవ్వు అప్పులు తీర్చుకోవాలంటూ బెదిరించాడు. అతని నుంచి తప్పించుకున్న ఆమె మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఫోన్ చోరీ చేసి అందులోని డబ్బు ట్రాన్స్‌ఫర్...

వెంగళరావునగర్: రూములోని సహచర వ్యక్తి ఫోన్‌ను దొంగిలించి ఆపై అందులోని నగదును కూడా ట్రాన్స్‌ఫర్ చేసుకున్న వ్యక్తిపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. కూకట్‌పల్లికి చెందిన శ్రీకాంత్ ఓ ప్రైవేట్ కంపెనీలో సేల్స్‌మెన్‌గా ఉద్యోగం చేస్తూ ఎల్లారెడ్డిగూడలోని ఓ హాస్టల్‌లో ఉంటున్నాడు. ఇటీవల అతనితో పాటు సుధీర్‌కుమార్ అనే మరో యువకుడు కూడా చేరాడు. గత నెల 29న శ్రీకాంత్ బాత్రూంకు వెళ్లి వచ్చేలోపు అతని ఫోన్‌ను సుధీర్‌కుమార్ దొంగిలించాడు. బయటకు వచ్చి చూడగా ఫోన్ కనిపించకపోవడంతో సుధీర్‌ను అడిగాడు. అయితే తాను దొంగిలించలేదని సమాధానం చెప్పాడు. రెండోరోజు తన అకౌంట్‌లోంచి లక్ష రూపాయలు డెబిట్ అయినట్టుగా మెసేజ్ వచ్చింది. ఈ విషయాన్ని బ్యాంక్‌కు వెళ్లి అడగ్గా సుధీర్‌కుమార్ అనే వ్యక్తికి యూపీఐ ద్వారా ట్రాన్స్‌ఫర్ అయినట్టు వారు తెలియజేశారు. దాంతో రూముకు వచ్చి చూడగా సుధీర్‌కుమార్ ఖాళీ చేసి వెళ్లిపోయాడు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఆటో మాయం

వెంగళరావునగర్: పార్కు ముందు పార్కింగ్ చేసిన ఆటో మాయమైన సంఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎర్రగడ్డ డివిజన్ న్యూ సుల్తాన్‌నగర్‌లో నివాసం ఉండే ఎం.డి. మహమూద్ శుక్రవారం యూసుఫ్‌గూడ కృష్ణకాంత్‌పార్కు బయట తన ఆటోను పార్కింగ్ చేసి లోపలకు వెళ్లాడు. గంట తర్వాత బయటకు వచ్చి చూడగా ఆటో కనిపించలేదు. చుట్ట పక్కల వెదికినా ఫలితం లేకపోవడంతో శనివారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఆన్‌లైన్‌లో ఉద్యోగమంటూ రూ. 35 వేలు చోరీ

వెంగళరావునగర్: ఆన్‌లైన్‌లో ఉద్యోగమంటూ మహిళ నుంచి రూ. 35 వేలు కాజేశాడు. మధురానగర్ పోలీసుల సమాచారం మేరకు... వెంగళరావునగర్‌లో నివసించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వనితశ్రీ ఆన్‌లైన్‌లో మరో ఉద్యోగం కోసం వెతుకుతోంది. ఈ క్రమంలో గుర్తుతెలియని వెబ్‌సైట్ నుంచి లింక్ వచ్చింది. ఈ లింగ్ ఓపెన్ చేస్తే ఎక్కువ జీతం ఉన్న ఉద్యోగం వస్తుందని తెలియజేశారు. దాంతో ఆ లింక్‌ను ఓపెన్ చేయగా రూ. 30 వేలు చెల్లించాలని అడిగారు. దానికి ఆమె ఆ నగదును ట్రాన్స్‌ఫర్ చేసింది. వెంటనే మరో రూ. 5 కూడా పంపాలని అడిగారు. అది కూడా పంపింది. ఈ విధంగా లింకులు వస్తూనే ఉండటంతో ఆమె మోసపోయానని గ్రహించి మధురానగర్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.

బస్సులో మహిళ మంగళసూత్రం చోరీ

వెంగళరావునగర్: బస్సులో ప్రయాణికురాలి మెడలోని మంగళసూత్రాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. కార్మికనగర్‌లో నివసించే ఆవుల లక్ష్మీ అనే మహిళ సోమాజిగూడలోని ఓ ప్రైవేటు సంస్థలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తుంది. శుక్రవారం సాయంత్రం ఇంటికొచ్చేందుకు మైత్రీవనం వద్ద (సికింద్రాబాద్-బోరబండ) బస్సు ఎక్కింది. కార్మికనగర్‌లో దిగి కూరగాయలు కొనుగోలు చేసి ఇంటికి వెళ్లింది. ఆమె కోడలు తన మెడలోని మంగళసూత్రం లేకపోవడాన్ని గమనించింది. దీంతో రెండు తులాలు బరువున్న బంగారు మంగళసూత్రాన్ని ఎవరో కొట్టేసినట్టు గ్రహించింది. తనతో పాటు ప్రయాణించిన గుర్తు తెలియని మహిళ తీరు పట్ల అనుమానం వ్యక్తం చేస్తూ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

అప్పు తీర్చాలంటూ మహిళ పట్ల దురుసు ప్రవర్తన

వెంగళరావునగర్: తీసుకున్న అప్పు తీర్చాలంటూ గుర్తు తెలియని వ్యక్తి మహిళను తీవ్ర అసభ్యకరంగా దుర్భాషలాడుతున్న సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల సమాచారం మేరకు... లంకా రాధ అనే మహిళ మధురానగర్‌లోని సాయిరాంగార్డెన్స్‌లో నివసిస్తుంటుంది. ఇటీవల ఆమెకు ఓ లోన్ సంస్థ నుంచి ఫోన్ వచ్చింది. కుడుపూడి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి లోన్ తీసుకున్నాడని, తన నెంబర్‌ను రిఫరెన్స్‌గా ఇచ్చాడని అందువల్ల అప్పు తీర్చాలని అడిగాడు. లోన్ తీసుకున్న వారెవరో నాకు తెలియదని చెబుతున్నా వినకుండా తరచూ అసభ్య పదజాలంతో మాట్లాడుతూ ఫోన్లు చేస్తున్నారు. విసుగుచెందిన రాధ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

సింద్రెల్లా డిజైనరీ ఎగ్జిబిషన్ ప్రారంభం



శ్రీనగర్‌కాలనీ: శ్రీనగర్‌కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో సింద్రెల్లా డిజైనరీ ఎగ్జిబిషన్‌ను ఫెమీనా మిస్ ఇండియా తెలంగాణ ఊర్మిళ చౌహాన్, మోడల్స్ ఖుషి నాయుడు, హిమవర్మ ప్రారంభించారు. మూడు రోజుల పాటు నిర్వహించే ఎగ్జిబిషన్‌లో దేశంలో ప్రముఖ నగరాలకు చెందిన చేనేత కళాకారుల ఉత్పత్తులైన సిల్క్, కాటన్, డిజైనరీ వస్త్రాలను 30 స్టాల్స్‌లో అందుబాటులో ఉంచారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ప్రత్యేక వస్త్రాలు, వన్‌గ్రామ్ జ్యువెలరీని అందుబాటులో ఉంచామని నిర్వాహకురాలు చలసాని జ్యోతి తెలిపారు. చేనేతకారుల ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు అందించాలనే సదుద్దేశంతో ఎగ్జిబిషన్‌ను నిర్వహిస్తున్నామన్నారు.

ఆయుర్వేదంపై అవగాహన అవసరం

వెంగళరావునగర్: ఆయుర్వేద వైద్యం పట్ల అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రి బాలరోగ విభాగం అధిపతి డాక్టర్ పి.యశోద అన్నారు. ఎర్రగడ్డ ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో శనివారం బాలరోగ విభాగం ఆధ్వర్యంలో ఆయుర్వేదంపై సైన్స్ ఫెయిర్ (వైజ్ఞానిక ప్రదర్శన) నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. వివిధ నమూనాల ద్వారా ఆయుర్వేదంపై పలువురు ప్రొఫెసర్లు వారికి అవగాహన కలిగించారు. ఆయుర్వేదంతో మాత్రమే సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా వ్యాధులను తగ్గించవచ్చన్నారు. చిన్నారులకు ఎలాంటి వ్యాధులు వస్తాయి, వాటి నుంచి ఎలా రక్షణ పొందవచ్చని వివరించారు. వైజ్ఞానిక ప్రదర్శను ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ గణేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



ఫిలింనగర్‌లో వాహనాలను తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం

బంజారాహిల్స్: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నగదు, మద్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు వివిధ ప్రాంతాల్లో ఎన్నికల బృందాలు ఆకస్మిక తనిఖీలు చేస్తున్నాయి. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ఫిలింనగర్, పంజగుట్ట, సైఫాబాద్, ఖైరతాబాద్, లేక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో శనివారం 15 చోట్ల ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు కేంద్ర సాయుధ బలగాల బందోబస్తు మధ్య వాహనాల తనిఖీలు చేపట్టాయి. ప్రతి వాహనాన్నీ ఆపి క్షుణ్ణంగా పరిశీలించాయి. ద్విచక్ర వాహనాలపై కూడా దృష్టిసారించారు. అడుగడుగునా పోలీసులు మోహరించి ఈ తనిఖీలు జరిపారు.

బీఆర్‌ఎస్ వైపే సెటిలర్లు: దానం



ఫిలింనగర్ కాలనీవాసులతో సమావేశమైన దానం నాగేందర్

బంజారాహిల్స్: ఫిలింనగర్ కాలనీతో పాటు చుట్టుపక్కల కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఈ అయిదేళ్లలో పరిష్కారం చూపానని ఇంకా ఏవైనా సమస్యలుంటే ఎన్నికలుకాగానే తప్పనిసరిగా పరిష్కరిస్తానని ఖైరతాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి దానం నాగేందర్ హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన ఫిలింనగర్ కాలనీవాసులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. డిసెంబర్ 5 తర్వాత ఈ సమస్యలన్నింటికి పరిష్కారం చూపుతామన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లోనూ, కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కాలనీవాసులంతా బీఆర్‌ఎస్‌కు అండగా నిలబడ్డారని ఈ ఎన్నికల్లో కూడా మద్దతునివ్వాలని కోరారు. వివిధ సామాజిక వర్గాలు, సెటిలర్లు, ప్రతీ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా ఉంటున్నాయని ఈ ఎన్నికల్లో కూడా తప్పనిసరిగా తమ ఓటును కారు గుర్తుకు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్‌తోనే కుల,మత, ప్రాంతాలకు అతీతంగా అన్ని వర్గాలు ఆనందంగా ఉన్నాయన్నారు. ఫిలింనగర్‌సొసైటీ కార్యదర్శి కాజా సూర్యనారాయణ, కొండేటి సురేష్, గోపాల్ రావు, మాణిక్‌రావు, నారాయణ, సాంబ శివరావు, సుందర్‌రాజా, రాధాకృష్ణ, రఘు,హరి ప్రసాద్, రాములు, పల్లి కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రుద్రసహిత మహామృత్యుంజయ హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

వెంకటేశ్వరకాలనీ: శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామి ద్వితీయ పుష్కర మహా కుంబాభిషేకంలో భాగంగా శనివారం ఉదయం గోపూజ, గవ్యాంత పూజలు, మండప పూజలు, నదీ జలాలతో జలాధివాసం, హోమాలు, నిత్యోపాసన వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ రుద్రసహిత మహామృత్యుంజయ హోమం ఘనంగా జరిగింది. బ్రహ్మశ్రీ మనోజ్ నంబూద్రి బృందంచే శ్రీ చక్ర నవవర్ణా పూజా కార్యక్రమాలు అత్యంత ఆడంబరంగా నిర్వహించారు. సాయంత్రం పంచ శయ్యాధివాసం, పుష్పాధివాసం, వస్త్రాధివాసం, ఫలాధివాసం, దేవతాహోమాలు, హరివరాసనం ఘనంగా జరిగాయి. పూజల్లో ఆలయ చైర్మన్ సి.హెచ్. రామయ్య, ఈవో ఎన్. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

వ్యయ పరిశీలకుడి సమీక్ష

బంజారాహిల్స్: ఖైరతాబాద్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు మహేష్ జీ జివాడే శనివారం ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, స్టాటిక్ టీమ్స్, వీడియో టీమ్స్‌తో అర్‌ఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేశారు. ఆర్ఓ వెంకటేష్ దోత్రే తదితరులు పాల్గొన్నారు.

'టాప్' సమరానికి సమయం


రోహిత్

నేడు దక్షిణాఫ్రికాతో భారత్ ఢీ
- ఇప్పటికే సెమీస్ చేరిన ఇరు జట్లు
- జోరు మీదున్న ఆటగాళ్లు
- మ.గం.2.నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

వరల్డ్ కప్ లీగ్ మ్యాచ్‌ల చివరి దశలో ఒక ఆసక్తికర సమరానికి రంగం సిద్ధమైంది. పాయింట్ల పట్టికలో తొలి రెండు స్థానాల్లో ఉన్న జట్లు బలమైన ప్రత్యర్థిపై పైచేయి సాధించేందుకు సన్నద్ధమయ్యాయి. ఒక్క ఓటమి లేకుండా అజేయంగా సాగుతున్న టీమిండియా ఒక వైపు...అనూహ్యంగా నెదర్లాండ్స్ చేతిలో ఓడినా మిగతా అన్ని మ్యాచ్‌లలో తమ బలాన్ని చూపించిన సఫారీ బృందం సత్తా చాటాలని పట్టుదలగా ఉన్నాయి. ఈడెన్‌గార్డెన్స్ పోరులో భారత్, దక్షిణాఫ్రికాలలో ఎవరు విజేతగా నిలుస్తారనేది చూడాలి.


బవుమా

కోల్‌కతా: ఎదురు లేని ఆటతో వరుసగా ఏడు విజయాలు సాధించిన రోహిత్ సేన ఇప్పుడు ఎనిమిదో మ్యాచ్‌లోనూ గెలుపే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. నేడు జరిగే మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాను భారత్ ఎదుర్కొంటుంది. టోర్నీలో ఉన్న ఇతర బలమైన జట్లు ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్‌లనుంచి ఎలాంటి పోటీ లేకుండా అలవోక విజయాలు అందుకున్న టీమిండియాకు సెమీస్‌కు ముందు దక్షిణాఫ్రికా రూపంలో మరో పెద్ద జట్టు నిలబడింది. మరో వైపు అసాధారణ ఆట కనబరుస్తున్న సఫారీ కూడా అంతే స్థాయిలో గట్టి పోటీకి సవాల్ విసురుతోంది. **నేడు విరాట్ కోహ్లి 35వ పుట్టిన రోజు. ఈ రోజున వన్డేల్లో తన 49వ సెంచరీ సాధించి దిగ్గజం సచిన్ రికార్డును సమం చేస్తాడా అనేది అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.**

మార్పుల్లేకుండా...

భారత జట్టుకు సంబంధించి కించిత్ కూడా ఆందోళన కలిగించే అంశం లేదు. ఏడు విజయాల్లోనూ జట్టు సభ్యులంతా తమ వంతు పాత్ర పోషించారు. గత మ్యాచ్‌కు ముందు వరకు అయ్యర్ బ్యాటింగ్, సిరాజ్ వికెట్లు తీయకపోవడం కొంత సమస్య అనిపించినా...శ్రీలంకతో పోరులో ఆ బెంగా తీరింది. టాప్-3లో రోహిత్, గిల్, కోహ్లి చెలరేగుతుండగా....మిడిలార్డర్‌లో అయ్యర్, రాహుల్, సూర్యల జోరుతో భారత్ దూకుడు సాగుతోంది. పేసర్లు బుమ్రా, సిరాజ్, షమీ ఒకరితో మరొకరు పోటీ పడి బౌలింగ్ చేస్తుండగా...కుల్దీప్, జడేజా స్పిన్‌ను సఫారీ బ్యాటర్లు ఏమాత్రం ఎదుర్కోగలరనేది చూడాలి.

అంతా ఫామ్‌లో...

టోర్నీలో ఆరు మ్యాచ్‌లు గెలిచిన దక్షిణాఫ్రికా పాక్‌తో చివరి వరకు కాస్త తడబడగా, అనూహ్యంగా డచ్ చేతిలో ఓడింది. అయితే తొలుత బ్యాటింగ్ చేసిన ఐదు సార్లు ఆ జట్టు సాధించిన స్కోర్లు వారి బ్యాటింగ్ బలమేంటో చూపించాయి. 428, 311, 399, 382, 357...ఇలా నమోదు చేసి అన్నింటిలో కనీసం వంద పరుగుల తేడాతో సఫారీ టీమ్ నెగ్గింది. ఇప్పటికే నాలుగు సెంచరీలు సాధించిన డికాక్ ఒకే టోర్నీలో అత్యధిక శతకాల (5) రోహిత్ రికార్డు కోసం సన్నద్ధమయ్యాడు. బవుమా మినహా డసెన్, మార్క్‌రమ్, మిల్లర్, క్లాసెన్ చెలరేగిపోతున్నారు. ఇక రబడ, ఎన్‌గిడి, కొయెట్జీ, జాన్సెన్‌లతో కూడిన పేస్ దళంకు ఈడెన్ గార్డెన్స్ బౌన్సీ పిచ్‌పై కాస్త అవకాశం దొరికితే తిరుగుండదు.

తుది జట్లు (అంచనా)

భారత్: రోహిత్ (కెప్టెన్), గిల్, కోహ్లి, అయ్యర్, రాహుల్, సూర్యకుమార్, జడేజా, కుల్దీప్, షమీ, బుమ్రా, సిరాజ్.

దక్షిణాఫ్రికా: బవుమా (కెప్టెన్), డికాక్, డసెన్, మార్క్‌రమ్, మిల్లర్, క్లాసెన్, జాన్సెన్, రబడ, మహరాజ్, ఎన్‌గిడి, కొయెట్జీ

పిచ్, వాతావరణం

అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో సమతుల్యత ఉన్న పిచ్. ఇద్దరికీ మంచి అవకాశం ఉంది. వర్షసూచన లేదు కానీ మంచు ప్రభావం చూపించవచ్చు.

'జాన్సెన్‌తో ప్రమాదం పొంచి ఉంది'

(గౌతమ్ గంభీర్)

ఐపీఎల్‌లో కేకేఆర్ తరఫున ఆడిన సమయంలో షమీ తలపై జుట్టు ఎక్కువగా ఉండేది. సీనియర్లు సరదాగా గడిపే సమయంలోనూ అతను నిశ్శబ్దంగా ఉంటూ తన పనేంటో తాను చేసుకుపోయేవాడు. ఎక్కడో అమ్రోహాలాంటి చిన్న పట్టణంనుంచి కెరీర్ కోసం షమీ బయటకు వచ్చాడు. శ్రీలంకతో మ్యాచ్‌కు ముందు ఇంగ్లండ్ ప్లేయర్ స్టోక్స్‌కు అతను వేసిన స్పెల్ గురించి ప్రత్యేకంగా చెప్పాలి. చక్కటి గుడ్ లెంగ్త్ బంతులతో అతను కట్టిపడేయగా, స్టోక్స్ చిన్న క్లబ్ క్రికెటర్‌లా కనిపించాడు. పది బంతులు ఆడినా అతను పరుగు తీయలేకపోయాడు. షమీ తర్వాతి మ్యాచ్‌లో అదే జోరును కొనసాగించాడు. ఇప్పుడు తన సొంత మైదానం ఈడెన్ గార్డెన్స్‌కు అతను తిరిగొస్తున్నాడు. దక్షిణాఫ్రికాతో హోరాహోరీ పోరు ఖాయం. బౌన్స్ ఉండే ఇక్కడి పిచ్ పేస్ బౌలర్లకు అనుకూలిస్తుంది. భవిష్యత్తులో గొప్ప ఆల్‌రౌండర్ కాగల సామర్థ్యం మార్కో జాన్సెన్‌కు ఉంది. తన బౌలింగ్‌తో అతను కోహ్లి, రోహిత్‌లను కూడా ఇబ్బంది పెట్టగలడు. రబడ, ఎన్‌గిడిలాంటి బౌలర్లతో పాటు అద్భుత ఫీల్డింగ్ దక్షిణాఫ్రికా సొంతం. జట్టు బ్యాటింగ్‌ను డి కాక్ ముందుండి నడిపిస్తున్నాడు. నా లక్నో జట్టు సహచరుడైన డి కాక్ ప్రతిభ గురించి ఏనాడూ సందేహం లేదు.

ఫఖర్ మెరుపుల 'వాన'లో...

పాకిస్తాన్‌కు కీలక విజయం
- డీఎల్ పద్ధతిలో 21 పరుగులతో కివీస్‌పై గెలుపు
- రచిన్ శతకం వృథా
- తాజా ఫలితంతో సెమీస్‌కు దక్షిణాఫ్రికా


ఫఖర్


రచిన్

బెంగళూరు: ఇటు బ్యాటింగ్ మెరుపులు... అటు వర్షపు చినుకులతో చిన్నస్వామి స్టేడియం తడిసిపోయింది. ఈ క్రికెట్ మ్యాచ్ అభిమానుల్ని పరుగుల మజాలో ముంచింది. కానీ ఈ మజాను పూర్తిగా చవిచూడకముందే వర్షంతో ఆగిన ఆటలో డక్‌వర్త్ లూయిస్ (డీఎల్) పద్ధతి పాకిస్తాన్‌ను విజేతను చేస్తే... 400 పైచిలుకు చేసిన న్యూజిలాండ్ పరాజితగా మిగిలింది. పాక్ 21 పరుగులతో గెలిచి సెమీస్ అవకాశాలు సజీవంగా నిలబెట్టుకుంది. మొదట కివీస్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 401 పరుగుల భారీ స్కోరు చేసింది. రచిన్ రవీంద్ర (94 బంతుల్లో 108; 15 ఫోర్లు, 1 సిక్స్) ఈ టోర్నీలో మూడో సెంచరీ సాధించగా, గాయంనుంచి కోలుకొని బరిలోకి దిగిన కేన్ విలియమ్సన్ (79 బంతుల్లో 95; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. తర్వాత పాకిస్తాన్ కష్టమైన లక్ష్యం వైపు ధాటిగా దూసుకెళ్లింది. వానతో మ్యాచ్ నిలిచేసరికి 25.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 200 పరుగులు చేసింది. అప్పటి డక్‌వర్త్ లెక్కల ప్రకారం 25.3 ఓవర్లలో 179 చేస్తే కివీస్‌పై గెలుపు ఖాయం. కానీ పాక్ ఇంకో 21 పరుగులు ముందంజలో ఉంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఫఖర్ జమాన్ (81 బంతుల్లో 125 నాటౌట్, 8 ఫోర్లు, 11 సిక్స్‌లు) సిక్సర్లతో విరుచుకుపడి సెంచరీ సాధించాడు. కెప్టెన్ బాబర్ అజమ్ (63 బంతుల్లో 66 నాటౌట్; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) వేగంగా అర్ధసెంచరీ సాధించాడు. **కివీస్ ఓటమితో దక్షిణాఫ్రికా సెమీఫైనల్‌కు చేరింది.**

చెలరేగిన రచిన్, విలియమ్సన్

ముందుగా కివీస్ ఓపెనర్లు కాన్వే (39 బంతుల్లో 35; 6 ఫోర్లు), రచిన్ రవీంద్ర తొలి వికెట్‌కు 68 పరుగులతో చక్కని ఆరంభమిచ్చారు. కాన్వే అవుటయ్యాక... రచిన్‌కు కెప్టెన్ విలియమ్సన్ జతయ్యాక పరుగుల వేగం పెరిగింది. ఇద్దరి స్ట్రోక్‌ప్లేతో బౌండరీలు మంచినీళ్ల ప్రాయంలా వచ్చేశాయి. 16వ ఓవర్లో జట్టు వంద పరుగులు చేరుకుంటే... కాసేపటికే 29 ఓవర్లోనే స్కోరు 200 దాటేసింది. ఆలోపే రవీంద్ర, విలియమ్సన్ చకచకా ఫిఫ్టీలు పూర్తిచేసుకొని శతకాలపై కన్నేశారు. ఈ క్రమంలో రచిన్ 88 బంతుల్లో సఫలం చేసుకోగా, విలియమ్సన్ 5 పరుగుల దూరంలోనే నిష్క్రమించాడు. దీంతో రెండో వికెట్‌కు 180 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. తర్వాత వచ్చిన వారంతా తలా ఒక చేయి వేయడంతో కివీస్ స్కోరు 400 దాటింది. ఫిలిప్స్ (25 బంతుల్లో 41; 4 ఫోర్లు, 2 సిక్స్‌లు), చాప్‌మన్ (27 బంతుల్లో 39; 7 ఫోర్లు), మిచెల్ (18 బంతుల్లో 29; 4 ఫోర్లు, 1 సిక్స్), సాన్‌ట్నర్ (17 బంతుల్లో 26 నాటౌట్; 2 సిక్స్‌లు) మెరుగ్గా ఆడారు.

ఫఖర్ విధ్వంసం

వర్షంతో ఆగి..సాగిన మ్యాచ్‌లో చివరకు పాక్ విజయ లక్ష్యాన్ని డీఎల్ పద్ధతిలో 41 ఓవర్లలో 342 పరుగులుగా నిర్దేశించారు. అంటే సగటున ప్రతి ఓవర్‌కు 8 పరుగుల పైచిలుకే చేసుకుంటూ పోవాలి. ఇది వన్డేలో కొండంత లక్ష్యం. దీన్ని ఓపెనర్ ఫఖర్ జమాన్ విధ్వంసం కరిగించేలా చేసింది. మరో ఓపెనర్ షఫీక్ (4) వికెట్ పారేసుకున్నా... కెప్టెన్ బాబర్ ఆజమ్‌తో ధనాధన్ ఛేదనకు శ్రీకారం చుట్టాడు. 4 ఓవర్లలో 12/1 స్కోరుతో ఉన్నప్పుడు పాక్ ఇంకేం ఛేదిస్తుందిలే అనుకున్నారంతా! కానీ తర్వాత ఫఖర్ బ్యాట్ సిక్సర్లతో శివమెత్తడంతో న్యూజిలాండ్ ప్రధాన బౌలింగ్ దళమంతా కకావికలమైంది. ఒక ఓవర్లో 17, మరో ఓవర్లో 16, ఇంకో రెండు ఓవర్లలో 15 చొప్పున పరుగులు రావడంతో పాక్ స్కోరు ఒక్కసారిగా పుంజుకుంది. 20వ ఓవర్ రెండో బంతికే ఫఖర్ (63 బంతుల్లోనే) సెంచరీ పూర్తయింది. అప్పటికి జట్టు స్కోరు 145 పరుగులైతే ఇందులో వంద అతనొక్కడే చేశాడంతే ఫఖర్ బ్యాటింగ్ సునామీ ఏ రేంజ్‌లో ఉందో అర్థం చేసుకోవచ్చు. బాబర్ కూడా 52 బంతుల్లో అర్ధ శతకం సాధించగా, 26వ ఓవర్లో మళ్లీ వానొచ్చింది. ఆ తర్వాత తిరిగి కొనసాగలేదు. చిత్రమేమిటంటే సోధి వేసిన 25వ ఓవర్లోనే బాబర్ ఒక సిక్స్, ఫఖర్ రెండు సిక్సర్లతో 20 పరుగులు పిండుకున్నారు. ఆ తర్వాత 3 బంతులకే ఆట ఆగిపోయింది. అంటే 25వ ఓవరే ఫలితాన్ని తలకిందులు చేసింది! ఆ ఓవర్ కంటే ముందు ఆగిపోతే కివీసే గెలిచేది!

స్కోరు వివరాలు

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: కాన్వే (సి) రిజ్వాన్ (బి) హసన్ 35; రచిన్ (సి) షకీల్ (బి) వసీమ్ 108; విలియమ్సన్ (సి) ఫఖర్ (బి) ఇఫ్తికార్ 95; మిచెల్ (బి) రవూఫ్ 29; చాప్‌మన్ (బి) వసీమ్ 39; ఫిలిప్స్ (బి) వసీమ్ 41; సాన్‌ట్నర్ నాటౌట్ 26; లాథమ్ నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 26; **మొత్తం (50 ఓవర్లలో 6 వికెట్లకు) 401. వికెట్ల పతనం:** 1-68, 2-248, 3-261, 4-318, 5-345, 6-388. **బౌలింగ్:** షాహిన్ అఫ్రిది 10-0-90-0, హసన్ అలీ 10-0-82-1, ఇఫ్తికార్ 8-0-55-1, రవూఫ్ 10-0-85-1, వసీమ్ 10-0-60-3, సల్మాన్ 2-0-21-0. **పాకిస్తాన్ ఇన్నింగ్స్:** షఫీక్ (సి) విలియమ్సన్ (బి) సౌతీ 4; ఫఖర్ నాటౌట్ 126; బాబర్ నాటౌట్ 66; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (25.3 ఓవర్లలో వికెట్ నష్టానికి) 200/1. వికెట్ల పతనం:** 1-6. **బౌలింగ్:** బౌల్ట్ 6-0-50-0, సౌతీ 5-0-27-1, సాన్‌ట్నర్ 5-0-35-0, ఫిలిప్స్ 5-1-42-0, ఇష్ సోధి 4-0-44-0, మిచెల్ 0.3-0-1-0.

ప్రపంచకప్ పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	పా	నె.ర.రే.
భారత్	7	7	0	14	2.102
దక్షిణాఫ్రికా	7	6	1	12	2.290
ఆస్ట్రేలియా	7	5	2	10	0.924
న్యూజిలాండ్	8	4	4	8	0.398
పాకిస్తాన్	8	4	4	8	0.036
అఫ్గానిస్తాన్	7	4	3	8	-0.330
శ్రీలంక	7	2	5	4	-1.162
నెదర్లాండ్స్	7	2	5	4	-1.398
బంగ్లాదేశ్	7	1	6	2	-1.446
ఇంగ్లండ్	7	1	6	2	-1.504

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

హార్దిక్ పాండ్యా అవుట్

జట్టులోకి ప్రసిధ్ కృష్ణ



కోల్‌కతా: టోర్నీ కీలక దశలో భారత్‌కు అనూహ్య షాక్ తగిలింది. బంగ్లాతో మ్యాచ్‌లో గాయపడిన ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా పూర్తిగా కోలుకోలేదు. దాంతో అతను మిగతా మ్యాచ్‌లలో ఆడే అవకాశం లేకుండా టోర్నీనుంచి పూర్తిగా తప్పుకున్నాడు. టోర్నీలో ఆడిన నాలుగో మ్యాచ్‌లో పాండ్యా మడమకు గాయమైంది. అతని స్థానంలో సరిగ్గా అదే తరహా ఆల్‌రౌండర్ భారత్‌కు అందుబాటులో లేడు. దాంతో పేసర్ ప్రసిధ్ కృష్ణను వరల్డ్ కప్ టీమ్‌లోకి ఎంపిక చేశారు.

ఫైనల్లో భారత మహిళలు

ఆసియా చాంపియన్స్ ట్రోఫీ హాకీ



రాంచీ: మహిళల హాకీ ఆసియా చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ఫైనల్లోకి ప్రవేశించింది. శనివారం జరిగిన సెమీస్‌లో భారత్ 2-0 గోల్స్ తేడాతో దక్షిణ కొరియాపై విజయం సాధించింది. భారత్ తరఫున సలీమా టెటె 11వ నిమిషంలో ఫీల్డ్ గోల్ సాధించగా...19వ నిమిషంలో పెనాల్టీ ద్వారా వైష్ణవి విఠల్ ఫాల్కే గోల్ నమోదు చేసింది. ఆసియా క్రీడల రజతపతక విజేత కొరియా తీవ్రంగా పోరాడినా ఒక్క గోల్ కూడా నమోదు చేయలేకపోయింది. మరో సెమీస్‌లో జపాన్ 2-1తో చైనాను ఓడించింది. నేడు జరిగే ఫైనల్లో చైనాతో భారత్ తలపడుతుంది.

ఇంగ్లండ్ ఖేల్ ఖతం

- మళ్లీ ఓడిన డిఫెండింగ్ చాంపియన్
- 33 పరుగులతో ఆస్ట్రేలియా గెలుపు
- సెమీస్‌కు చేరువైన కంగారూలు





అహ్మదాబాద్: డిఫెండింగ్ చాంపియన్, టోర్నీ ఫేవరెట్‌లలో ఒకటైన ఇంగ్లండ్ ప్రపంచకప్ నుంచి అధికారికంగా నిష్క్రమించింది. వరుసగా ఐదో ఓటమితో... మొత్తం 6 పరాజయాలతో ఆ జట్టు పాయింట్ల పట్టికలో అట్టడుగున నిలిచింది. మరో వైపు ఐదు సార్లు విశ్వవిజేత ఆస్ట్రేలియా ఆరంభ దశలో తడబడినప్పటికీ తర్వాత జూలు విదిల్చింది. క్రమంగా గెలుపుబాట పట్టి ప్రత్యర్థుల ఆట కటిస్తూ సెమీస్‌కు మరింత చేరువైంది. శనివారం జరిగిన పోరులో ఆసీస్ 33 పరుగుల తేడాతో ఇంగ్లండ్‌ను ఓడించింది. ముందుగా ఆసీస్ 49.3 ఓవర్లలో 286 పరుగుల వద్ద ఆలౌటైంది. లబుషేన్ (83 బంతుల్లో 71; 7 ఫోర్లు), కామెరాన్ గ్రీన్ (52 బంతుల్లో 47; 5 ఫోర్లు), స్మిత్ (52 బంతుల్లో 44; 3 ఫోర్లు) రాణించారు. తర్వాత ఇంగ్లండ్ 48.1 ఓవర్లలో 253 పరుగులకే ఆలౌటైంది. బెన్ స్టోక్స్ (90 బంతుల్లో 64; 2 ఫోర్లు, 3 సిక్స్‌లు), డేవిడ్ మలాన్ (64 బంతుల్లో 50; 4 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ సెంచరీలు సాధించారు. మొయిన్ అలీ (43 బంతుల్లో 42; 6 ఫోర్లు), వోక్స్ (33 బంతుల్లో 32; 4 ఫోర్లు, 1 సిక్స్) మెరుగ్గా ఆడారు. ఆస్ట్రేలియా బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఆడమ్ జంపా (3/21), స్టార్క్(2/66), హాజల్‌వుడ్ (2/49), కమిన్స్ (2/49) సమష్టిగా ప్రత్యర్థిని దెబ్బ తీశారు.

టోర్నీ తొలి మ్యాచ్‌లో గత ఫైనలిస్ట్ న్యూజిలాండ్ చేతిలో 9 వికెట్ల తేడాతో ఓడిన ఇంగ్లండ్... తర్వాతి మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై మాత్రమే 137 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఆ తర్వాత వరుసగా అఫ్గనిస్తాన్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, భారత్, ఆస్ట్రేలియాల చేతిలో ఓడింది. నామమాత్రమైన చివరి మ్యాచ్‌లో ఆ జట్టు బుధవారం నెదర్లాండ్స్‌తో తలపడుతుంది. 2015 ప్రపంచకప్‌లో చెత్త ప్రదర్శనతో లీగ్ దశలోనే నిష్క్రమించిన ఇంగ్లండ్ ఆ జట్టు వన్డేల్లో ఒక్కసారిగా స్వరూపం మార్చుకుంది. భీకర ఆటతో తర్వాతి నాలుగేళ్ల పాటు వన్డే క్రికెట్‌ను శాసించి 2019లో జగజ్జేతగా నిలిచిన టీమ్ ఇప్పుడు నాలుగేళ్ల తర్వాత మళ్లీ పతనావస్థకు చేరి మరో సారి 2015కు ముందు రోజులను గుర్తుకు తెచ్చింది.

స్కోరు వివరాలు

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: హెడ్ (సి) రూట్ (బి) వోక్స్ 11; వార్నర్ (సి) విల్లీ (బి) వోక్స్ 15; స్మిత్ (సి) అలీ (బి) రషీద్ 44; లబుషేన్ (ఎల్బీ) (బి) వుడ్ 71; ఇంగ్లిస్ (సి) అలీ (బి) రషీద్ 3; గ్రీన్ (బి) విల్లీ 47; స్టొయినిస్ (సి) బెయిర్‌స్టో (బి) లివింగ్‌స్టోన్ 35; కమిన్స్ (సి) మలాన్ (బి) వుడ్ 10; స్టార్క్ (సి) అలీ (బి) వోక్స్ 10; జంపా (సి) బట్లర్ (బి) వోక్స్ 29; హాజల్‌వుడ్ నాటౌట్ 1; ఎక్స్‌ట్రాలు 10; **మొత్తం (49.3 ఓవర్లలో ఆలౌట్) 286. వికెట్ల పతనం:** 1-11, 2-38, 3-113, 4-117, 5-178, 6-223, 7-241, 8-247, 9-285, 10-286. **బౌలింగ్:** విల్లీ 10-1-48-1, వోక్స్ 9.3-0-54-4, వుడ్ 10-0-70-2, లివింగ్‌స్టోన్ 6-0-42-1, మొయిన్ అలీ 4-0-28-0, రషీద్ 10-0-38-2.

ఇంగ్లండ్ ఇన్నింగ్స్: బెయిర్‌స్టో (సి) ఇంగ్లిస్ (బి) స్టార్క్ 0; మలాన్ (సి) హెడ్ (బి) కమిన్స్ 50; రూట్ (సి) ఇంగ్లిస్ (బి) స్టార్క్ 13; స్టోక్స్ (సి) స్టొయినిస్ (బి) జంపా 64; బట్లర్ (సి) గ్రీన్ (బి) జంపా 1; మొయిన్ అలీ (సి) వార్నర్ (బి) జంపా 42; లివింగ్‌స్టోన్ (సి) సబ్-అబాట్ (బి) కమిన్స్ 2; వోక్స్ (సి) లబుషేన్ (బి) స్టొయినిస్ 32; విల్లే (సి) జంపా (బి) హాజల్‌వుడ్ 15; రషీద్ (సి) ఇంగ్లిస్ (బి) హాజల్‌వుడ్ 20; వుడ్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 14; **మొత్తం (48.1 ఓవర్లలో ఆలౌట్) 253. వికెట్ల పతనం:** 1-0, 2-19, 3-103, 4-106, 5-169, 6-174, 7-186, 8-216, 9-253, 10-253. **బౌలింగ్:** స్టార్క్ 10-0-66-2, హాజల్‌వుడ్ 9.1-1-49-2, కమిన్స్ 10-1-49-2, జంపా 10-0-21-3, హెడ్ 5-0-28-0, స్టొయినిస్ 4-0-34-1.

సినిమా

నా మనసుకు దగ్గరైన కథ ఇది


హన్సిక

\- హన్సిక

హన్సిక టైటిల్ రోల్ చేసిన ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ 'మై నేమ్ ఈజ్ శృతి'. శ్రీనివాస్ ఓంకార్ దర్శకత్వంలో బురుగు రమ్య ప్రభాకర్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 17న రిలీజ్ కానుంది. శనివారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు శ్రీనివాస్ గౌడ్, దర్శకుడు అశోక్ అతిథులుగా హాజరై, ఈ సినిమా హిట్టవ్వాలన్నారు. హన్సిక మాట్లాడుతూ– ''మంచి థ్రిల్లర్ సబ్జెక్ట్ ఫిల్మ్ ఇది. నా మనసుకు దగ్గరైన కథ. దర్శకుడు శ్రీనివాస్‌గారు ఎంతో కష్టపడ్డారు. ప్రభాకర్‌గారు రాజీ పడకుండా నిర్మించారు. ఈ చిత్రంతో తెలుగు ప్రేక్షకులు నన్ను మరోసారి ఆదరిస్తారని నమ్ముతున్నాను'' అన్నారు. ''నేను కొత్త దర్శకుడిని అయినా కథను నమ్మి, నన్ను ప్రోత్సహించిన హన్సికగారికి, సపోర్ట్ చేసిన ప్రభాకర్‌గారికి, సహకరించిన సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు'' అన్నారు శ్రీనివాస్ ఓంకార్. ''ప్రత్యేక శ్రద్ధతో ఈ సినిమా చేసిన హన్సికకు థ్యాంక్స్'' అన్నారు ప్రభాకర్. ఈ కార్యక్రమంలో మ్యూజిక్ డైరెక్టర్ మార్క్ కె రాబిన్, ఎడిటర్ చోటా కె ప్రసాద్, కెమెరామేన్ కిశోర్, కో ప్రొడ్యూసర్ బండి పవన్ కుమార్, లైన్ ప్రొడ్యూసర్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

కరిచే కళ్లే చూసి...


రీతూ వర్మ, విక్రమ్

విక్రమ్, రీతూ వర్మ జంటగా గౌతమ్ వాసుదేవ్ మీనన్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రం 'ధ్రువ నక్షత్రం'. రెండు భాగాలుగా విడుదల కానున్న ఈ సినిమా తొలి భాగం 'ధ్రువ నక్షత్రం: చాప్టర్ 1 యుద్ధకాండం' ఈ నెల 24న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమాలోని 'కరిచే కళ్లే చూసి కుదేలయ్యానయ్యా..' పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. సంగీత దర్శకుడు హ్యారీస్ జయరాజ్ స్వరపరచిన ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యం అందించగా, శ్రీలేఖా పార్థసారధి పాడారు.

సమ్మర్‌లో సత్యభామ


కాజల్ అగర్వాల్

కాజల్ అగర్వాల్ టైటిల్ రోల్‌లో, నవీన్ చంద్ర, ప్రకాశ్‌రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్న క్రైమ్ థ్రిల్లర్ ఫిల్మ్ 'సత్యభామ'. సుమన్ చిక్కాల దర్శకత్వంలో బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపెల్లి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకుడిగా వ్యవహరిస్తుండటంతో పాటు స్క్రీన్ ప్లే కూడా అందించారు. కాజల్ అగర్వాల్ పోలీసాఫీసర్‌గా నటిస్తున్న ఈ చిత్రం టీజర్‌ను దీపావళికి రిలీజ్ చేయనున్నట్లుగా యూనిట్ వెల్లడించింది. ఈ సందర్భంగా నిర్మాత బాబీ తిక్క మాట్లాడుతూ– ''ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ 60 శాతం పూర్తయింది. ఈ నెల రెండో వారంలో కొత్త షెడ్యూల్‌ను ఆరంభిస్తాం. సమ్మర్‌లో ఈ సినిమాను విడుదల చేసేలా సన్నాహాలు చేస్తున్నాం'' అని అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: శ్రీ చరణ్ పాకాల, సహనిర్మాత: బాలాజీ.

మా కష్టాన్ని మర్చిపోయే విజయం లభించింది

\- వంశీ నందిపాటి


వంశీ, 'బన్నీ' వాసు, రాజేశ్, కామాక్షి, అనిల్, గౌరీకృష్ణ

'సత్యం' రాజేశ్, కామాక్షీ భాస్కర్ల ప్రధాన తారాగణంగా రూపొందిన హారర్ అండ్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మా ఊరి పొలిమేర 2'. అనిల్ విశ్వనాథ్ దర్శకత్వంలో గౌరీకృష్ణ నిర్మించిన ఈ చిత్రాన్ని పంపిణీదారుడు వంశీ నందిపాటి ఈ నెల 3న రిలీజ్ చేశారు. శనివారం జరిగిన ఈ సినిమా సక్సెస్ మీట్‌కు అతిథిగా హాజరైన నిర్మాత 'బన్నీ' వాసు మాట్లాడుతూ– ''ఈ సినిమా కోసం వంశీ, గౌరీకృష్ణ చాలా కష్టపడ్డారు. ఈ సినిమా ఘనవిజయం సాధించడం ఆనందంగా ఉంది'' అన్నారు. ''మా ఊరి పొలిమేర 1' ఓటీటీలో విడుదలైనా, పార్ట్ 2 థియేటర్స్‌లో రిలీజై ఇంతటి ఘనవిజయం సాధించడం ఆనందంగా ఉంది. ఈ సినిమా రిలీజ్ కోసం గౌరీకృష్ణ ఎంత కష్టపడ్డారో మాకు తెలుసు. మమ్మల్ని ప్రోత్సహించిన 'బన్నీ' వాసు, వంశీగార్లకు ధన్యవాదాలు'' అన్నారు 'సత్యం' రాజేశ్, అనిల్ విశ్వనాథ్. ''ఈ సినిమా విషయంలో మూడు రోజుల నుంచి మేం చాలా కష్టపడ్డాం. ఆ కష్టాన్ని మర్చిపోయేలా మంచి విజయం దక్కడం హ్యాపీగా ఉంది'' అన్నారు వంశీ నందిపాటి. ''కలెక్షన్స్ రిపోర్ట్స్ చూసి హ్యాపీగా ఉన్నాం'' అన్నారు కామాక్షి.

ఓ ఆత్మ ప్రతీకారం


నిషా, శ్రీ హర్ష

వీర్, శ్రీ హర్ష, నిషా, ఖుషి ముఖ్య తారలుగా తోట కృష్ణ దర్శకత్వంలో కేవీ పాపారావు నిర్మించిన 'చండిక' ఈ నెలలోనే రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన ఈ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో తోట కృష్ణ మాట్లాడుతూ– ''ఓ ఆత్మ ప్రతీకారం తీర్చుకునే విధానాన్ని కొత్తగా చూపించాం. ఈ చిత్రంలో నిర్మాత గురురాజ్ ఓ కీలక పాత్ర చేశారు'' అన్నారు. ''ఈ సినిమాకు నేనే కథ రాశాను'' అన్నారు చిత్రనిర్మాత కేవీ పాపారావు. ఈ చిత్రానికి సంగీతం: చేతన్ విన్, కెమెరా: నగేశ్.

కొత్త కాన్సెప్ట్‌తో తీశాం

\- కార్తీక్ రాజు


కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి

కార్తీక్ రాజు, సిమ్రాన్ చౌదరి, ఐరా హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం 'అథర్వ'. మహేశ్ రెడ్డి దర్శకత్వంలో నూతలపాటి నరసింహం, అనసూయమ్మ సమర్పణలో సుభాష్ నూతలపాటి నిర్మించారు. ఈ సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ సంస్థ డిసెంబరు 1న రిలీజ్ చేయనుంది. ఈ సందర్భంగా శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో కార్తీక్ రాజు మాట్లాడుతూ– ''కొత్త కాన్సెప్ట్‌తో తీసిన సినిమా ఇది. నాకు తెలిసి ఇండియాలో ఈ తరహా సినిమా ఇప్పటివరకు రాలేదు'' అన్నారు. ''ఒక కేసుకి ఎంతో ముఖ్యమైన క్లూస్‌ని గుర్తించే క్లూస్ డిపార్ట్‌మెంట్ గురించిన సినిమా ఇది. ఇందులో బయోమెట్రిక్ అనలిస్ట్‌గా కార్తీక్ రాజు, జర్నలిస్ట్‌గా సిమ్రాన్ చౌదరి నటించారు'' అన్నారు మహేశ్ రెడ్డి. ''సినిమాల పట్ల ఎంతో తపన ఉన్న వాళ్లు కలిసి కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది'' అన్నారు సుభాష్ నూతలపాటి. ''చాలా ఎఫర్ట్స్ పెట్టి ఈ సినిమా చేశాం. దయచేసి థియేటర్స్‌లో చూడండి'' అన్నారు సిమ్రాన్ చౌదరి.

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

కాంగ్రెస్ అంటేనే స్కాములే..

- కేసీఆర్ అంటే స్కీములు
- ప్రాంతీయ పార్టీలు ఉన్న చోట బీజేపీ గెలువలే
- మీట్ ది ప్రెస్‌లో రాష్ట్ర కార్మిక, ఉపాధికల్పన శాఖ మంత్రి మల్లారెడ్డి



సాక్షి, మేడ్చల్ జిల్లా: టీపీసీసీ కొనుక్కున్న మల్కాజిగిరి ఎంపీ రేవంత్‌రెడ్డి ఎమ్మెల్యేల టికెట్లు అమ్ముకుంటున్నాడని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అంటే స్కాములని, ముఖ్యమంత్రి కేసీఆర్ అంటే స్కీములని, తెలంగాణ రాష్ట్రంలో ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేవని మంత్రి పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణలో సంపద పెంచుతూ..పేద ప్రజలకు పంచుతున్నారని కొనియాడారు. రాహుల్ గాంధీ పుట్టినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ పరిపాలిస్తుందని, వారి హయాంలో నీళ్లు, కరెంట్ ఉన్నా..ఇవ్వలేకపోయారని మంత్రి మల్లారెడ్డి ఎద్దేవా చేశారు. మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన తర్వాత రేవంత్‌రెడ్డి నియోజకవర్గం ప్రజల ముఖం చూసింది లేదని, వారి మంచి, చెడ్డలను ఆలోచించింది కూడా లేదని ఆయన ధ్వజమెత్తారు.

ప్రాంతీయ పార్టీలు ఉన్న చోట బీజేపీ గెలువలే..

ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బీజేపీ గెలువలేదని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఉన్న చోటనే గెలిచిందని, అలాగే, కాంగ్రెస్ పార్టీ కూడా బీజేపీ ప్రభుత్వాలు ఉన్నచోటనే గెలిచిందని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలను లూటీ చేసిందన్నారు. మేడిగడ్డపై బీజేపీ, కాంగ్రెస్ పార్టీలది ఎన్నికల స్టంట్ మాత్రమేనని, దేశానికే ఆదర్శంగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టుపై బురద జల్లే ప్రయత్నం జరుగుతుందన్నారు.

'మైనంపల్లి పిచ్చికుక్క అయిండు'

మైనంపల్లి హన్మంతరావు బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడు మంచిగుండే...ఇప్పుడేమో పైల్మాన్‌గా, రౌడీ గామారి 'చంపేస్తా.. కాలేజీలను మూసేస్తానని' ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ..పిచ్చి కుక్క అయిందని మంత్రి మల్లారెడ్డి విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధిలోనూ..పేదలకు సంక్షేమ పథకాలను అందించటంలోనూ మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా నంబర్ వన్‌గా నిలిచిందని మల్లారెడ్డి తెలిపారు. మీట్ ది ప్రెస్ కార్యక్రమాన్ని హైదరాబాద్ ప్రెస్ క్లబ్ నిర్వహించగా, ఇందులో అధ్యక్షుడు వేణుగోపాల్‌నాయుడు, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వరల్డ్ రోబో ఒలింపియాడ్ ఫైనల్‌లో నగర విద్యార్థులు

సాక్షి, సిటీబ్యూరో: పనామా సిటీ వేదికగా ఈ నెల 7వ తేదీ నుంచి జరగనున్న ప్రతిష్టాత్మక వరల్డ్ రోబో ఒలింపియాడ్ ఫైనల్‌లో ఫ్యూచర్ ఇన్నోవేటర్స్ సీనియర్ విభాగంలో నగరానికి చెందిన చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు శ్రీతేజస్ మోహన్ కల్లూరి, చార్వి జైన్‌లు భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 'కనెక్టింగ్ ది వరల్డ్' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ ఏడాది రోబోటిక్స్ చాంపియన్‌షిప్ కోసం శ్రీతేజస్–చార్వితో టీమ్ ఓడల ద్వారా యాంకరింగ్ చేయడం, స్నాప్ చేసిన కేబుల్‌లను గుర్తించడం, సంబంధిత పార్టీల సమాచారం ఆధారంగా నీటి అడుగున ఫైబర్ ఆప్టిక్ కేబుల్‌ను స్నాప్ చేయడాన్ని నిరోధించడానికి రోబోటిక్ మోడల్‌ను రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా 90 దేశాల నుంచి పాల్గొనే జట్లతో ఈ టీం పోటీపడతుంది. గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో సెంటర్ అండ్ మార్ట్‌లో సెప్టెంబర్ 28–29 తేదీల్లో జరిగిన ఫ్యూచర్ ఇన్నోవేటర్స్ విభాగంలో సీనియర్స్ ఏజ్ గ్రూప్ (14–19)లో వరల్డ్ రోబోట్ ఒలింపియాడ్ (డబ్ల్యూఆర్ఓ) ఇండియా నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో ఈ బృందం మొదటి బహుమతిని గెలుచుకుంది.

డిప్లొమా ఉద్యోగులకు ఇంజినీరింగ్‌లో ప్రవేశాలు

ఉస్మానియా యూనివర్సిటీ: డిప్లొమా అర్హతతో వివిధ ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులకు ఓయూ క్యాంపస్ ఇంజినీరింగ్ కాలేజీలో మూడు కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరామ్ వెంకటేష్ శనివారం తెలిపారు. డిప్లొమాతో ఉద్యోగాలు చేసే అభ్యర్థులకు బీఈ/బీటెక్ కోర్సుల్లో ఉద్యోగులకు ప్రవేశాలు కల్పించేందుకు ఏఐసీటీఈ (2023–2024) ఈ విద్యా సంవత్సరం నుంచి అనుమతినిచ్చినట్లు పేర్కొన్నారు. సివిల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాలలో ఈ విద్యా సంవత్సరం నుంచి 30 సీట్లకు ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మూడు విభాగాలలో అర్హత గల అభ్యర్థులకు బీఈ ఇన్ సివిల్ ఇంజినీరింగ్, బీఈ ఇన్ మెకానికల్ ఇంజినీరింగ్, బీఈ ఇన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ (ఏఐఎంఎల్) కోర్సుల్లో నేరుగా ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాలు కల్పించనున్నట్లు వివరించారు. వయోపరిమితి లేని ఈ కోర్సుల్లో ప్రవేశాలకు ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 6 నుంచి 21 వరకు, రూ.1500 అపరాధ రుసుముతో ఈ నెల 25 వరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హుల జాబితాను ఈ నెల 30 ప్రకటించి డిసెంబరు 2న మొదటి విడత కౌన్సెలింగ్, 8న రెండో విడత కౌన్సెలింగ్ చేపట్టనున్నట్లు తెలిపారు. సీట్ల సంఖ్య 30 కంటే ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు ఉస్మానియా.ఏసీ.ఇన్ వెబ్‌సైట్ చూడవచ్చు.

తెలంగాణను అప్పుల్లో ముంచిన ఘనత కేసీఆర్‌దే

కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

అబిడ్స్: తెలంగాణ రాష్ట్రాన్ని రూ.5 లక్షల కోట్ల అప్పుల పాలు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ పేర్కొన్నారు. శనివారం ధూల్‌పేటలో ఎమ్మెల్యే రాజాసింగ్ నామినేషన్ కోసం నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. పదేళ్ల క్రితం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చని కేసీఆర్..రాష్ట్రాన్ని కేవలం అప్పుల ఊబిలోకి మాత్రమే తీసుకువెళ్లారన్నారు. వేల కోట్లు సంపాదించిన కేసీఆర్ కుటుంబం తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఎవరిపేరు తెరపైకి వచ్చిందో అందరికీ తెలిసిందేనన్నారు. తెలంగాణ నుంచి ఢిల్లీ వరకు మద్యం కుంభకోణంలో ఎవరిపేరు చర్చ జరుగుతుందో తెలుసన్నారు. తండ్రీ కొడుకులు, కూతురు, అల్లుడు ఇలా కేసీఆర్ కుటుంబం అంతా తెలంగాణను దోచుకోవడంలో భాగస్వాములయ్యారని ఆరోపించారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ బెయిల్‌పై వచ్చిన రాహుల్‌గాంధీ తెలంగాణకు వచ్చి గ్యారంటీలు ప్రకటిస్తే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు.



ధూల్‌పేట్‌లో ర్యాలీలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాకూర్, రాజాసింగ్

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు అవినీతిలో కవలలే అని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ ఇక్కడ హ్యాట్రిక్ సాధించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త నడుం బిగించి గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

రెండో రోజు 29 నామినేషన్లు

సాక్షి, సిటీబ్యూరో: గ్రేటర్ పరిధిలో రెండో రోజు శనివారం మొత్తం 29 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో హైదరాబాద్ జిల్లాలో 11 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ముషీరాబాద్.. ముత్యాలరాజు (ధర్మసమాజ్ పార్టీ), మలక్‌పేట.. సయ్యద్ బిలాల్ (స్వతంత్ర), అల్గోల రమేశ్ (బీఎస్పీ), అంబర్‌పేట.. దేవరుప్పుల శ్రీకాంత్ (స్వతంత్ర), ఖైరతాబాద్.. మహ్మద్ మాజిద్ (ఆప్), జూబ్లీహిల్స్.. సూదిరెడ్డి శివశంకర్‌రెడ్డి (స్వతంత్ర), నాంపల్లి.. హెచ్.సంతోష్ కుమార్ (బీఆర్ఎస్), గోషామహల్.. టి.రాజాసింగ్ (బీజేపీ), యాకుత్‌పురా.. మహ్మద్ అక్రం అలీఖాన్ (స్వతంత్ర), ఎ. సరిత (స్వతంత్ర), కంటోన్మెంట్.. జాజుల భాస్కర్ (శ్రమజీవి పార్టీ)లు ఉన్నారు.


రంగారెడ్డి జిల్లాలో 12..

చేవెళ్ల నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్య, ఎల్బీనగర్ సామ రంగారెడ్డి, (బీజేపీ), రాజేంద్రనగర్ తోకల శ్రీనివాసరెడ్డి (బీజేపీ), మహేశ్వరం అందెల శ్రీరాములు యాదవ్ (బీజేపీ) నామినేషన్లు దాఖలు చేశారు.

మేడ్చల్‌లో 6..

మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాకు సంబంధించి మల్కాజిగిరి నుంచి 2, కూకట్‌పల్లి 1, ఉప్పల్ నుంచి 3 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

నేడు ఐఏయూ 50 కేఎం వరల్డ్ చాంపియన్‌షిప్



ఐఏయూ వరల్డ్ చాంపియన్‌షిప్ వివరాలు వెల్లడిస్తున్న నిర్వాహకులు

సనత్‌నగర్: ప్రపంచ చాంపియన్ షిప్‌కు నగరం వేదికైంది. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కేంద్రంగా దేశంలోనే మొట్టమొదటిసారిగా ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆఫ్ అల్ట్రా రన్నర్స్ (ఐఏయూ) 50 కేఎం వరల్డ్ చాంపియన్‌షిప్–2023 ఆదివారం జరగనుంది. దీంతో పాటు ఏజెస్ ఫెడరల్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ హాఫ్ మారథాన్ సైతం నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన సన్నాహక కార్యక్రమం శనివారం అమీర్‌పేట గ్రీన్ పార్కు హోటల్‌లో జరిగింది. ఐఏయూ, అథ్లెటిక్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్‌ఐ) సహకారంతో ఎన్‌ఈబీ స్పోర్ట్స్ నిర్వహించే 50కేఎం చాంపియన్‌షిప్‌కు అమెరికా, జర్మనీ, స్పెయిన్, దక్షిణాఫ్రికా, క్రొయేషియా, జపాన్, ఆస్ట్రేలియా, గ్రేట్ బ్రిటన్, భారత్ సహా 22 దేశాలకు చెందిన 150 మంది క్రీడాకారులు ఇందులో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఐఏయూ వరల్డ్ చాంపియన్‌షిప్‌కు భారతదేశం ఆతిథ్యమివ్వడం ప్రప్రథమం. ఏజెస్ ఫెడరల్ బ్రాండ్ అంబాసిడర్ సచిన్ టెండూల్కర్ అన్ని కేటగిరీల రేసులను ఉదయం 7 గంటలకు జెండా ఊపి ప్రారంభిస్తారని తెలిపారు. కార్యక్రమంలో పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్, ఐఏయూ అధ్యక్షుడు నదీంఖాన్, వరల్డ్ అథ్లెటిక్స్ వైస్ ప్రెసిడెంట్ ఆదిల్లే సుమరివల్లా తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల స్నాచర్ అరెస్టు

సాక్షి, సిటీబ్యూరో: సెల్ ఫోన్ల దొంగతనాలు చేస్తున్న నిందితున్ని ఈస్ట్ జోన్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) పోలీసులు అరెస్టు చేశారు. యాకుత్‌పురకు చెందిన మహమ్మద్ అనే వ్యక్తి యాకత్‌పురాలోని పలు పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాడు. మలక్‌పేట్, చాదర్‌ఘాట్, సరూర్‌నగర్ పీఎస్ పరిధిలో రూ.40 వేలు విలువ చేసే సెల్ ఫోన్లను చోరీ చేశాడు. నిందితుడు మార్నింగ్ వాకింగ్ చేసేవారిపై దృష్టి సారించి, నడుచుకుంటూ వెళుతున్నప్పుడు మొబైల్ ఫోన్లు వాడుతున్న వారిని గమనించి వెనుక వైపు నుంచి వచ్చి మొబైల్ ఫోన్లను లాక్కొని తన యాక్టివా వాహనంపై పారిపోతుంటాడు. ఆ తర్వాత స్నాచ్ చేసిన మొబైల్‌లను తక్కువ ధరతో ఎలాంటి రుజువులు లేకుండా అవసరమైన వినియోగదారులకు విక్రయిస్తుంటాడు. ఈమేరకు సమాచారం అందుకున్న పోలీసులు నిందితున్ని అరెస్టు చేశారు.

ఎమ్మెల్యే రాజాసింగ్‌పై దేశవ్యాప్తంగా 75 పోలీస్ కేసులు

ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడి

అబిడ్స్: గోషామహల్ బీజేపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై రాష్ట్రంలోనే కాక దేశంలోని వివిధ రాష్ట్రాలలో మొత్తం 75 పోలీసు కేసులు నమోదయ్యాయి. శనివారం ఎమ్మెల్యే రాజాసింగ్ దాఖలు చేసిన నామినేషన్ పత్రాలలో తనపై నమోదు చేసిన కేసుల వివరాలను అఫిడవిట్‌లో క్లుప్తంగా తెలిపారు. కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలో పలు పోలీస్‌స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. అధికంగా నగరంలోని మంగళ్‌హాట్, షాహినాయత్‌గంజ్ పోలీస్‌స్టేషన్లలో కేసులు ఉన్నాయి. అదేవిధంగా రాజాసింగ్ దంపతుల వద్ద మొత్తం 350 గ్రాముల బంగారం, రాష్ట్రంలోని పలు గ్రామాల్లో వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, మూడు కార్లు, రెండు బుల్లెట్లు, మోటారు సైకిళ్లు ఉన్నట్లు తన అఫిడవిట్‌లో ధృవీకరించారు. అదేవిధంగా పలు బ్యాంకులలో అప్పులు కూడా ఉన్నట్లు తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికలకు భారీ భద్రత

ఉప్పల్: రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ తెలిపారు. ఈ మేరకు శనివారం సీపీ డీఎస్ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ఏర్పాట్ల సమావేశంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల వ్యయ పర్యవేక్షకులు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ భారతి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, రాచకొండ జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి, సైబరాబాద్ జాయింట్ కమిషనర్ అవినాష్ మహంతి, ఎన్నికల పర్యవేక్షకులు ప్రేమ్ ప్రకాష్ మీనా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి మేడ్చల్, రంగారెడ్డి జిల్లాల అధికారులు, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిల్లో తీసుకున్న భద్రతా చర్యలపై చర్చించారు. చెక్ పోస్టుల ఏర్పాటు అక్రమ నగదు తరలింపుకు అడ్డుకట్ట, మద్యం, గంజాయి పట్టివేత, ఎన్నికల బందోబస్తు తదితర అంశాలు చర్చకు వచ్చాయి. రానున్న రోజుల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు మరింత పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి డీసీపీ దరావత్ జానకి, ఎల్‌బీ నగర్ డీసీపీ సాయిశ్రీ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

న్యాయవ్యవస్థలో దిగువకోర్టుల పాత్ర కీలకం

హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్‌రెడ్డి



రాజాపూర్: న్యాయవ్యవస్థలో దిగువ కోర్టుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలేపల్లి సెజ్‌లోని ఎన్‌ఎంఐఎంఎస్ విశ్వవిద్యాలయంలో నూతనంగా నిర్మించిన మూట్ కోర్టు హాల్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జస్టిస్ విజయసేన్‌రెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ భారతీయ న్యాయవ్యవస్థలో న్యాయపరిజ్ఞానానికి, న్యాయంపట్ల నిబద్ధతకు ఈ యూనివర్సిటీ న్యాయ విభాగం ఒక నిదర్శనమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి పాపిరెడ్డి, ఏఎస్పీ రాములు పాల్గొన్నారు.

శామ్ బాల్‌సారాకు జీవిత సాఫల్య పురస్కారం



సాక్షి, హైదరాబాద్: ప్రముఖ అడ్వర్టైజింగ్, మార్కెటింగ్, మీడియా రంగాల సమాచార ప్రచురణ సంస్థ ఎక్స్ఛేంజ్ ఫర్ మీడియా గ్రూప్ తాజాగా ముంబైలో నిర్వహించిన 7వ మీడియా ఏస్ అవార్డుల కార్యక్రమంలో మ్యాడిసన్ వరల్డ్ చైర్మన్ శామ్ బాల్‌సారాను జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించింది. మీడియా, అడ్వర్టైజింగ్ రంగాలకు ఆయన అందించిన సేవలకుగాను ఈ అవార్డును ప్రదానం చేసింది. బాల్‌సారా తన కెరీర్ తొలినాళ్లలో క్యాడ్‌బ్రీ, ముద్రా తదితర సంస్థల్లో పనిచేశారు. మార్కెటింగ్, అడ్వర్టైజింగ్, మీడియా రంగాల్లో 50 ఏళ్ల అనుభవం సంపాదించారు. 1988లో తన సొంత సంస్థ మ్యాడిసన్‌ను స్థాపించారు.

శబరిమలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

సాక్షి, హైదరాబాద్: శబరిమలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ ఈడీ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. లక్షలాదిమంది భక్తులు అయ్యప్ప సన్నిధికి చేరుకొనేందుకు వీలుగా హైదరాబాద్ నుంచి ఆర్టీసీ సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. 30 సీట్ల సామర్థ్యం ఉన్న సూపర్ లగ్జరీబస్సులకు గంటకు రూ.65 చొప్పున, 40 సీట్లు ఉన్న డీలక్స్ బస్సులకు గంటకు రూ.65 చొప్పున చార్జి ఉంటుంది. 50 సీట్ల సామర్థ్యం ఉన్న ఎక్స్‌ప్రెస్ బస్సులకు గంటకు రూ.69 చొప్పున చార్జి విధించనున్నారు. వెయిటింగ్ చార్జీలకు అన్నిరకాల బస్సులపై గంటకు రూ.300 చొప్పున తీసుకుంటారు. అన్ని బస్సుల్లోనూ ఇద్దరు వంటవాళ్లను ఉచితంగా అనుమతిస్తారు. 10 ఏళ్ల కంటే ఎక్కువ అనుభవం ఉన్న ఇద్దరు మణికంఠలకు కూడా ఉచిత ప్రయాణ సదుపాయం ఉంటుంది. శబరిమల ప్రత్యేక బస్సుల వివరాలను తెలుసుకొనేందుకు 99592 26160, 99582 26154 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు.

నిమ్స్‌లో కొత్త కోర్సులు

క్రిటికల్ కేర్ మెడిసిన్, న్యూరో అనస్థీషియాలో డీఎం కోర్సులు

లక్డీకాపూల్ (హైదరాబాద్): నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నట్టు సంచాలకులు ప్రొఫెసర్ నగరి బీరప్ప వెల్లడించారు. క్రిటికల్ కేర్ మెడిసిన్, న్యూరో అనస్థీషియాలో డీఎం కోర్సులు, కార్డియాక్ అనస్థీషియాతో వివిధ సబ్ స్పెషలైజేషన్లపై ఫెలోషిప్‌లు, డీఎం కోర్సులను త్వరలో ప్రారంభించనున్నట్టు తెలిపారు. శనివారం అనస్థీషియాలజీ, ఇంటెన్సివ్ కేర్ విభాగం ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రత్యేక కార్యక్రమమైన నోవిస్ ఇండక్షన్ కోర్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆంకోఅనస్థీషియా, రీజనల్ అనస్థీషియా, పెయిన్ మెడిసిన్ వంటి సబ్ స్పెషలైజేషన్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయన్నారు. అడ్వాన్స్‌లపై శిక్షణ ఇచ్చేందుకు ఇతర వైద్య కళాశాలల రెసిడెంట్లు కొన్ని నెలలపాటు డిప్యుటేషన్‌పై నిమ్స్‌కు రావడాన్ని డైరెక్టర్ స్వాగతించారు. అనస్థీషియా రంగంలో రాణించాలంటే మూడు 'డి'లు (క్రమ శిక్షణ, శ్రద్ధ, అంకితభావం) అవసరమని ప్రొఫెసర్ పద్మజ పేర్కొన్నారు. కార్యక్రమంలో నిమ్స్ డీన్ ప్రొఫెసర్ లిజా రాజశేఖర్, అనస్థీషియా మాజీ హెచ్‌ఓడీ ప్రొఫెసర్ గోపీనాథ్, ప్రొఫెసర్ నిర్మల, ప్రొఫెసర్ నర్మద, డాక్టర్ శివాని, డాక్టర్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఈడీ, ఎంపీఈడీ కౌన్సెలింగ్ షెడ్యూల్

ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశానికి మొదటి విడత కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను శనివారం విడుదల చేశారు. టీఎస్ సీపీజీఈటీ–2023 చివరి విడత కౌన్సెలింగ్‌కు తేదీలను కూడా ప్రకటించారు. ఎంఈడీ, ఎంపీఈడీ, పలు పీజీ కోర్సుల్లో చివరి విడత ప్రవేశాలకు ఆదివారం నుంచి ఈనెల 8 వరకు అర్హత గల విద్యార్థులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని సీపీజీఈటీ–2023 కన్వీనర్ పాండురంగారెడ్డి తెలిపారు. ఈనెల 9న కరెక్షన్స్, 9 నుంచి 11 వరకు వెబ్ ఆప్షన్స్, 15న సీట్లు సాధించిన విద్యార్థుల జాబితా, 18న ఆయా కాలేజీల్లో రిపోర్టు చేయాలని సూచించారు.

పొగమంచు కారణంగా 5 విమానాల మళ్లింపు

శంషాబాద్: పొగమంచు కారణంగా శంషాబాద్ విమానాశ్రయంలో దిగాల్సిన ఐదు విమానాలను శనివారం ఉదయం బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై విమానాశ్రయాలకు మళ్లించారు. లండన్ హీత్రూ నుంచి వచ్చిన బ్రిటిష్ ఎయిర్‌వేస్–277 విమానాన్ని బెంగళూరు.. ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన విమానాన్ని చెన్నై.. జైపూర్ నుంచి వచ్చిన ఇండిగో విమానాన్ని బెంగళూరుకు.. రాయికోట్, జెడ్డాల నుంచి వచ్చిన మరో రెండు విమానాలను నాగ్‌పూర్ విమానాశ్రయాలకు మళ్లించారు.

ఓయూ బీఈడీ ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ (హైదరాబాద్): ఓయూ బీఈడీ కోర్సు ప్రథమ, ద్వితీయ సంవత్సరాల రెగ్యులర్, బ్యాక్‌లాగ్ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను శనివారం విడుదల చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు ఆయా కాలేజీల నుంచి గ్రేడ్ కార్డులను పొందవచ్చని తెలిపారు. రీవాల్యుయేషన్‌కు ఈనెల 15 వరకు గడువని, రూ.200 అపరాధ రుసుముతో 17 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

గిరిజన సంక్షేమ కార్యదర్శిని ఎందుకు నియమించలేదు?

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, కమిషనర్‌ను ఎందుకు నియమించలేదని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి, కమిషనర్ పోస్టును ప్రభుత్వం భర్తీ చేయడం లేదంటూ సూర్యాపేట జిల్లా మట్టంపల్లి మండలానికి చెందిన ఎం.గోవింద్ నాయక్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నంద విచారణ చేపట్టారు. ఎన్నికల సంఘం సిఫారసుతో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిని వాణిజ్య పన్నుల శాఖకు ప్రభుత్వం బదిలీ చేసిందని పిటిషనర్ తరఫు న్యాయవాది భూక్యా మంగీలాల్ నాయక్ చెప్పారు. అక్టోబర్ 13న ఈ బదిలీ చేపట్టినా ఇంకా కార్యదర్శిని నియమించలేదన్నారు. అలాగే కమిషనర్ పోస్టు కూడా ఖాళీగా ఉందని తెలిపారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేస్తూ విచారణను ఈనెల 16కు వాయిదా వేశారు.

మెడికల్ కౌన్సిల్ ఎన్నికలో వివాదాలు!

జిల్లా వైద్యాధికారిపై హెచ్‌ఆర్‌డీఏ ఆరోపణలు

సాక్షి, హైదరాబాద్: దాదాపుగా 17 ఏళ్ల తర్వాత జరుగుతోన్న తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎన్నికల్లో వివాదం చోటు చేసుకుంది. కౌన్సిల్ ఎన్నికల్లో గెలుపు కోసం నగరంలోని పలు ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాల ద్వారా వైద్యులు, పీజీ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నట్టు హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్‌ఆర్‌డీఏ) ఆరోపించింది. ఈ మేరకు రిటర్నింగ్ అధికారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి వెంకటి కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేస్తూ తన అధికారాన్ని ఉపయోగించి ఓట్లు దక్కించుకోవాలని చూస్తున్నట్టుగా హెచ్‌ఆర్‌డీఏ తన ఫిర్యాదులో పేర్కొంది. నగరంలోని ఒక ఆసుపత్రి తమ వైద్యులను ఆ విధంగా కోరుతూ చేసిన వాట్సాప్ మెసేజ్‌ని సైతం దీనికి జత చేసింది.

హైవే పెట్రోలింగ్‌పై అవగాహన లేక ప్రాణాలు పోతున్నాయ్!

జాతీయ రహదారులపై చెడిపోయి ఆగిపోతున్న భారీ వాహనాలు.. వాటిని తొలగించేందుకు అందుబాటులో ప్రత్యేక వ్యవస్థ

- కానీ, హెల్ప్‌లైన్‌పై ప్రజల్లో సమాచారం కరువు
- ఈలోపు వెనక నుంచి వచ్చి వాటిని ఢీకొంటున్న ఇతర వాహనాలు
- గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- ప్రతి 50–60 కి.మీ. పరిధిలో ప్రత్యేక బృందాలు అందుబాటులో
- టోయింగ్, పెట్రోలింగ్ వాహనాలు, అంబులెన్సులు సిద్ధం..
- వినియోగించుకోవాలన్న అవగాహన లేక పెరుగుతున్న ప్రమాదాలు

సాక్షి, హైదరాబాద్: జాతీయ రహదారులపై వాహనదారులకు అవగాహన లేకపోవటంతో భారీ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. దానికి ఈ బస్సు ప్రమాదమే తాజా ఉదాహరణ. ప్రస్తుతం దేశవ్యాప్తంగా జాతీయ రహదారులను విస్తరిస్తుండటంతో రోడ్లు విశాలంగా మారుతున్నాయి. ఊళ్లుండే చోట ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వంతెనలు నిర్మిస్తున్నారు.. పట్టణాలుంటే బైపాస్ రూట్లు ఏర్పాటు చేస్తున్నారు.. దీంతో వాహనాలు వేగంగా దూసుకుపోతున్నాయి. ఏదైనా పెద్ద వాహనం హైవే మీద చెడిపోయి నిలిచిపోయిన సందర్భాల్లో మాత్రం పెను ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రాత్రి వేళ, మలుపుల వద్ద వాహనాలు నిలిచిపోయి ఉంటే, వెనక వచ్చే వాహనాలు వాటిని ఢీకొంటున్నాయి. ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకు హైవే పెట్రోలింగ్ వ్యవస్థ ఏర్పాటు

➤ గత శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి విజయవాడకు రాజధాని ఏసీ బస్సు బయలు దేరింది. రాత్రి 2.20కి నార్కెట్‌పల్లి సమీపంలోని ఏపీ లింగోటం వద్ద ఫ్లైఓవర్ పైకి చేరింది. అంతకు 40 నిమిషాల ముందు ఆ వంతెన దిగే సమయంలో ఓ లారీ ఇంజిన్ ఫెయిల్ అయి సెంట్రల్ మీడియన్ పక్కన నిలిచిపోయింది. ఎలక్ట్రికల్ సిస్టం పనిచేయకపోవటంతో లారీ వెనక రెడ్, బ్లింకర్ లైట్లు వెలగలేదు.. డ్రైవర్ దిగిపోయి విషయాన్ని యాజమానికి చెప్పి పక్కన కూర్చుండి పోయాడు.. ఆ సమయంలో వంతెనపై లైట్లు కూడా వెలగటం లేదు. 80 కి.మీ.వేగంతో వచ్చిన రాజధాని బస్సు ఆ లారీని బలంగా ఢీకొంది. బస్సు డ్రైవర్ అక్కడికక్కడే చనిపోగా, 8 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.



చేసినా, దానిపై అవగాహన లేకపోవటమే ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోంది.

➤ జాతీయ రహదారి హెల్ప్‌లైన్ నెంబరుకు ఫోన్ చేసి ఉంటే, సిబ్బంది వచ్చి లారీని తొలగించి ఉండేవారు. కనీసం, అక్కడ లారీ నిలిచిపోయి ఉందని తెలిసే ఏర్పాటయినా చేసి ఉండేవారు. అదే జరిగితే ఈ ప్రమాదం తప్పి ఉండేది.

ఏంటా హెల్ప్‌లైన్ వ్యవస్థ?

1033.. ఇది జాతీయ రహదారులపై కేంద్రం కేటాయించిన హెల్ప్‌లైన్ నెంబర్. జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదం జరిగినా, ఏదైనా భారీ వాహనం నిలిచిపోయినా.. ఈ నెంబరుకు ఫోన్ చేసి సహాయాన్ని పొందొచ్చు. కానీ, దీనిపై ప్రజల్లో అవగాహనే లేకుండా పోయింది.

ఏం సాయం అందుతుందంటే..

➤ ప్రతి 50–60 కి.మీ.కు ఓ సహాయక బృందం అందుబాటులో ఉంటుంది. స్థానిక టోల్ బూత్ కు అనుబంధంగా ఇది వ్యవహరిస్తుంది. ఈ బృందంలో మూడు వాహనాలుంటాయి. అంబులెన్సు, పెట్రోలింగ్ వాహనం, క్రేన్ ఉండే టోయింగ్ వెహికిల్.

➤ రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయగానే ఘటనా స్థలికి హైవే అంబులెన్సు, పెట్రోలింగ్ వాహనాలు చేరుకుంటాయి. గాయపడ్డవారికి ప్రాథమిక చికిత్స అందించి, అంబులెన్సులో స్థానిక ఆసుపత్రికి వెంటనే తరలిస్తారు.

➤ ఆసుపత్రికి వెళ్లేలోపు కావాల్సిన సాధారణ వైద్యాన్ని అందించే ఏర్పాటు అంబులెన్సులో ఉంటుంది.

➤ ప్రమాద స్థలిలో వాహనాల చుట్టూ బారికేడింగ్ చేస్తారు.

➤ ఏదైనా భారీ వాహనం ఫెయిలై రోడ్డుమీద ఆగిపోతే టోయింగ్ వాహనాన్ని తెచ్చి వెంటనే ఆ వాహనాన్ని రోడ్డు పక్కకు తరలిస్తారు. దీనివల్ల వేరే వాహనాలు ఆ చెడిపోయిన వాహనాన్ని ఢీకొనే ప్రమాదం తప్పుతుంది.

హెల్ప్‌లైన్ ఎలా పనిచేస్తుంది..: అవసరమైన వారు 1033 హెల్ప్‌లైన్‌కు (ఉచితం) ఫోన్ చేయాలి. ఢిల్లీలో ఉండే సెంటర్ సిబ్బంది వెంటనే స్పందిస్తారు. అవసరమైన భాషల్లో మాట్లాడే సిబ్బంది అక్కడ అందుబాటులో ఉంటారు. ఆ వెంటనే ఫిర్యాదు దారు మొబైల్ ఫోన్‌కు ఓ లింక్ అందుతుంది. దానిపై క్లిక్ చేయగానే, అక్షాంశ రేఖాంశాలతో సహా లొకేషన్ వివరాలు ఢిల్లీ కేంద్రానికి అందుతాయి. వాటి ఆధారంగా ఆ ప్రాంతానికి చెందిన సిబ్బందిని వారు వెంటనే అప్రమత్తం చేస్తారు. ఇవన్నీ నిమిషాల వ్యవధిలో జరుగుతాయి. సమాచారం అందిన వెంటనే అవసరమైన సిబ్బంది ఘటనా స్థలికి బయలుదేరి సహాయ చర్యల్లో పాల్గొంటారు.

అవగాహనే లేదు..

➤ జాతీయ రహదారులపై నిర్ధారిత ప్రాంతాల్లో ఈ హెల్ప్‌లైన్ నెంబరును జనం గుర్తించేలా పెద్ద అంకెలను రాసిన బోర్డులను ఏర్పాటు చేశారు. రోడ్డు భద్రతావారోత్సవాలప్పుడు రవాణాశాఖ కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిసి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. కానీ, ఇప్పటికీ ఎక్కువ మందిలో దానిపై అవగాహనే లేకుండా పోయింది. జాతీయ రహదారులపై ఏదైనా అవసరం ఏర్పడితే 1033కి ఫోన్ చేయాలన్న సమాచారం ప్రజల్లో ఉండటం లేదు. ఎక్కు వ మంది పోలీసు ఎమర్జెన్సీ (100)కే ఫోన్ చేస్తు న్నారు. 1033కి ఫోన్ చేస్తే, సమాచారం స్థానిక హైవే పెట్రోలింగ్ సిబ్బందితోపాటు లోకల్ పోలీసు స్టేషన్‌కు కూడా చేరుతుంది. మొక్కుబడి అవగాహన కార్యక్రమాలు కాకుండా, జనానికి బోధపడేలా కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంది.

క్రిమినల్ కేసుల వివరాలు ఇవ్వాలని చెప్పలేం: హైకోర్టు



సాక్షి, హైదరాబాద్: క్రిమినల్ కేసుల వివరాలు ఇవ్వాలని తాము డీజీపీకి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేమని కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డికి హైకోర్టు తేల్చిచెప్పింది. అయితే దీనిపై వివరాలు తెలుసుకుని చెప్పాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశించింది. అసెంబ్లీ ఎన్నికల్లో తాను కాంగ్రెస్ పార్టీ తరఫున ఉప్పల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నానని, నామినేషన్ సందర్భంగా ఇచ్చే అఫిడవిట్‌లో కేసుల గురించి పేర్కొనాల్సి ఉందని.. ఆ మేరకు కేసుల వివరాలు ఇచ్చేలా డీజీపీకి ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ పరమేశ్వర్‌రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్‌కు సరైన సమాచారం ఇవ్వకుంటే నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. కేసుల వివరాల కోసం కోర్టు చుట్టూ తిరగడం కంటే ప్రచారంపై దృష్టి సారించాలని సూచించారు. గతంలో ఇలాంటి సమాచారం కోసం సుప్రీంకోర్టును ఓ న్యాయవాది ఆశ్రయించగా, అత్యున్నత న్యాయస్థానం కూడా తిరస్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. సీఆర్‌పీసీ కింద అలా ఆదేశాలు జారీ చేయడానికి ఎలాంటి చట్టపరమైన ప్రక్రియ లేదని చెప్పిందన్నారు. కాగా, వివరాలు తెలుసుకుని చెప్పాలని ప్రభుత్వ న్యాయవాదిని ఆదేశిస్తూ.. విచారణను నవంబర్ 10వ తేదీకి వాయిదా వేశారు.

'కుక్కలకూ' ఓ కంపార్ట్‌మెంట్

- వందేభారత్ స్లీపర్ రైళ్లలో..
- పెట్స్‌ను వెంట తీసుకెళ్లే ఏర్పాటు చేస్తున్న రైల్వే



సాక్షి, హైదరాబాద్: రైల్వే వ్యవస్థ దశ మార్చే రైళ్లుగా పేర్కొంటున్న వందేభారత్ రైళ్లను మరింత అప్‌గ్రేడ్ చేసేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. తదుపరి వెర్షన్‌గా రాబోతున్న వందేభారత్ స్లీపర్ రైళ్లలో పెంపుడు జంతువుల కంపార్ట్‌మెంట్‌ను చేరుస్తుండటం విశేషం. రైలులో ప్రయాణం చేసేవారు వెంట పెంపుడు జంతువులను కూడా తీసుకెళ్లేందుకు వీలుగా ఈ ఏర్పాటు చేస్తున్నారు. 16 కోచ్‌లతో ఉండబోయే ఈ రైలులో ప్రత్యేకంగా పెంపుడు జంతువుల కోసం కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తున్నారు. మరో ఆరు నెలల్లో ఈ రైళ్లు పట్టాలెక్కే అవకాశం ఉంది. వాటి ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్‌లను అధికారికంగా రైల్వే శాఖ ఇప్పటికే విడుదల చేసి ప్రజల్లో ఆసక్తి పెంచడం తెలిసిందే.

ఆ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని..

దూర ప్రయాణాలు చేసే వారు ఇంటికి తాళం వేసి వెళ్లాల్సి వస్తే పెంపుడు జంతువులను కూడా వెంట తీసుకెళ్తుంటారు. పిల్లులు, కుక్కలు సహా ఇతర పెంపుడు జంతువులను రైళ్లలో తీసుకెళ్లటం ప్రస్తుతం చాలా ఇబ్బందిగా మారింది. లగేజీ కంపార్ట్‌మెంట్‌లో వాటిని తీసుకెళ్లేందుకు కొన్ని సందర్భాల్లో అనుమతిస్తున్నా.. వాటిల్లో సరైన వ్యవస్థ ఉండటం లేదు. కొన్ని చోట్ల బుకింగ్ చేసుకునేందుకు సిబ్బంది నిరాకరిస్తున్నారు. ప్రయాణికుల కోచ్‌లలో వాటిని తరలించాలంటే, వాటిల్లోని ఇతర ప్రయాణికుల నుంచి అనుమతి తీసుకోవాల్సి వస్తోంది. అందరి అంగీకారం లభించటం అసాధ్యంగా ఉంటోంది.

జంతు ప్రేమికుల విజ్ఞప్తితో..

ఈ నేపథ్యంలో చాలా కాలంగా జంతు ప్రేమికుల నుంచి రైల్వేకు విన్నపాలు వస్తున్నాయి. ఇంతకాలం ఆ దిశగా దృష్టి సారించని అధికారులు ఇప్పుడు వందేభారత్ స్లీపర్ రైళ్లలో అందుకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. లగేజీ కంపార్ట్‌మెంట్ పక్కన ప్రత్యేకంగా పెంపుడు జంతువుల కంపార్ట్‌మెంట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో జంతువులను ఉంచేందుకు ప్రత్యేకంగా ర్యాక్స్ ఉంటాయి. అక్కడ వాటి పర్యవేక్షణకు ప్రత్యేకంగా సిబ్బంది కూడా ఉంటారు. ప్రయాణికుల కోచ్‌లతో ఈ కంపార్ట్‌మెంట్‌కు ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థ కూడా ఉంటుంది. చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీలో ఈ రైళ్లు రూపొందుతున్నాయి. వచ్చే మార్చి నాటికి తొలి రైలు అందుబాటులోకి రానుంది. ఇక్కడ తొలుత పది రైళ్లు రూపొందిస్తారు. ఆ తర్వాత రైల్ వికాస్ నిగమ్ లిమిటెడ్‌తో కలిసి రష్యాకు చెందిన కీనెట్ రైల్వే సొల్యూషన్స్ 120 రైళ్లను తయారు చేయనుంది. లాతూరులోని కోచ్ ఫ్యాక్టరీలో ఇవి తయారవుతాయి.

సైబర్ నిపుణులు కావాలి!

సాంకేతిక నిపుణులను కాంట్రాక్టు పద్ధతిలో భర్తీచేస్తున్న హోంశాఖ

నెలకు రూ.65 వేల నుంచి రూ. 2.5 లక్షల వరకు వేతనం

సాక్షి, హైదరాబాద్: సైబర్ నేరాలను అరికట్టేందుకు కేంద్ర హోంశాఖ సైబర్ నిపుణులను రంగంలోకి దించనుంది. ఇండియన్ సైబర్ క్రైం కో–ఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ)లో కాంట్రాక్ట్ విధానంలో పనిచేసేందుకు సైబర్ సాంకేతిక నిపుణులు కావాలంటూ కేంద్ర హోంశాఖ శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. పలు అంశాలకు సంబంధించి నిపుణులకు వారి అనుభవం ఆధారంగా నెలకు రూ.65 వేల నుంచి రూ.2.5 లక్షల వరకు వేతనం ఇవ్వనున్నట్టు కేంద్ర హోంశాఖ అధికారులు పేర్కొన్నా రు. ఆసక్తి ఉన్న, అర్హులైన అభ్యర్థులు https://tcil.net.in/ current &opening.phpపై క్లిక్ చేసి అందు లోని వివరాలు చూడవచ్చని తెలిపారు. కాంట్రాక్ట్ విధానంలో భర్తీ చేసే వీరికి కేంద్ర హోంశాఖకు ఎలాంటి సంబంధం ఉండబోదని స్పష్టం చేశారు.

అర్హతలు, అనుభవం, వేతనం...

➤ **సీనియర్ టెక్నికల్ ప్రోగ్రాం మేనేజర్:** ఉండాల్సిన స్కిల్స్..సైబర్ సెక్యూరిటీలో పనిచేసిన అనుభవం, సెక్యూరిటీ స్ట్రాటజీ, పాలసీ ఫార్ములేషన్, ప్లానింగ్. నెలకు వేతనం..రూ. 2,50,000

➤ **థ్రెట్ మేనేజ్మెంట్ ప్రొఫెషనల్:** ఉండాల్సిన స్కిల్స్..సెక్యూరింగ్ క్రిటికల్, సెన్సిటివ్ ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్. నెలకు వేతనం.. రూ.1,60,000

➤ **డాటా ఎనలైటిక్స్ ప్రొఫెషనల్:** నెలకు వేతనం..రూ.1,60,000

➤ **సైబర్ క్రైం రీసెర్చర్:** ఉండాల్సిన స్కిల్స్..యూపీఐ, ఐఎంపీఎస్, ఏఈపీఎస్ వంటి పేమెంట్స్ టెక్నాలజీపై అవగాహన, ఆర్బీఐ, ఇతర నిబంధనలపై అవగాహన.. నెలకు వేతనం..రూ. 1,60,000.

➤ **మాల్‌వేర్ రీసెర్చర్:** ఉండాల్సిన స్కిల్స్.. ఫిషింగ్ ఎటాక్స్, మాల్‌వేర్ ఎటాక్స్‌లపై పూర్తి అవగాహన ఉండాలి. నెలకు వేతనం..రూ.1,60,000

➤ **సైబర్ క్రైం రీసెర్చర్–టెలికాం అండ్ ఇన్వస్టిగేషన్ టెక్నాలజీ:** ఉండాల్సిన స్కిల్స్..4జీ, 5జీ వంటి టెలికమ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై, సిమ్‌బాక్స్, వీఓఐపీ వంటి అంశాల్లో అవగాహన ఉండాలి. నెలకు వేతనం.. రూ.1,60,000

➤ **టెక్నికల్ అసిస్టెంట్:** ఉండాల్సిన స్కిల్స్.. ఎంఎస్ ఎక్సెల్, ఫైనాన్స్ అంశాలపై అవగాహన ఉండాలి.. నెలకు వేతనం.. రూ.65,000

➤ **సైబర్ థ్రెట్ అనలిస్ట్:** ఉండాల్సిన స్కిల్స్.. సోషల్ మీడియా అనాలసిస్, రిపోర్ట్ క్రియేషన్, క్రైం రీసెర్చ్‌లో అవగాహన..నెలకు వేతనం.. రూ.65,000

➤ **ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్:** ఉండాల్సిన స్కిల్స్.. మోరాకో ప్రోగ్రామింగ్ ఎక్సెల్ ఆటోమైజేషన్‌లో అవగాహన.. నెలకు వేతనం..రూ.65,000

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482.